RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com




# వుదయం




గుంటూరు | 29-06-2026 సోమవారం | సంపుటి : 13 | సంచిక : 107 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Postal Regd. No. GTR/117/2025-27 | Follow us on



## మూసీ ప్రక్షాళన

# ఆగేదే లేదు

### 30 నెలల్లో 70 వేల ఉద్యోగాలిచ్చాం

**నల్గొండ, జూన్ 28 (వుదయం) :**

పదేళ్లపాటు పదవులు అనుభవించి, రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో.. పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని ఆయన విమర్శించారు. ఆ కుటుంబానికి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరని తేల్చిచెప్పారు. నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం, నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పేదల ఇళ్లను పట్టించుకోని బీఆర్ఎస్..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో సొంతంగా ఫామ్‌హౌస్‌లు నిర్మించుకోవడానికే ప్రాధాన్యమిచ్చింది తప్ప, పేదల ఇళ్ల గురించి ఎన్నడూ ఆలోచించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గ్రామగ్రామాన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.16వేల కోట్లు ఖర్చు చేస్తూ పేదలకు సన్నబియ్యం అందిస్తోందని, కేవలం 30 నెలల కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.1.56 లక్షల కోట్లు జమ చేసిందని గుర్తుచేశారు. యూరియా సరఫరాలో కేంద్రం నుంచి ఆశించిన సహకారం అందకపోయినా, ప్రత్యేక చొరవతో తీసుకొస్తున్నామని వివరించారు. నేడు ధాన్యపు ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. కేవలం 30 నెలల్లోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించామని, దేశంలోనే తొలిసారిగా సమగ్ర కులగణనను చేపట్టామని.. తమ ఒత్తిడి వల్లే కేంద్రం కూడా జనగణనతో పాటు కులగణన చేస్తామని ప్రకటించిందని సీఎం స్పష్టం చేశారు.

**ఉద్యమ ద్రోహులు త్యాగధనులవుతారా?**

తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్గొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్న సీఎం.. తొలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, మలిదశ ఉద్యమంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవులను త్యాగం చేశారని కొనియాడారు. నల్గొండ ప్రజలు గర్వపడేలా వెంకట్‌రెడ్డి ఆనాడు దీక్ష చేశారని గుర్తుచేశారు. వందలాది మంది ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ నేతలు తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. "ఒకనాడు పెట్రోల్ పోసుకుని, అగ్గిపెట్టె కూడా త్యాగం చేయని వారు.. తామేదో ఉద్యమం చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి పెట్రోల్ పోసుకుని ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి లాంటి అమరుల త్యాగాన్ని ఏమనాలి?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



**ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన ఖాయం..**

మూసీ నది కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిందని, దానిని శుద్ధి చేసి ప్రజలకు మేలు చేయాలని తమ ప్రభుత్వం తలపెడితే విపక్ష నేతలు రాజకీయం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. గత ప్రభుత్వంలో ఫామ్‌హౌస్‌లలో మెషిన్లు పెట్టుకొని భార్యాభర్తల ఫోన్లను సైతం దొంగచాటుగా విన్న ఘనత బీఆర్ఎస్‌దేనని ఎద్దేవా చేశారు. నిజాలు మాట్లాడే అలవాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు ఎన్నడూ లేదని.. ఆ 'పాపాల భైరవుడు' మళ్లీ అధికారంలోకి రావాలని కొందరు నేతలు తాపత్రయపడుతున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, తమ 30 నెలల కాంగ్రెస్ పాలనకు మధ్య బహిరంగ చర్చకు తాము సిద్ధమని, విపక్షాలకు ఆ దమ్ముందా? అని సీఎం సవాల్ విసిరారు. దాదాపు లక్ష కోట్లతో కేసీఆర్, హరీశ్‌రావులు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడేళ్లకే కూలి మూలన పడిందని మండిపడ్డారు. దివంగత వైఎస్సార్ ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ (SLBC) ప్రాజెక్టును పదేళ్లపాటు కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారని.. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు గుర్తింపుగా

# గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్

- మోదీ ఖాతాలో మరో అంతర్జాతీయ పురస్కారం
- అవార్డును దేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ, జూన్ 28 (ఎఎంస్) :**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. పర్యావరణ పరిరక్షణ, హరిత విప్లవం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచినందుకు గానూ సీషెల్స్ దేశం తమ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్'ను ప్రధానికి ప్రదానం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ చేతుల మీదుగా ప్రధాని మోదీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు.

అవార్డును దేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధాని..

ఈ అంతర్జాతీయ గౌరవంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ సీషెల్స్ ప్రభుత్వానికి, ఆ దేశ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శ్రమిస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం ఇస్తున్నట్లు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆయన వెల్లడించారు. "ఈ పురస్కారాన్ని అత్యంత గౌరవ పూర్వకంగా స్వీకరిస్తున్నాను. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొంటూ, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న ప్రపంచ దేశాల ప్రజలందరికీ దీనిని అంకితం చేస్తున్నా. భూగోళాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. అయితే ఈ యజ్ఞంలో ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి చేతులు కలపాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని పిలుపునిచ్చారు.

మోదీని వరించిన అంతర్జాతీయ పురస్కారాలు:

పర్యావరణం, సుస్థిర అభివృద్ధి రంగాల్లో ప్రధాని మోదీ కృషికి అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు దక్కడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఆయన పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు.

అగ్రికోలా మెడల్ (మే 2026): ఆహార భద్రత, వ్యవసాయ రంగాభివృద్ధి, సుస్థిర ప్రగతికి మోదీ చేసిన కృషిని గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (FAO) ఈ అవార్డును బహూకరించింది.

సియోల్ శాంతి బహుమతి (2018): సుస్థిర ఆర్థికాభివృద్ధి, అంతర్జాతీయ సహకారం, సమ్మిళిత వృద్ధి రంగాల్లో చేసిన విశేష సేవలకు గానూ ఈ పురస్కారం లభించింది.


ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ (2018): పర్యావరణ పరిరక్షణలో ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినందుకు గానూ ఐక్యరాజ్యసమితి (UN) ఈ అత్యున్నత పర్యావరణ పురస్కారంతో సత్కరించింది.

# సౌదీలో ఘోర విమాన ప్రమాదం..

### 14 మంది మృతి

**న్యూఢిల్లీ, జూన్ 28 (ఎఎంస్) :**

న్యూఢిల్లీ: సౌదీ అరేబియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సౌదీ అరేబియా ఇంధన దిగ్గజం సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ ఆదివారం (జూన్ 28) రాస్ తానూరా ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతులందరూ సౌదీ పౌరులేనని అధికారులు ధృవీకరించారు. ప్రమాదానికి గల కారణమేంటి అన్నది ప్రస్తుతానికి తెలియరాలేదు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. విచారణ పూర్తి అయిన తర్వాత ప్రమాదానికి గల కారణమేంటన్న దానిపై క్లారిటీ వస్తుందని తెలిపారు. ఈ ఘటనను సౌదీ ఇంధన మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. ప్రాణనష్టంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని పేర్కొంది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేసింది.



**సౌదీ అరామ్కో విమానయాన కార్యకలాపాలు:**

సౌదీ అరామ్కో కంపెనీ సౌదీ అరేబియా ఇంధన దిగ్గజం. ఈ కంపెనీ 1934 నుంచి విమానయాన కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తొలుత ఒకే విమానంతో మొదలైన ఈ కంపెనీ ప్రస్థానం ప్రస్తుతం 60 విమానాలకు చేరింది. ఎక్కువగా తన సొంత కార్యకలాపాల కోసమే కంపెనీ ఈ విమానాలను వినియోగిస్తుంటోంది.

సౌదీ అరామ్కో కంపెనీ తన ఏవియేషన్ విభాగాన్ని 2023లో ఒక ప్రత్యేక అనుబంధ సంస్థగా విభజించి.. తర్వాత దానికి అలోలా ఏవియేషన్ అని పేరు మార్చారు.

# మళ్లీ యుద్ధ మేఘాలు..

- అమెరికా-ఇరాన్ మధ్య ముదిరిన ఉద్రిక్తతలు!
- హర్మూజ్ జలసంధి వద్ద అమెరికా బాంబుల వర్షం.. రంగంలోకి దిగిన పాకిస్థాన్
- కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే ఇరాన్ ఉనికే ప్రమాదంలో పడుతుంది
- గల్ఫ్‌లో ముదురుతున్న ఉద్రిక్తతలు, బహ్రెయిన్ అలర్ట్

**వాషింగ్టన్ :**

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. గత రెండు రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు గల్ఫ్ ప్రాంతాన్ని మళ్లీ అశాంతి వైపు నెడుతున్నాయి. పనామా జెండాతో చమురు రవాణా చేస్తున్న ఓ ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్లతో దాడికి తెగబడిందన్న అమెరికా ఆరోపణలతో ఈ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఇరాన్ చర్యకు ప్రతిచర్యగా యూఎస్ బలగాలు రంగంలోకి దిగడంతో ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. అమెరికా హెచ్చరికలను లెక్కచేయకుండా ఇరాన్ దాడులు కొనసాగించడంతో.. బదులుగా హర్మూజ్ జలసంధి సమీపంలోని టెహ్రాన్ సైనిక లక్ష్యాలపై అమెరికా బలగాలు బాంబుల వర్షం కురిపించాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో.. గతంలో ఇరాన్‌అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించిన పాకిస్థాన్ మళ్లీ రంగంలోకి దిగింది.

**గల్ఫ్‌లో శాంతి కోసం పాక్ దౌత్యం..**

పశ్చిమాసియాలో నెలకొన్న తాజా ఉద్రిక్త పరిస్థితులపై పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్, బహ్రెయిన్ విదేశాంగశాఖ మంత్రి రషీద్ అల్ జయానీ ఫోన్‌లో అత్యవసరంగా మాట్లాడారు. గల్ఫ్ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు, ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేపట్టాల్సిన తక్షణ కార్యాచరణపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు పాకిస్థాన్ విదేశాంగశాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అమెరికా, ఇరాన్‌ల మధ్య అవగాహన పెంపొందించడంలో పాకిస్థాన్ పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రను ఈ సందర్భంగా బహ్రెయిన్ మంత్రి అల్ జయానీ అభినందించారు. మరోవైపు, ఇషాక్ దార్ ఇప్పటికే అమెరికా, ఇరాన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఉద్రిక్తతలను మరింత పెంచకుండా, గతంలో కుదిరిన అవగాహన ఒప్పందానికి (MoU) కట్టుబడి ఉండాలని ఆయన ఇరు పక్షాలకు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.



**భయాందోళనల్లో గల్ఫ్ దేశాలు..**

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొనడంతో గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్‌లు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయి. గతంలో జరిగిన ఘర్షణల్లో ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు ఈ రెండు దేశాలపై విరుచుకుపడటంతో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. తాజాగా ఇరాన్ మరోసారి దాడులకు తెగబడే అవకాశం ఉందన్న ముందస్తు అంచనాలతో, ఈ రెండు దేశాలు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్‌ను సాయం కోరినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**ఉల్లంఘిస్తే ఇరాన్ ఉనికే ప్రశ్నార్థకం: అమెరికా**

ఇదిలావుండగా, ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈసారి గనుక ఇరాన్ హద్దులు దాటితే ఆ దేశపు ఉనికే ప్రమాదంలో పడుతుందని వైట్ హౌస్ వర్గాలు స్పష్టం చేశాయి.

## ఆపరేషన్ టైగర్ పేరుతో

# అమిత్ షా కుట్ర



**ముంబై జూన్ 28 (ఎఎంస్) :**

డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చేపట్టిన ఆపరేషన్ టైగర్‌పై శివసేన యూబీటీ చీఫ్ ఉద్ధవ్ థాక్రే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ టైగర్ వెనక కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హస్తం ఉందని ఆరోపించారు. భవిష్యత్తులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రధానమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశం ఉన్నందున అతడిని రేసు నుంచి తప్పించేందుకు అమిత్ షా ఈ ఆపరేషన్ నడిపించారని సంచలన ఆరోపణలు చేశారు. శివసేన తిరుగుబాటు ఎంపీలు బీజేపీలో చేరకుండా ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో ఎందుకు చేరారని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ప్రధాని పదవి కోసం బీజేపీలో పోటీ ఏర్పడితే.. ఈ తిరుగుబాటు ఎంపీలు అమిత్ షాకే ఓటేస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది ఆపరేషన్ టైగర్ కాదని.. ఆపరేషన్ దేవేంద్ర ఫడ్నవీస్ అని అభివర్ణించారు. డీలిమిటేషన్ బిల్లు ఆమోదానికి వీలు కల్పించేందుకు పార్లమెంటులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో సహాయపడటమే ఆపరేషన్ టైగర్ మరో లక్ష్యమని థాక్రే పేర్కొన్నారు. అధికారం కోసం బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపు ఎంపీలు బాలాసాహెబ్ థాక్రేకు ద్రోహం చేశారని తిరుగుబాటు ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ప్రజలు బీజేపీని తిరస్కరించడం వల్లే ఫిరాయించిన ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు. కానీ వారు ప్రజా తీర్పును కాలరాస్తూ తిరిగి బీజేపీ కూటమి గూటికే చేరారని విమర్శించారు.








# రెండు చుక్కలు జీవితానికి రక్షణ



- చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన సర్పంచ్
- ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జూన్ 28(వుదయం)**

రెండు చుక్కలు జీవితానికి రక్షణ కవచంగా నిలుస్తుందనిపిప్రి గ్రామంలో సర్పంచ్ మాలిపట్టెల్ మారుతి చేతుల మీదుగా పలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియోమైలిటిస్ (పోలియో) అనేది అత్యంత అంటువ్యాధి అయిన ఒక వైరల్ వ్యాధి, ఇది ప్రధానంగా 5 సంవత్సరాల లోపు పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు.ఈ వైరస్ ప్రధానంగా మలనోటి మార్గం ద్వారా లేదా, అరుదుగా, కలుషితమైన నీరు లేదా ఆహారం వంటి ఉమ్మడి వాహకాల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని సూచించారు.ఇది ప్రేగులలో వృద్ధి చెంది, అక్కడి నుండి నాడీ వ్యవస్థపై దాడి చేసి పక్షవాతానికి కారణమవుతుందన్నారు.పోలియో వైరస్ క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ వ్యాప్తిని అడ్డుకోవడానికి మరియు 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ 100 శాతం వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఖేడ్, స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం, పోలియోరహిత భారతదేశం కోసం.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో అధికారులు అనధికారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

- ఎంపీ

**మరికల్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)**

మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన బంజారాబస్సు యాత్రల ఎంపీ బలరాం నాయక్ ఈ సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వాళ్లకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలని ఆయన అన్నారు ప్రతి గ్రామానికి కార్యకర్తలు వెళ్లి బిజెపి చేసిన అభివృద్ధి శూన్యమని ప్రచారం చేయాలని ఆయన అన్నారు బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ తో పాటు సీటు చోరీ పాల్పడుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ని పేదలకు అన్ని విధాలు కాదు ఉంటుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలను చైతన్యం చేయాలని ఆయన అన్నారు బంజారాలకు రిజర్వేషన్లు విద్యా ఉద్యోగం సమక్షం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి తో పాటు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్య మోహన్ రెడ్డి తో పాటు అధిక సంఖ్యలో బంజారా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విశ్వకర్మల ఐక్యతే లక్ష్యం



- జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**గద్వాల, జూన్ 28 (వుదయం బ్యూరో)**

విశ్వకర్మల హక్కుల పరిరక్షణ, సామాజికఆర్థిక అభ్యున్నతి, సంఘ బలోపేతమే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గద్వాలలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, పట్టణాల నుంచి హాజరైన సంఘ ప్రతినిధులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అడక్ కమిటీ సభ్యులు గట్టు మోనయ్య, ఎర్రవల్లి పరిపూర్ణాచారి, గద్వాల ప్రభాకర్ ఆచారి, ఐజ సిద్ధార్థ, నరసింహాచారి, వడ్డేపల్లి శ్రీనివాసులు గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విశ్వకర్మ సమాజ భవిష్యత్ కార్యాచరణ, సంక్షేమ కార్యక్రమాలు, హక్కుల సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో శాంతినగర్ సూర్యప్రకాశ్‌ను జిల్లా అధ్యక్షుడిగా, గద్వాల రాంప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా, గద్వాల విశ్వేశ్వరాచారిని కోశాధికారిగా, బలిగెర ఉరుకుందును ఉపాధ్యక్షుడిగా, అల్లపాడు రాజును సంయుక్త కార్యదర్శిగా, తుమ్మాజిపల్లె బ్రహ్మయ్యను గౌరవ అధ్యక్షుడిగా, వినోద్ ఆచారిని గౌరవ సలహాదారుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా బిజ్వారం రాఘవేంద్రాచారి, చిన్న ధన్వాడ మహేంద్ర, ఎర్రవల్లి సురేష్ బాబు, ఉండవెల్లి విక్రమ్, ఇటిక్యాల మల్లయ్య, మానపాడు లక్ష్మయ్య, కాలూరు తిమ్మన్దొడ్డి అంజిబాబు, ధరూరు సత్యనారాయణ, గద్వాల వెంకటరమణ, గద్వాల నరసింహాచారి, గద్వాల వరప్రసాదాచారి, గద్వాల బలరాం ఆచారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ, విశ్వకర్మల హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గమని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వకర్మ కుటుంబ సభ్యులు వీరయ్య, సర్వేష్, వీరన్న, వీరేష్, రాఘవేంద్ర, ప్రభాకర్, నరేందర్, కుమార్, రమణ, పూజారి వినోద్, బ్రహ్మయ్య, రాజాచారి, ప్రసాద్, మోనయ్య, బసవరాజు, రామకృష్ణ, రామలింగయ్య తదితరులు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బొగ్గు చీకట్లలో...'పోలియో' వెలుగులు!

- వలస జీవుల పిల్లలకు అండగా నిలిచిన యంత్రాంగం
- బొగ్గుల బట్టీల వద్దకే వచ్చి చుక్కల మందు వేసిన వైద్యాధికారులు

**గద్వాల జూన్ 28 (వుదయం బ్యూరో)**

భవిష్యత్తు తరాలను పోలియో మహమ్మారి నుంచి కాపాడుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో విడతలో భాగంగా వైద్యాధికారులు మానవత్వాన్ని చాటుకున్నారు. సమాజంలో అత్యంత అట్టడుగున ఉంటూ, బొగ్గుల బట్టీల్లో మగ్గిపోతున్న వలస కార్మికుల పిల్లల ఆరోగ్యానికి 'రక్షణ కవచం' తొడిగారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న బొగ్గుల బట్టీల వద్ద ఆదివారం కనువిందు చేసే దృశ్యం ఆవిష్కృతమైంది. ఏ ఒక్క చిన్నారి కూడా వ్యాక్సినేషన్‌కు దూరం కాకూడదన్న సంకల్పంతో వైద్య బృందాలు నేరుగా బట్టీల వద్దకే తరలివెళ్లాయి.

**క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ మహమ్మద్ అస్గర్ అలీ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఉప్పేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్, పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పట్నం రవికుమార్‌లు బొగ్గు గూళ్లలోని ప్రతి గుడిసెనూ జల్లెడ పట్టి, చిన్నారులను గుర్తించి తమ చేతుల మీదుగా పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

**లక్ష్యసాధనలో రాజీ పడేదే లేదు!**

"పోలియో రహిత సమాజమే మా అంతిమ లక్ష్యం. సమాజంలో ఎవరూ నిర్లక్ష్యానికి గురికాకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. ముఖ్యంగా వలస కార్మికులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం వహించవద్దు. ఐదేళ్లలోపు ప్రతి ఒక్క చిన్నారికీ ఇది హక్కు, తల్లిదండ్రుల బాధ్యత" అని వైద్యాధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో రవిచందర్, జిల్లా ఎన్‌సీడీ కోఆర్డినేటర్ శ్యామ్‌సుందర్, డెమో హీర్యా నాయక్, ఆశా కార్యకర్త శారదతో పాటు స్థానిక ఆరోగ్య ఉపకేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల చొరవపై వలస కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



# ఊర్కొండపేటకు జూలై 4న సీఎం రేవంత్ రెడ్డి రాక

**ఊర్కొండ న్యూస్ 28 వుదయం ప్రతినిధి**



ఊర్కొండ మండలం ఊర్కొండపేటకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జూలై 4న రానున్నారు.ప్రసిద్ధి గాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని సీఎం దర్శించుకోనున్నారు.తమ రాజకీయ పునాది అయిన ఉమ్మడి మండలంకు సీఎం రానున్నారనిసమాచారం.ఆయన రాక మండల ప్రజల,నాయకుల ఆనందానికి అవధులు లేవు.తమ ప్రాంత నాయకుడి నుండి రాష్ట్ర సీఎం కావడం ఈ గడ్డకు వరం అని కొనియాడారు. సీఎం రాకతో ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.



# మన్ కి బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**నారాయణపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

ప్రతి నెల చివరి ఆదివారం భారత ప్రజలకు టెలికాస్ట్ ద్వారా తన మనసులోని మాటను తెలుపుతూ దేశం లోని, ప్రపంచంలోని సమకాలంలో జరుగుతున్న అన్ని సమస్యలను తట్టి లేపుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 136వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శ్రద్ధగావీక్షించారు.మన్ కీ బాత్ వీక్షించిన వారిలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాది నందు నామాజీ బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,సుజాత,కౌన్సిలర్ కె. ప్రభాకర్ నాయకులు టి.ఆశప్ప, హనుమంత్ రావు,ఉమాకాంత్ ,మహేష్ ,కుమార్ ,అర్జున్, తదితరులు ఉన్నారు.

# మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)**



ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలాలు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి ఎవరూ మోసపోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆస్తుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, అధికారిక ధృవీకరణ తీసుకున్న తర్వాతే లావాదేవీలు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయడం, QR కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సూచించారు.విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్‌ఫండ్లు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయగలదు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలి అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# కొన్ని కులాల పాలన పోవాలి..అన్ని కులాల పాలన రావాలి

- బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యతతోనే తెలంగాణలో రాజ్యాధికారం సాధ్యం
- మాజీ జస్టిస్, బీసీ జాతీయ కమిషన్ చైర్మన్ ఈశ్వరయ్య గౌడ్
- జేఏసీతో సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమే – డా. విశారదన్ మహరాజ్

**ముషీరాబాద్,జూన్28(వుదయం)**

తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఐక్యతతో ఏర్పడిన జేఏసీ ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందని మాజీ జస్టిస్, బీసీ జాతీయ కమిషన్ చైర్మన్ ఈశ్వరయ్య గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బీసీఎస్సీ ఎస్టీ జేఏసీ తొలి వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కొన్ని కులాల పాలన ముగిసి, అన్ని కులాలకు సమాన భాగస్వామ్యం కలిగిన పాలన రావాల్సిన సమయం ఆసన్నమైంది. సామాజిక న్యాయం సాధించాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ, అగ్రకుల భూస్వామ్య, పెట్టుబడిదారీ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు నిరంతరం అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షీరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా 2025 మార్చి 31న బీసీఎస్సీఎస్టీ జేఏసీ ఆవిర్భవించిందని తెలిపారు.తెలంగాణ గర్వకారణాలైన సమ్మక్కసారలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయుల ఆత్మగౌరవ భావజాలాన్ని పునరుద్ధరించేందుకు జేఏసీ ఉద్యమిస్తోందని అన్నారు.



గత ఏడాది మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "మా భూమి రథ యాత్ర", సామాజిక న్యాయ సమరభేరి, రాజ్యాధికార చైతన్య కార్యక్రమాలు, అణగారిన వర్గాలపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు విశేష స్పందన పొందాయని తెలిపారు. ఖమ్మం వెలుగుమట్ల, పరిగి, వికారాబాద్ నాదరుల్ భూముల వంటి పేదల భూముల పరిరక్షణ కోసం జేఏసీ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేపట్టి, ప్రజా సమస్యల పరిష్కారంలో కొంత మేర విజయాలు సాధించామని పేర్కొన్నారు.భవిష్యత్తులో సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజ్యాధికార సాధన కోసం మరింత ఉధృతంగా ఉద్యమాలు కొనసాగించేందుకు ఈ వార్షిక సదస్సు వేదికగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జేఏసీ నాయకులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణే దేశ భవిష్యత్తు

- తూంకుంట ఆంక్ష రెడ్డి
- గజ్వేల్ మున్సిపాలిటీ, దామరకుంట, అక్కారంలో పోలియో చుక్కల పంపిణీ
- స్థానిక వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు చుక్కలు వేసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు
- ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ వ్యాక్సిన్ వేయించాలని పిలుపు

**గజ్వేల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి)**




దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉంటుందని, అందుకే ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుతో పాటు, దామరకుంట, అక్కారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో శిబిరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో స్థానిక వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ.. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టడానికి ప్రభుత్వం, వైద్య విభాగం చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. చిన్నారుల ఆరోగ్య రక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. వర్షాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలని, అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కల మందుకు దూరం కాకూడదని స్పష్టం చేశారు. గ్రామాల్లో, వార్డుల్లో వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పురపాలక సంఘ ప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరంతరం సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అభినందించారు.

# నేడు 'డయల్ యువర్ డీఎం'


- కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశం
- సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఫోన్ నంబర్ 9959226288కు కాల్ చేయవచ్చు

**నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది.జూన్ 29న సాయంత్రం 4:00 గంటల నుండి 5:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, సలహాలు, సూచనలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చు.ఇందుకోసం ప్రత్యేకంగా 9959226288 ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలపై ఫిర్యాదు చేయవచ్చు.

# ముషీరాబాద్ డిపోలో 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం

**ముషీరాబాద్, జూన్ 28(వుదయం)**



ముషీరాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో నివసించే ప్రజలు, నిత్య ప్రయాణికుల నుంచి రవాణా సేవలకు సంబంధించిన సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు సోమవారం (జూన్ 29) 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ డిపో మేనేజర్ జె. విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల సర్వీసులు, సమయపాలన, రూట్లు, ప్రయాణికుల సౌకర్యాలు, సిబ్బంది సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను ప్రజలు నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు తెలియజేయడానికి 9959226418 నంబర్‌ను సంప్రదించాలని డిపో మేనేజర్ జె. విజయ్ కోరారు.






# పర్షపల్లి గ్రామ కాలనీకి మహారాజుల కాలనీగా నమ్మకరణ

**కోహీర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి) !**

సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండలం, పరిధిలో గల పర్సపల్లి గ్రామంలో ఉన్న మాదిగ విద్యావంతులు, మహిళలు , ఉద్యోగులు కుల పెద్దలను కలిసి శనివారం రోజున మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యం లో పర్షపల్లి గ్రామంలో గల కాలనీకి మహారాజుల కాలనీగా నామకరణ పట్టాభిషేకం చేసారు ,అనంతరం వారు జై భీమ్ జై కాన్సిరాం జై జంబుద్వీపం జై భారత రాజ్యాంగం అని నినాదాలు చేశారు వారు మాట్లాడుతూ అందరి సహకారంతో మన జాతి అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడం కోసం మన కాలనీ కి మహారాజుల కాలనీగా నామకరణం చేసి కాలనీ బోర్డు నుఆవిష్కరించడం జరిగింది.అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా MJS నాయకులు రాజన్ మహారాజ్, మల్లికార్జున్ మహారాజ్, భాస్కర్ మహారాజ్, ప్రవీణ్ రాజ్ మహారాజ్ సంగారెడ్డి జిల్లా MJS కన్వీనర్ మహేందర్ మహారాజ్, MJS కోహిర్ మండలం కన్వీనర్ ధన్ రాజ్ మహారాజ్, నాయకులు, గ్రామ మహారాణులు, మహరాజులు పాల్గొన్నారు



# పిచ్చేరాగాడి పాత తండాలో పల్స్ పోలియో డ్రైవ్ కార్యక్రమం

**కోహీర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)**

కోహీర్ మండలం పరిధిలో ని పిచ్చేరాగాడి పాత తండా సర్పంచ్ పల్స్ పోలియో డ్రైవ్ కార్యక్రమంలోభాగంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులను పోలియో బారిన పడకుండా రక్షించడానికి ముందు జాగ్రత్త చర్యగా ఈ పోలియో డ్రాప్స్ ఎంతగానో ఉపకరిస్తాయని ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు అందుబాటులో ఉన్న పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కల మందు వేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాథోడ్ వినోద్ కుమార్ డాక్టర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు



# చింతలపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

- ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి.
- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన చింతలపల్లి సర్పంచ్ సుగుణమ్మ రాములు.

**వికారాబాద్ జిల్లా :- (వుదయం ) జూన్ 29:**

పూడూర్ మండలం చింతలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని చింతల పల్లి సర్పంచ్ కుని సుగుణమ్మ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని" తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రి సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ అండాలు , తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణే ధ్యేయం

- విజయవంతంగా ముగిసిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

**తాండూర్ వుదయం ప్రతినిధి జూన్23:**



గ్రామీణ ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో 05 ఏళ్ల పిల్లలందరికీ పోలియో చుక్కల పంపిణీ (ఆదివారం) దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత విజయవంతంగా ముగిసింది. "పోలియో రహిత సమాజమే లక్ష్యం"గా సాగిన ఈ కార్యక్రమా 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి, వారి భవిష్యత్తుకు బలమైన ఆరోగ్య రక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచులుఅధికారుల క కస్టర్బ లో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు



## జానపద కళాకారుల సంఘం డివిజన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా కే.కే. గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డా. మావిళ్ళ శేఖర్ మాస్టర్ ఎన్నిక

నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జానపద కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం, కళలకు మరింత గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతో ఈ ఎన్నిక జరిగింది. డివిజన్ కమిటీ అధ్యక్షులుగా కే.కే. గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డా. మావిళ్ళ శేఖర్ మాస్టర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులకు కళాకారులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో జానపద కళాకారుల అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని, కళాకారుల ఐక్యతతో జానపద కళల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ..!

- రూ.289 కోట్లతో అభివృద్ధి బాటలు
- హ్యామ్ నిధులతో రోడ్ల సమస్యలకు పరిష్కారం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి

తాండూరు వుదయం ప్రతినిధి జూన్ 28 :





తాండూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రోడ్లకుమహర్దశ రాబోతుందని తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా చేపట్టబోతున్న హ్యామ్(హైబ్రీడ్ యాన్యునిటి మోడల్) ప్రాజెక్టు ద్వారా రూ.13వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు రూ. 520కోట్లుమంజూరయ్యాయి.ఇందులో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గానికి రూ. 289 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో తాండూరు -పెద్దేముల్, పెద్దేముల్-కోట్‌పల్లి, లక్ష్మీనారాయణపూర్ - దేవనూర్, కమాల్‌పూర్ - రాస్నం వంటి కీలక రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించబోతోంది. యాలాల మండలం కోకట్ వద్ద హై లెవల్ వంతెన నిర్మాణం కూడా చేపట్టనున్నారు.ఈ అభివృద్ధి పనులతో తాండూరు నియోజకవర్గంలోని పల్లె రోడ్లు అభివృద్ధి బాట పట్టబోతున్నాయి. ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తాండూరు నియోజకవర్గానికి హ్యామ్ ద్వారా నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పెద్దగుండవెల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

వుదయం, దుబ్బాక (జూన్ 28)

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుండెల వజ్రవ్వ రాజు ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండెల వజ్రవ్వ రాజు మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు లక్ష్మణ్, రవి, అంగన్వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మవారి సేవలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ చంద్రశేఖర్,రెడ్డి



వుదయం, దినపత్రిక, మనూర్ మండల్

మనూరు,మండలం,ఎల్గోయ్ గ్రామం నుండి తుర్కపల్లి భూలక్ష్మి మాత మందిరం వరకు నిండు కలశాలతో మహాపాదయాత్ర ఎల్గోయ్ అతిమ్యాల గ్రామాల భక్తులు భూ లక్ష్మమ్మ గారి పాదాల చెంతకు పాదయాత్ర గా చేరి నిండు కలశాలను సమర్పించుకొని అమ్మవారి ఆశీస్సులు పొంది నియోజవర్గం మొత్తం సమృద్ధిగా వర్షాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. భక్తులతో పాటు మందిరం పంతులు వారిచేత పూజ అర్చన లోపాల్గోని అమ్మ వారి ఆశీస్సులు పొంది గ్రామ పెద్దలు సర్పంచుల చేతుల మీదుగా చేతుల మీదుగా సన్మానం చెసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు,అందుకున్న,రాష్ట్ర కాంగ్రెస్,నాయకులు,పట్లోల,పట్లోల చంద్రశేఖర్,రెడ్డి,వారితోపాటు సీనియర్,నాయకులు,విఠల్ సర్.సర్పంచులు,శివాజీ రావు పాటిల్. ప్రతాపరెడ్డి. విద్యాసాగర్ రెడ్డి.కౌన్సిలర్, బవానపురం,రాజు ముదిరాజ్,మరియు నాయకులు అశోక్ లక్ష్మారెడ్డి. అంజన్న ఉప సర్పంచ్.దత్తు,గౌడ్,మాజీ,ఎంపిటిసి. అంజా,గౌడ్ .రాజు,యాదవ్.గోపాల్ రెడ్

## చిన్నారుల ఆరోగ్య రక్షణకు రెండు పోలియో చుక్కలు తప్పనిసరి

పోలియో రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సర్పంచులు ఏలే సుగుణమ్మ, గుర్రపు సుమిత్ర శ్రీనివాస్

నిజాంసాగర్,జూన్ 28 (వుదయం ప్రతినిధి):





చిన్నారుల ఆరోగ్యవంతమైన, పోలియో రహిత భవిష్యత్తు కోసం ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని బంజపల్లి, మాగి గ్రామాల సర్పంచులు ఏలే.సుగుణమ్మ, గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, మాగి గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని వారు ప్రారంభించి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైనది. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలంటే రెండు పోలియో చుక్కలు రక్షణ కవచంలా పనిచేస్తాయి. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు.అలాగే,పోలియో రహిత భారతదేశం మనందరి లక్ష్యం. ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలి. గ్రామంలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం. సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితం చేయవచ్చు. పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించి, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాగి గ్రామ ఉప సర్పంచ్ మేంగారం కవిత పండరి, వార్డు సభ్యులు చిరంజీవి, కాశవ్వ, గ్రామ నాయకుడు గుర్రపు శ్రీనివాస్, మేంగారం పండరి, ఏఎన్ఎం ఫర్హానా బేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఏలే అనిత, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పార్వతి, సుశీల, శోభ, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు..జీవితాంతం రక్షణ



- ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి,,

నారాయణఖేడ్ జూన్ 28 (వుదయం)

నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఖేడ్, స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం, పోలియోరహిత భారతదేశం కోసం.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో అధికారులు అనధికారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడం హర్షణీయం

జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్

కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):-



రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో, కార్పొరేషన్లు, సొసైటీలలో, స్థానిక సంస్థలలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు బీమా పథకాన్ని వర్తింప చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఉప అధ్యక్షుడు అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప అధ్యక్షుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 60 లక్షల వరకు భీమా రక్షణ లభించనుండడం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగి ఏదైనా అనుకోని ప్రమాదానికి గురైన సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించి ఈ పథకం సామాజిక భద్రతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషించినప్పటికీ గతంలో అనేక సంక్షేమ పథకాలకు దూరంగా ఉండేవారని ప్రస్తుతం ప్రభుత్వం వారిని బీమా పరిధిలోకి తీసుకురావడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేయడంలో కార్యాలయ వేలకు మించి ఎక్కువ సమయం కేటాయిస్తూ పని పరంగా ప్రతి ఒక్క ఔట్సోర్సింగ్ ఉద్యోగి గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పే స్కేల్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీమా పథకంపై ఇది గొప్ప సామాజిక భద్రత చర్య అని జేఏసీ కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలు శాఖల మంత్రులకు, ప్రభుత్వ సలహాదారులకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు రాష్ట్ర జేఏసీ ఉప అధ్యక్షుడు అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి రాజేందర్, జేఏసీ జిల్లా సలహాదారులు రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు ఇమ్రాన్, పద్మ, అనసూయ, జగన్, విక్రమ్, మునీర్, నగేష్, నవీన్, అంజయ్య, కన్నయ్య, హరీష్, అనిత, పరమేశ్వరి, దేవేందర్, సాయిబాబా, వినోద్, క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల మందుకు చక్కటి స్పందన



కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో 5 సంవత్సరాలలోపు బాలబాలికలకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు మమత, రత్నబాయి, శారదా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ.18.24 కోట్లు జమ



- తాండూర్–కిచ్చన్నపేట సహకార సంఘం పాలకవర్గ సమావేశం

నాగిరెడ్డిపేట్,వుదయం

మండలంలోని తాండూర్-కిచ్చన్నపేట ప్రాథమిక సహకార సంఘంలో ఆదివారం అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో సంఘం పరిధిలోని ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,117 మంది రైతుల నుంచి 1,41,532 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.18.24 కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 252 మంది రైతుల నుంచి 4,157 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అధికారులకు, రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు వేముల సంగయ్య, విజయ్ కుమార్, సిద్ధిరామ్ రెడ్డి, హనుమా నాయక్, బన్సీ నాయక్, కిషన్ నాయక్, సీఈవో చంద్రమురళి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన "రాష్ట్ర ప్రత్యేక అధికారి"

100 శాతం పోలియో చుక్కలు వేయాలి: ఒక్క చిన్నారి కూడా మిగిలిపోరాదు

కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):-

జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ డా. వెంకటరమణ ఆదివారం కామారెడ్డి జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో బూత్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. వెంకటరమణ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పోలియో చుక్కలకు అర్హులైన ఐదేళ్లలోపు మొత్తం 1,03,678 మంది చిన్నారులు ఉన్నారని, వారందరికీ 100 శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం ఆరోగ్య శాఖ మనందరి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఎం.పీ.హెచ్.ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయాలని అలాగే రెండవ, మూడవ రోజు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోయారా అని ఆరా తీసి ఎవరైనా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉంటే పోలియో రెండు చుక్కలు వేసి అనంతరం ప్రతి ఇంటికి ఎక్స్ (X) పి (P) మార్క్ తప్పకుండా వేయాలని ఆదేశించారు. అలాగే ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలు, మైగ్రేషన్ ప్రజలు, ప్రాజెక్టులు లాంటి ప్రత్యేక ప్రాంతాలను సందర్శించి అక్కడ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారా లేరా కనుగొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయాల్సిందిగా ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్ కుమార్, చలపతి, వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుండే పార్టీ బలోపేతానికి శ్రీకారం

కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):-



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల పరిధిలోని అమర్లబండ గ్రామంలో టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నిక పండుగ వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయాలనే లక్ష్యంతో.. సదాశివనగర్ మండల పార్టీ అధ్యక్షుడు సాయగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అమర్లబండ గ్రామ శాఖ నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అమర్లబండ గ్రామస్తులు, పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుండెల్లి సాయికుమార్, ఉపాధ్యక్షుడి గా పర్దీపెట్ దినేష్, ప్రధాన కార్యదర్శిగా న్యాలపురం రజనీకాంత్, కార్యదర్శి గా న్యాలపురం మోహన్, కోశాధికారిగా గుండెల్లి రవీందర్, సలహాదారు గా న్యాలపురం రమేష్, యువతను ఏకం చేసే దిశగా గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులుగా పర్దీ పెట్ రావణ్, ఉపాధ్యక్షుడిగా సంగనోల్ల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండెల్లి సతీష్, కార్యదర్శిగా న్యాలపురం శేఖర్, కోశాధికారి న్యాలపురం రంజిత్, సలహాదారులుగా పర్దీపెట్ అఖిల్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఉభయ అధ్యక్షులకు, కార్యదర్శులకు మండల అధ్యక్షుడు సాయగౌడ్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయగౌడ్ మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు గ్రామ స్థాయి కమిటీలే బలమైన పునాదని స్పష్టం చేశారు. అమర్లబండ గ్రామంలో యువత పెద్ద ఎత్తున ముందుకొచ్చి పార్టీ బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమని, రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీలు నిరంతరం శ్రమించాలని ఆయన గ్రామంలో దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో ఇదే స్ఫూర్తితో కమిటీలను వేసి టీఆర్ఎస్ జెండాను రెపరెపలాడిస్తామని మండల అధ్యక్షుడు సాయగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ ఇంచార్జ్ మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకుడు శివ కుమార్, కుప్రియాల్ గ్రామ ఇంచార్జ్ గొలుసుల లింగం, ఏస్సీ సెల్ సీనియర్ నాయకులు జంగంగారి సాయిలు, జంగంగారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పూసల కులం రాజకీయంగా ఎదగాల

పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్

ఆర్మూర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి ):-

పూసల సంఘం రాజకీయంగా చైతన్యవంతం కావాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పూసల పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్మూర్ పట్టణంలోని మిలన్ ఫంక్షన్ హాల్లో పూసాల సంఘం జిల్లా ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూసల సంఘం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో పూసల సంఘం సభ్యులు రాజకీయంగా రాణించాలన్నారు. పూసల సంఘం రిజర్వేషన్ డి లో ఉండడంతో అనగదొక్కే ప్రయత్నం జరిగిందన్నారు. తను రాత్రనకా పగలనకా కష్టపడి, ఢిల్లీలో బస చేసి రాజకీయ లాబీయింగ్ చేసి రిజర్వేషన్ ఏ లోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా పూసల కుల సంఘ సభ్యులు పదోన్నతులు పొంది లబ్ధి పొందారున్నారు. రాబోయే రోజుల్లో పూసల కుల సభ్యులు పిల్లలను ఉన్నత చదువులు చదివించే ఉజ్జల భవిష్యత్తును అందించాలని కోరారు. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతామని పిలుపును ఇచ్చారు.

జిల్లా అధ్యక్షులుగా ఆవాల శ్రీధర్, అధ్యక్షులుగా బోషెట్టి సాయిలు, మహిళా ఉపాధ్యాయురాలుగా సేని కళావతి ప్రధాన కార్యదర్శిగా మద్ది మేని అర్జున్, కోశాధికారిగా పగడపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా మద్రి ప్రదీప్, జిల్లా మహిళా కార్యదర్శిగా ముద్ర కోళ్ల లలిత, నూతనంగా ఎన్నికైన సభ్యులను ప్రశంసా పత్రము, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ ,కోశాధికారి కంచి మధు, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల వినోద్ కుమార్,మాజీ జిల్లా అధ్యక్షులు సుంకరి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## జూలై 24లోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

- ఓటర్ల వివరాల నమోదులో నిర్లక్ష్యం వద్దు
: కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్, జూన్ 28 (ఉదయం ప్రతినిధి):



జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జూలై 24లోగా విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి అర్హత కలిగిన ఓటరు బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హమాలీవాడ, భాగ్యనగర్ కాలనీల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, బీఎల్ఓల పనితీరును సమీక్షించి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని చెప్పారు. ఓటర్లు ఫారాలను పూర్తిగా నింపి, ప్రస్తుత ఓటు వివరాలను 2002 ఓటర్ల జాబితాలోని తమ లేదా కుటుంబ సభ్యుల వివరాలతో అనుసంధానం చేసి, పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని సూచించారు.ఓటర్ల వివరాలను బీఎల్ఓల ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో స్వయంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేస్తే ఓటు తొలగిపోతుందనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన వారి ఓటు భద్రంగానే ఉంటుందని, ఫారం సమర్పించని వారి ఓట్లపైనే భవిష్యత్తులో అభ్యంతరాలు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని జూలై 24లోగా వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు పద్మావర్ రాకేష్, గంట జీవన్, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు, కాలనీవాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎటి పరిసితులోనూ అంగీకరించం...

"వీబీ గ్రామ్ జీ చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. దీన్ని తెలంగాణలో యధాతథంగా అంగీకరించేది లేదు. గ్రామీణ పేదల జీవనోపాధికి వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేయటం దారుణం. ఇది రాష్ట్రాల అధికారాలను హరించటమే. ఇది కేవలం ఉపాధి హామీ చట్ట సవరణ మాత్రమే కాదు.. భారత రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తిపైనే జరుగుతున్న ప్రత్యక్ష దాడి. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను క్రమంగా తగ్గించి, గ్రామీణాభివృద్ధిపై రాష్ట్రాల పాత్రను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొస్తోంది. తెలంగాణ రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదల భవిష్యత్‌ను తాకట్టు పెట్టే చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోదు.."

–కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రి

## వే'మన'పద్యం

ధనము కూడబెట్టి దానంబు చేయక
తాను దినక లెస్స దాచుకొనగ
తేనె టీగ గూర్చి తెరువరి కియ్యదా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# సర్.. ఓ ప్రమాదఘంటిక...

నిజమే మరి.. బీహార్‌లో అరవై ఐదు లక్షలు, పశ్చిమ బెంగాల్ తొంభై లక్షలకు పైగా ఓట్ల తొలగింపు, పరిస్థితులను, పరిణామాలను చూసిన వారెవరికైనా తెలంగాణలో 'సర్' అంటే వణుకు పుట్టటంలో ఆశ్చర్యం లేదు. జూన్ 25 గురువారం నుంచి రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో ఎన్ని వింతలు, విశేషాలు చూడాల్సి వస్తుందో. 'ఏ ఒక్క కులాన్నిగాని, మతాన్ని గానీ సర్ ద్వారా టార్గెట్ చేయబోం.. అర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రసక్తే లేదంటూ ఎన్నికల సంఘం బల్లగుద్ది మరీ చెబుతున్నా.. ఎందుకో నమ్మబుద్ధి కావటం లేదు. దొంగ ఓట్ల తొలగింపు, ఒకే పేరుతో అనేక చోట్ల ఉన్న ఓట్లను తొలగింపు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు అనేదే సర్ ముఖ్యోద్దేశమని ఉన్నతాధికారులు చెబుతున్నా--- దీనికి ఎలాంటి స్పష్టత లేకపోవటం అనేక అనుమానాలను తావిస్తోంది. పైగా బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో ఓడిపోయిన ప్రముఖులకు వచ్చిన ఓట్లు, ఆయా నియోజక వర్గాల్లో తొలగించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతోంది. కఠినమైన డాక్యుమెం టేషన్ అవసరాల కారణంగా పేదలు, మైనారిటీలు, దళితులు, వలస కార్మికులు తమ ఓట్లను కోల్పోయేలా చేయటానికే సర్‌ను రూపొందించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్లిష్టమైన గుర్తింపు పత్రాలు లేని అట్టడుగు వర్గాలకు ఇది ఆశనిపాతమే. సామూహిక పత్రాల పరిశీలన అనేది ఇక్కడ వారికి రాజ్యాంగమిచ్చిన హక్కును కాలరాయటానికే అని చెప్పక తప్పదు. ఇది ఒకరకంగా ప్రజాస్వామ్యంపై దాడే. ఇది సార్వత్రిక వయోజన ఓటు హక్కును దెబ్బతీస్తుందనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన భారాన్ని అకస్మాత్తుగా సాధారణ ఓటర్లపైకి నెట్టి, సమాంతరంగా ఎన్‌ఆర్‌సి (జాతీయ పౌర పట్టిక)ని నిర్వహించడానికి సర్‌ను వాడుకుం టున్నారనే మేధా వులు, నిపుణులు చ్ఛరిం చటం గమనార్హం.ఇప్పుడు తెలంగాణలో ప్రతీ ఒక్క ఇంటికీ ఎన్యుమరేటర్లు మూడు సార్లు వస్తారు, మ్యాపింగ్ చేస్తారంటూ ఈసీ అధికారులు సెలవిస్తున్నారు. కానీ ఇతర రాష్ట్రాల్లో అనుభవ పూర్వకంగా తేలిందే మంటే ఇంటింటి ధృవీకరణ కోసం నిర్దేశించిన అవాస్తవిక, సంక్షిప్త కాలపరిమి తులు భారీ పొరపాట్లకు, సామూహిక ఓటు హక్కు రద్దుకు కారణమవుతున్నాయి. అందువల్ల మొత్తానికి మొత్తంగా సర్‌నే రద్దు చేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. మరోవైపు సర్ లో ఉన్న కుట్రలు, కుతంత్రాల వల్ల ఒక్క ఓటు మాత్రమే కాదు.. ఆ తర్వాత ఆధార్, రేషన్ కార్డు, ఆఖరికి దేశ పౌరసత్వానికే గండిపడే ప్రమాదం పొంచి ఉందని రాజకీయ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే దీన్ని కేవలం ఓటు వరకే పరిమితం చేస్తే మనం పప్పులో కాలేసినట్టే.ఈ తతంగం వెనుక కేంద్రంలోని బీజేపీ కుట్ర దాగుంది. గత పన్నెండేండ్లుగా దేశంలోని ప్రజలను కులం పేర, మతం పేర, ప్రాంతీయ విద్వేషాల పేరిట మభ్యపెట్టి పబ్బం గడుపు కుంటోంది. దాని కుయుక్తులపై దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకు తున్నాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నుంచి మొదలు పెడితే అన్ని రాష్ట్రాల్లోనూ ధర్నా చౌక్‌లు దద్దరిల్లుతున్నాయి. పెట్రో ధరలు పెరిగి నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా సామాన్యుడి బతుకు ఛిన్నాభిన్నమవుతోంది.బతుకు బండిని లాగలేక సగటు మనిషి విలవిల్లాడుతున్నాడు. పేపర్ లీకేజీతో నీట్ అభ్యర్థులు రోడ్డెక్కారు. వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. డాలర్‌తో రూపాయి విలువ నానాటికీ పతనమవుతూ నేల చూపులు చూస్తోంది. ఇలాంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ నానా తంటాలూ పడుతోంది.అందువల్ల తమ వ్యతిరేక ఓట్లు ఎక్కడెక్కడున్నాయో గుర్తించి, వాటిని తొలగించటం ద్వారా మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అది సర్వశక్తులూ ఒడ్డుతోంది. అందులో భాగంగా ముందుకొచ్చిందే సర్--- అని రాజ్యాంగ నిపుణులు చెబుతున్న మాట. పలు రాష్ట్రాల్లో లక్షలాది మంది తమ ఓటు పోయిందంటూ కోర్టులకెక్కితే--- 'ఎన్నికలు పూర్తయ్యాకే, మీ ఓటు ఉందో లేదో తేలుతుందంటూ' న్యాయస్థానాలు ప్రవచించటం విడ్డూరం. అందువల్ల సర్ పై అత్యంత జాగరూకతతో ఉండాల్సిన తరుణం ఆసన్నమైంది. ఎందుకంటే--- ఇది ఈ దేశంలో పౌరులుగా ఉండాలా? లేదా? అనేది తేల్చబోయే ప్రక్రియ కాబట్టి. దానిపై అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# వైద్య ధర్మం మార్కెట్ విలువలు

*జూలై 1న ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డా. బిదాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా డాక్టర్స్ డే నిర్వహిస్తారు. ఆయన జీవితమంతా వైద్యమంటే ఉద్యోగం కాదని, సమాజం పట్ల ఒక నైతిక బాధ్యత అని చాటి చెప్పింది. అందుకే ఈ రోజు వైద్యులను అభినందించడమే కాదు, వైద్య వృత్తి నడుస్తున్న దిశను నిజాయితీగా సమీక్షించుకోవాల్సిన రోజు కూడా.*



అనారోగ్యం మనిషిని బలహీనుణ్ని చేస్తుంది. ఆ బలహీనత లోనే అతడు వైద్యుణ్ణి వెతుక్కుంటాడు. ఎందుకంటే ప్రపంచంలో ప్రతి సమస్యకు ప్రత్యామ్నాయం ఉండొచ్చు; కానీ ప్రాణానికి ప్రత్యామ్నాయం లేదు. అందుకే వైద్య వృత్తి కేవలం ఉపాధిగా కాకుండా, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. అయితే నేడు అదే వైద్య వ్యవస్థ గురించి సమాజం ఆందోళన చెందుతోంది. వైద్యశాస్త్రం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, వైద్య ధర్మం కూడా బలపడుతోందా? లేక మనిషి ప్రాణం కూడా మార్కెట్ విలువల కొలమానంలోకి జారిపోతోందా?ఈ ప్రశ్నకు సమాధానం వెతకడానికి ఇంతకంటే సరైన సందర్భం మరొకటి ఉండదు. ప్రతి సంవత్సరం జూలై 1న ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డా. బిదాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా డాక్టర్స్ డే నిర్వహిస్తారు. ఆయన జీవితమంతా వైద్యమంటే ఉద్యోగం కాదని, సమాజం పట్ల ఒక నైతిక బాధ్యత అని చాటి చెప్పింది. అందుకే ఈ రోజు వైద్యులను అభినందించడమే కాదు, వైద్య వృత్తి నడుస్తున్న దిశను నిజాయితీగా సమీక్షించుకోవాల్సిన రోజు కూడా.

**ఆధునిక వైద్యం – అద్భుత విజయాలు**

ప్రపంచ నాగరికత సాధించిన అద్భుత విజయాల్లో ఆధునిక వైద్యశాస్త్రం అగ్రస్థానంలో నిలుస్తుంది. ఒకప్పుడు ప్రాణాంతకంగా భావించిన అనేక వ్యాధులు నేడు నయమవుతున్నాయి. గుండె, కాలేయం, మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలో వచ్చిన పురోగతి, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాధి నిర్ధారణ, టెలీమెడిసిన్ వంటి సాంకేతిక పరిజ్ఞానం లక్షలాది కుటుంబాల్లో ఆశను నింపుతోంది. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచం మొత్తం భయంతో వణికిపోయిన వేళ, తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది మానవత్వానికి సజీవ ఉదాహరణగా నిలిచారు. వారి త్యాగం ఎన్నటికీ మరువలేనిది.అయితే ఈ గొప్ప విజయాల వెనుక మరో చీకటి కోణం కూడా ఉంది. వైద్యశాస్త్రం అభివృద్ధి చెందినంత వేగంగా, వైద్య సేవల చుట్టూ ఏర్పడిన మార్కెట్ వ్యవస్థ కూడా విస్తరించింది. ఒకప్పుడు సేవకు ప్రతీకగా నిలిచిన ఆసుపత్రులు, నేడు కొన్ని చోట్ల లాభనష్టాల లెక్కలతో నడిచే సంస్థలుగా మారిపోయాయనే విమర్శ ప్రజల్లో బలపడింది. ఇక్కడ స్పష్టంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే, ఈ విమర్శ మొత్తం వైద్య సమాజంపై కాదు. నేటికీ వేలాది మంది వైద్యులు అత్యంత నిబద్ధతతో, తక్కువ వనరులతో, గ్రామాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, చిన్న క్లినిక్‌లలో సేవలందిస్తున్నారు. కానీ కొద్దిమంది అనుసరిస్తున్న వ్యాపార ధోరణి మొత్తం వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బ తీస్తోంది.

**సేవా రంగంపై మార్కెట్ నీడలు**

ఈనాడు ఆసుపత్రి గుమ్మం తొక్కాలంటే అనేక కుటుంబాలను వ్యాధి కంటే వైద్య బిల్లే ఎక్కువగా భయపెడుతోంది. అవసరమా కాదా అన్న సందేహం కలిగించే పరీక్షలు, ఖరీదైన ప్యాకేజీలు, అధిక ఎంఆర్ పీల మందులు, చిన్న చికిత్సలకే లక్షల్లో బిల్లులు, బీమా పరిమితిని దృష్టిలో పెట్టుకుని చికిత్స ఖర్చులు పెంచుతున్నారనే ఆరోపణలు – ఇలాంటి అంశాలు ప్రజల్లో అనుమానాలను పెంచుతున్నాయి. చికిత్స విజయవంతమైనా, ఆర్థికంగా కుదేలైన కుటుంబాల కథలు మన చుట్టూ కనిపిస్తున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే, కొన్నిసార్లు జీవితకాల పొదుపును కరిగించే వ్యవస్థగా మారితే అది కేవలం వైద్యరంగ సమస్య కాదు; సామాజిక న్యాయం, నైతికతకు సంబంధించిన ప్రశ్న.ఇంకా ఆందోళన కలిగించే విషయం వైద్య విద్య స్వరూపంలో వచ్చిన మార్పు. ప్రతిభతో పాటు భారీ ఆర్థిక పెట్టుబడి అవసరమయ్యే పరిస్థితులు ఏర్పడినప్పుడు, విద్యను సేవా సాధనంగా కాకుండా పెట్టుబడిగా చూసే ప్రమాదం పెరుగుతుంది. కోట్ల రూపాయలు వెచ్చించి విద్యను అభ్యసించిన కొందరు, దానిని సమాజ సేవగా కాకుండా పెట్టుబడిపై లాభం తెచ్చే మార్గంగా భావిస్తున్నారు. ప్రతి వైద్యుడు అలాంటి దృక్పథంతో ఉంటాడని చెప్పడం కాదు కానీ, వ్యవస్థలో అలాంటి ధోరణి పెరుగుతుందనే ప్రజల ఆందోళనను కూడా విస్మరించలేం. వైద్యం ఎప్పుడూ సాధారణ వ్యాపారం కాదు. ఎందుకంటే ఇక్కడ కొనుగోలు, అమ్మకానికి పెట్టే వస్తువు కాదు; మనిషి ప్రాణం. అలాంటి ప్రాణాన్ని ఆదాయ వనరుగా మార్చే సంస్కృతి ఎంత ఆధునికంగా కనిపించినా, అది మానవత్వంలో వెనుకబడిన సంస్కృతే.మారిన విద్యా స్వరూపం – ప్రభుత్వాల వైఫల్యంఅయితే ఈ పరిస్థితికి కార్పొరేట్ ఆసుపత్రులనే పూర్తిగా బాధ్యులను చేయడం కూడా సరైంది కాదు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వాల వైఫల్యం దీనికి ప్రధాన కారణం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగిన వైద్యులు, సిబ్బంది, పరికరాలు, మందులు, మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉంటే సాధారణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఇంతగా ఆధారపడాల్సిన అవసరం ఉండేది కాదు. ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా చూసే విధాన లోపం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇదే సమయంలో డాక్టర్ – రోగి సంబంధం కూడా విశ్వాస సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. వైద్యుడు సూచించే ప్రతి పరీక్ష వెనుక అవసరమా? లేక ఆర్థిక ప్రయోజనమా? అనే సందేహం ఒకవైపు పెరుగుతుంటే, ప్రతి చికిత్సలో అద్భుత ఫలితాలనే ఆశించే ధోరణి మరోవైపు పెరుగుతోంది. చికిత్స విఫలమైతే వైద్యులపై దాడులు జరగడం ఏమాత్రం సమర్థనీయం కాదు. విశ్వాసం లేకుండా వైద్యం సాగదు; మానవీయత లేకుండా వైద్య ధర్మం నిలవదు.

ఆత్మ పరిశీలనడా. బిదాన్ చంద్ర రాయ్ జీవితం ఈ తరానికి ఇచ్చే గొప్ప సందేశం ఒక్కటే. వైద్యుడు తన జ్ఞానాన్ని ఎంత పెంచుకుంటాడో, మానవత్వాన్ని కూడా అంతే కాపాడుకోవాలి. ఆసుపత్రి వ్యాపార కేంద్రం కాకూడదు; ఆశ్రయం కావాలి. రోగి ఒక కేసు కాదు; ఒక మనిషి. స్టెతస్కోప్ గుండె చప్పుడును వినగలదు; కానీ వైద్యుని కరుణ మాత్రమే రోగి మనసులోని భయాన్ని తగ్గించగలదు.డాక్టర్స్ డే సందర్భంగా సమాజం సేవా నిబద్ధతతో పనిచేస్తున్న లక్షలాది మంది వైద్యులకు కృతజ్ఞత తెలపాలి. అదే సమయంలో వైద్యాన్ని లాభాల యంత్రంగా మార్చే ధోరణిని నిర్భయంగా ప్రశ్నించాలి. ఎందుకంటే విమర్శ వ్యక్తులపై కాదు; మనిషి ప్రాణం కంటే లాభానికే ఎక్కువ విలువ ఇచ్చే వ్యవస్థపై. వైద్యం తన అసలు స్వరూపాన్ని నిలబెట్టుకోవాలంటే ఒక విషయం ఎప్పటికీ మరచిపోకూడదు – స్టెతస్కోప్ విలువ అది వినే గుండె చప్పుడులో కాదు; ఆ గుండెను కాపాడాలనే మానవత్వంలో ఉంది. ప్రాణాన్ని కాపాడే చేతులు ఎప్పుడూ లాభాల లెక్కలు కాదు,



యండి. ఫారూఖ్ జునేద్ ఖాన్

# గొప్ప గురువు ఏదీ ప్రత్యేకంగా నేర్పడు... నేర్చుకునేలా చేస్తాడు..!"

చైనా సంస్కృతి నుంచి వచ్చిన ఈ చిన్న సామెత పైకి చాలా సాదాసీదాగా అనిపించవచ్చు. కానీ, దీనిని మన నిత్య జీవిత తాత్వికతతో, మార్క్సిస్ట్ సామాజిక దృక్పథంతో ముడిపెట్టి చూస్తే సమాజానికి కావాల్సిన నిజమైన మార్పు ఏంటో అర్థమవుతుంది. ఈ రోజుల్లో చదువు అంటే పుస్తకాల్లో ఉన్న ముక్కలను బట్టీ పట్టి, పరీక్షల్లో రాసి, మార్కులు తెచ్చుకోవడం అనుకుంటున్నారు. గురువు అంటే ఆ ముక్కలను విద్యార్థుల బుర్రల్లోకి బలవంతంగా నూరిపోసే ఒక అధికారిలా మారిపోయారు. కానీ, ఈ సామెత ఆ పాత నమ్మకాన్ని పూర్తిగా బద్దలు కొడుతోంది.ఒక చిన్న ఉదాహరణ చూద్దాం. మన ఇంట్లో చిన్న పిల్లవాడికి నడక నేర్పాలనుకున్నప్పుడు... మనం వాడి కాళ్లను పట్టుకుని ప్రతి అడుగూ మనమే కదిపితే వాడు ఎప్పటికీ నడక నేర్చుకోలేడు. మనం చేయాల్సిందల్లా వాడికి కొద్దిగా ఆసరా ఇచ్చి వదిలేయడమే. వాడు పడతాడు, లేస్తాడు, తనే స్వయంగా బ్యాలెన్స్ చేసుకోవడం నేర్చుకుంటాడు. అలాగే, నదిలో ఈత నేర్పేటప్పుడు గురువు శిష్యుడిని నీళ్లలోకి దించుతాడు కానీ, శిష్యుడి తరపున గురువు ఈత కొట్టడు. శిష్యుడే చేతులు, కాళ్లు ఆడిస్తూ నీటిపై ఎలా తేలాలో స్వయంగా నేర్చుకుంటాడు. చదువు కూడా సరిగ్గా ఇలాంటిదే. ఉత్తమ గురువు విద్యార్థికి రెడీమేడ్ సమాధానాలు ఇచ్చి వాడి ఆలోచనా శక్తిని చంపేయడు. దానికి బదులుగా, వాడి మనసులో "ఎందుకు..? ఏమిటి..? ఎలా..?" అనే ప్రశ్నల విత్తనాలు నాటుతాడు.దీనిని మార్క్సిస్ట్ కోణంలో విశ్లేషిస్తే, ఈ సామెతలోని గురువు ఒక సామాజిక విప్లవకారుడిగా కనిపిస్తాడు. మార్క్సిజం ఎప్పుడూ సమాజంలో ఉన్న అణచివేతను, అసమానతలను ప్రశ్నిస్తుంది. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మనుషుల ఆలోచనల్లో మార్పు రావాలి. దీనినే 'చేతన' అంటారు. సమాజంలో పెద్దలు, పాలకులు ఎప్పుడూ తాము చెప్పింది కింద ఉన్నవారు గుడ్డిగా వినాలనే కోరుకుంటారు. యజమాని ఎంత జీతం ఇస్తే అంతకు సరిపడా పని చేసి పెట్టే 'యంత్రాలు' కావాలి తప్ప, ప్రశ్నించే మనుషులు వారికి అక్కర్లేదు. నేటి కార్పొరేట్ విద్యావ్యవస్థలు కూడా సరిగ్గా ఇలాంటి యంత్రాలనే తయారు చేస్తున్నాయి. ఏ రోజు పాఠం ఆ రోజు చదివామా, ర్యాంకు తెచ్చుకున్నామా, ఉద్యోగంలో చేరామా అన్నట్టుగా విద్యార్థుల మెదళ్లను మొద్దుబారుస్తున్నాయి.కానీ, ఒక నిజమైన గురువు విద్యార్థిని కేవలం ఒక యంత్రంలా మార్చడానికి ఒప్పుకోడు. ఆయన తన సిద్ధాంతాలను శిష్యుడిపై బలవంతంగా రుద్దడు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, పేద-ధనిక వ్యత్యాసాలను శిష్యుడు స్వయంగా చూసి, అర్థం చేసుకుని, నేర్చుకునేలా ఒక వాతావరణాన్ని సృష్టిస్తాడు. ఉదాహరణకు, ఒక పల్లెటూరిలో వ్యవసాయం చేసే రైతుకు పండుతున్న పంట కంటే అప్పులే ఎందుకు ఎక్కువవుతున్నాయో, కష్టపడే కూలీకి కడుపు నిండా అన్నం ఎందుకు దొరకడం లేదో విద్యార్థి తన కళ్లతో చూసి గ్రహించేలా గురువు ఆలోచన రేకెత్తిస్తాడు.



# ఉపాధికి సమాధి...



*గ్రామీణ పేదలకు కనీస జీవన భద్రతగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం '125 రోజుల ఉపాధి' పేరుతో కొత్త మాయాజాలానికి తెరలేపుతోంది. ఉపాధి రోజులు పెంచుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నప్పటికీ, అందుకు అవసరమైన నిధులు కేటాయించకుండా భారాన్ని రాష్ట్రాలపై మోపేందుకు విబి–జిరామ్‌జి పథకాన్ని రూపొందించింది.*

గ్రామీణ పేదలకు కనీస జీవన భద్రతగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం '125 రోజుల ఉపాధి' పేరుతో కొత్త మాయాజాలానికి తెరలేపుతోంది. ఉపాధి రోజులు పెంచుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నప్పటికీ, అందుకు అవసరమైన నిధులు కేటాయించకుండా భారాన్ని రాష్ట్రాలపై మోపేందుకు విబి–జిరామ్‌జి పథకాన్ని రూపొందించింది. హామీ కేంద్రానిది, ప్రచారం కేంద్రానిది, కానీ ఖర్చు మాత్రం రాష్ట్రాలదిగా మార్చే ఈ విధానం కోట్లాది గ్రామీణ కార్మికుల జీవనాధారాన్నే బలహీనపరిచే ప్రయత్నంగా కనిపిస్తోంది. జూలై ఒకటినుంచి కొత్త పథకం వీబీ–జీరామ్‌జిని అమల్లోకి తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. దానికి సంబంధించిన డ్రాఫ్ట్ రూల్ (జిఎస్‌ఆర్403–ఇ)ని రూపొందించింది. వీటిని పరిశీలిస్తే కొత్త పథకం ఉపాధి హామీని విచ్ఛిన్నం చేస్తే, రూల్స్ దాన్ని విధ్వంసం చేసేట్లుగా ఉన్నాయి. యాభై ఐదుకు పైగా ప్రధాన క్లాజులు, రూల్స్, వందలాది ఉప నిబంధనలు, కొత్త పరి పాలనా నిర్మాణాలతో రూపొందించిన ఈ వ్యవస్థ ఉపాధి హామీని బలోపేతం చేయడానికి బదులు, హక్కు ఆధారిత స్వభావాన్ని పూర్తిగా బలహీనపరిచేలా ఉన్నాయి."చెట్టును నరికి నీడ ఇస్తామని చెప్పడం ఎంత మోసమో, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి 125 రోజుల పని కల్పిస్తామని చెప్పడం కూడా అంతకన్నా మోసం" ప్రభుత్వం వంద రోజులకు బదులు 125 రోజుల ఉపాధి హామీ ఇస్తున్నామని ప్రచారం చేస్తోంది. కానీ ఏ ఉపాధి పథకమైనా హామీలపై కాదు, నిధులపై నిలబడుతుంది. ఇక్కడే మొదటి వైరుధ్యం కనిపిస్తోంది. గతంతో పోలిస్తే అదనంగా ఇరవై ఐదు రోజుల ఉపాధి కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో కొత్త పథకానికి కేవలం రూ.95వేల కోట్లను మాత్రమే కేటాయించింది. ఈ కేటాయింపు ఏమాత్రం సరిపోదని రాష్ట్రాల వారీ పని దినాల గణాంకాలే చెబుతున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం గతేడాది కేరళలో సగటు పనిదినాలు 57.81, తెలంగాణలో 50.24, తమిళనాడులో 48.54, పశ్చిమ బెంగాల్‌లో 44.12, ఆంధ్రప్రదేశ్‌లో 42.35 మాత్రమే ఉన్నాయి. బీహార్‌లో 30.94, ఉత్తరప్రదేశ్‌లో 27.50, మధ్యప్రదేశ్‌లో 25.66, మహారాష్ట్రలో 14.40, హర్యానాలో 13.78 రోజులకు పరిమితమయ్యాయి. ప్రస్తుతం పదిహేను నుంచి యాభై రోజుల పని కూడా పూర్తిగా ఇవ్వ లేకపోతున్న ప్రభుత్వం 95 వేల కోట్లతో ఒక్క సారిగా 125 రోజుల ఉపాధి ఎలా కల్పిస్తుంది? రూల్ 4(3)లో మోడీ ప్రభుత్వ అసలు ముఖం బయటపెడుతుంది. దీన్ని నిజంగా అమలు చేయాలంటే భారీ స్థాయిలో అదనపు నిధులు అవసరం.ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయించి పదిహేడు ప్రధాన రాష్ట్రాల గణాంకాలను పరిశీలిస్తే 7 కోట్ల 69 లక్షల 65 వేల యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు 125 రోజుల ఉపాధి హామీని అమలు చేయడానికి మొత్తం రూ.3.61 లక్షల కోట్ల వ్యయం అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కేటా యింపు ఈ రాష్ట్రాలకు కేవలం రూ. 85, 605 కోట్లు మాత్రమే. రాష్ట్రాల నలభై శాతం వాటా రూ. 57,071 కోట్లు కలిపినా మొత్తం అందుబాటులో ఉండే నిధులు రూ.1.43 లక్షల కోట్లు మాత్రమే. ఈ నిధులతో సగటున 48.5 పనిదినాలు సంవత్సరంలో ఇవ్వ గలరు. హర్యానాలో 23, మహా రాష్ట్రలో 24 పని దినాలు మాత్రమే కల్పించవచ్చు. అంటే 125 రోజుల ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో రూ.2.18 లక్షల కోట్లకు పైగా లోటు ఉంది. కేంద్రం కేటాయించిన నిధులు తప్ప అదనంగా పైసా నిధులు ఇవ్వబోమని రూల్స్‌లో కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అంటే ఇందులో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ లోటును భర్తీ చేయడానికి రాష్ట్రాలే అదనంగా రూ.2.18లక్షల కోట్ల భారాన్ని మో యాల్సి వస్తోంది. అంటే– కేంద్రం రూ.85 వేల కోట్లు, రాష్ట్రాలు మొత్తం 2.75 లక్షల కోట్లు. 30 శాతం వాటా కేంద్రం, 70 శాతం వాటా రాష్ట్రాలు ఖర్చు చేయాలి.ప్రచారం కేంద్రానిది.. ఖర్చు రాష్ట్రాలదిఈ లెక్కన చూస్తే తెలంగాణలో 30.99 లక్షల యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్నాయి. కేంద్రం కేటాయించిన రూ.3,825 కోట్లతో ఒక్కో కార్డుకు సగటున 62 పనిదినాలు మాత్రమే కల్పించవచ్చు. 125 రోజుల ఉపాధికి రూ.12,819 కోట్లు అవసరం కాగా, రాష్ట్రంపై రూ. 8,993 కోట్ల అదనపు భారం పడుతుంది. విబి–జిరామ్‌జి పేరుతో కేంద్రం బాధ్యతను రాష్ట్రాలపై మోపుతున్నదని ఇది స్పష్టం చేస్తోంది. హామీ కేంద్రానిది, ప్రచారం కేంద్రానిది. ఖర్చు మాత్రం రాష్ట్రాలది. నియంత్రణ మోడీది, విఫలమైతే నింద రాష్ట్రాలది. ఇక్కడే ఒక పాత సామెత గుర్తుకొస్తుంది. "ఎద్దు ఇస్తానని చెప్పి తాడు చేతిలో పెట్టినట్టు"గా ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం సాధ్యమా? అంతిమంగా నష్టపోయేది కార్మికులే. ఈ రూల్‌లో ఇంకా చెల్లింపులు, డిబిటి, బ్యాంకు, పోస్టాఫీస్ ఖాతాల ద్వారా వేతనాల చెల్లింపును ప్రస్తావిస్తుంది. కానీ కార్మికుడి హక్కుల రక్షణపై స్పష్టత కనిపించదు. వేతనాలు ఆలస్యమైతే బాధ్యత ఎవరిది? పరిహారం ఎలా చెల్లిస్తారు? నిరుద్యోగ భృతి చెల్లించకపోతే బాధ్యులపై చర్య ఏమిటి? వంటి ప్రశ్నలకు రూల్స్‌లో స్పష్టమైన సమాధానం లేదు. కార్మికుడి హక్కు కేంద్ర బిందువుగా ఉండాల్సిన చోట పరిపాలనా ప్రక్రియ కేంద్ర బిందువుగా మారుతోంది.

బడ్జెట్ పరిమితికి కట్టిపడేసే నిబంధనలుఅత్యంత ప్రమాదకరమైన మార్పు రూల్–4లో కనిపిస్తుంది. ముఖ్యంగా రూల్4(2)లోని ప్రమాణక కేటాయింపు విధానం 'ఎంజిఎన్‌ఆర్ ఈజిఎ' అసలు తత్వాన్నే మార్చే ప్రయత్నం చేస్తోంది. దీని ప్రాథమిక సూత్రం "పని అడిగితే పని ఇవ్వాలి" పని డిమాండ్ ఉంటే ప్రభుత్వం నిధులు సమకూర్చాలి. కానీ కొత్త విధానం పని హక్కును బడ్జెట్ పరిమితికి కట్టిపడేస్తోంది. అంటే ముందు పని డిమాండ్‌కు అనుగుణంగా నిధులు ఉండేవి, ఇప్పుడు నిధులు ఉంటేనే పని హక్కు నుండి కోటాకు మార్చివేయబడింది. రూల్ 7, రూల్8, రూల్ 11లో డ్రాఫ్ట్ రూల్స్ ఎంత ప్రమాదకరంగా ఉన్నాయో పరిశీలించాలి. 7– ఈ–కెవైసి పూర్తి చేసి ధృవీకరించిన ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎ జాబ్ కార్డులను మాత్రమే విబి–జిరామ్‌జి కింద చెల్లుబాటుగా గుర్తిస్తుంది. ఆధార్,ఈ–కెవైసి సాంకేతిక సమస్యల కారణంగా లక్షలాది మంది కార్మికులు పని, వేతన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే భారీ సంఖ్యలో జాబ్ కార్డులు రద్దయిన అనుభవం ఉంది. ఇందులో సమావేశాల నిర్ణయాలను, చర్చలను ప్రజలకు వెల్లడించాలనే నిబంధన లేదు. పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం పెరుగుతుంది. రూల్3– కౌన్సిల్ సభ్యులను కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.కార్మిక సంఘాలకు ప్రత్యేక ప్రాతినిధ్యం లేదు.– ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం తగ్గి, ప్రభుత్వా నుకూల వ్యక్తులతోనే కౌన్సిల్ నడిచే అవకాశం ఉంటుంది. రూల్4 –జాతీయ స్టీరింగ్ కమిటీలో మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకే స్థానం కల్పించింది. పనుల ఎంపిక, జాబ్ కార్డుల నుండి రాష్ట్రాలకు నిధుల కేటాయింపు ప్రతిపాదనల వరకు అన్ని అధికారాలు ఈ కమిటీకి ఉంటాయి. పార్లమెంట్, శాసనసభలకు సంబంధం లేకుండా సర్వాధికారాలు కల్పిస్తుంది. ఇందులో ప్రమాదం ఏమంటే? కార్మికులు, పంచాయతీలు, పనిచేసే దళిత , గిరిజన, మహిళకు, కార్మిక సంఘాలు, గ్రామీణ ప్రజా సంఘాలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో కార్మికుల ప్రయోజనాలు నిర్ణయ ప్రక్రియలో ప్రతిబింబించే అవకాశం ఉండదు. పేరుకే కమిటీ స్టీరింగ్ అంతా పీఎంఓ ఆఫీస్ వారినే నియంత్రించే నాగ్‌పూర్ ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం చేతిలో ఉంటుంది. రూల్ 5–అధికారేతర సభ్యులను తొలగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇస్తుంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే లేదా విమర్శించే సభ్యులను ఏకపక్షంగా తొలగించే అవకాశం ఉంటుంది. అంటే కాదు కౌన్సిల్ లో ఎక్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసి దీనిని నామమాత్రం చేశారు. రూల్8–జాతీయ స్థాయి స్టీరింగ్ కమిటీ విధుల్లో నిధుల కేటా యింపు, మార్గదర్శకాలు, పర్యవేక్షణ వ్యవస్థలు, డిజిటల్ మౌలిక సదుపాయాలపై కమిటీకి విస్తృత అధికారాలు ఇస్తుంది. అయితే, – అధికారాలు పూర్తిగా కేంద్ర స్థాయిలో కేంద్రీకృతమై, గ్రామ సభలు, పంచాయతీలు మరియు రాష్ట్రాల పాత్ర బలహీనపడే ప్రమాదం ఉంది. ఇంకా – కార్మికుల సమస్యల పరిష్కారం, వేతన చెల్లింపులు, నిధుల విడుదల వంటి కీలక అంశాలపై కౌన్సిల్ ప్రభావం చూపలేని పరిస్థితి ఏర్పడుతుంది.వికేంద్రీకరణకు బదులు కేంద్రీకరణసమగ్రంగా ఈ నిబంధనల ద్వారా కార్మికుల హక్కుల కంటే డిజిటల్ నియంత్రణకు ప్రాధాన్యం, ప్రజా స్వామ్య భాగస్వామ్యానికి బదులుగా అధికార యంత్రాంగ ఆధిపత్యం, వికేంద్రీకరణకు బదులుగా కేంద్రీకరణ పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. విబి–జిరామ్‌జిలో గ్రామీణ కార్మికుల పాత్రను తగ్గించి, నిర్ణయాధికారాన్ని కేంద్ర ప్రభుత్వ చేతుల్లో కేంద్రీకరించే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఉపాధి హామీని గ్రామసభను కేంద్రంగా ఉంచి నిర్మించబడింది. పనుల ఎంపిక, ప్రాధాన్యతలు, సామాజిక తనిఖీలు ప్రజల భాగస్వామ్యంతో జరగాలన్న భావన దాని వెనుక ఉంది. కానీ కొత్త వ్యవస్థలో గ్రామసభల పాత్ర తగ్గుతోంది. అధికార యంత్రాంగం బలపడు తోంది. "మా గురించి – మేం, మేము ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు లేకుండా నిర్ణయాలు" అనే పరిస్థితిని ఈ డ్రాఫ్ట్ చట్టబద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగించారన్న ప్రశ్నకూ సమా ధానం దొరుకుతుంది. మహాత్మా గాంధీ పేరు గ్రామ స్వరాజ్యం, వికేంద్రీకరణ, గ్రామసభల పాత్ర, ప్రజల భాగస్వామ్యం వంటి భావనలకు ప్రతీక.కానీ కొత్త వ్యవస్థలో గ్రామసభలు బలహీనపడుతున్నాయి. డ్రాఫ్ట్ రూల్స్‌లోని డిజిటల్ నిబంధనలూ ఇదే ధోరణిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ–కెవైసి, ముఖ గుర్తింపు, ఎన్‌ఎంఎంఎస్, ఆధార్ ధృవీకరణ వంటి విధానాలను ఆధునికీకరణ పేరుతో ప్రవేశ పెట్టినా, ఇదే గ్రామీణ పేదలను తీవ్రంగా నష్టపరుస్తోంది. ఎందుకంటే, నెట్‌వర్క్ లేకపోతే పని లేదు. సర్వర్ పనిచేయకపోతే హాజరు లేదు. వేలిముద్ర పడకపోతే వేతనం లేదు. అంటే పని హక్కు కార్మికుడి చేతిలో లేదు. సాంకేతిక వ్యవస్థల చేతిలో ఉంది. ఏపీలోని కాకినాడలో ఆన్‌లైన్ హాజరు నమోదు కోసం రోడ్డు పక్కన నిలబడి ఉన్న మహిళా కార్మికులపై లారీ ట్రక్కు పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన విషాదం ఈ విధానాల అమానవీయతను బయటపెట్టింది. సాంకేతికత మనిషికి సేవ చేయాలి కానీ, మనిషిని వ్యవస్థ నుంచి బయటకు నెట్టే గోడగా మారకూడదు. ఈ మార్పులన్నింటినీ కలిపి పరిశీలిస్తే ఒక స్పష్టమైన రాజకీయ చిత్రం కనిపిస్తుంది. ఇవి యాదృచ్ఛిక మార్పులు కావు. వీటి వెనుక ఒక నిర్దిష్ట వర్గ దృక్పథం ఉంది.



# జాతీయం-అంతర్జాతీయం



### ప్రధాని నినాదం
## అతి పెద్ద జోక్...

- సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి

**న్యూఢిల్లీ, జూన్ 28,(ఎ.ఎం.ఎస్)**

మోడీ ప్రభుత్వంలోని అవినీతి అక్రమాలపై సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో గతంలో ప్రధాని మోడీ ఇచ్చిన నినాదం తాను తినను, ఇతరులను కూడా తిననివ్వను అనేది ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. '' మోడీ పాలనలోనే అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల విరాళాలు దోపిడీకి గురయ్యాయి. మోడీ పాలనలోనే కేంద్రంలోని ఒక సహాయ మంత్రి రైతులకు ఉద్దేశించిన ప్రభుత్వ రాయితీ పథకంలో కోటి రూపాయలను దోచుకున్నారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యులు వందలాది ఎకరాల భూములను కూడబెట్టారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ గతంలో ఇచ్చిన "నేను తినను.. ఇతరులను కూడా తిననివ్వను" అనే నినాదం ఈ శతాబ్దపు అతిపెద్ద హాస్యాస్పదమైన వ్యాఖ్య '' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.




**మోడీ ప్రభుత్వంలోని అవినీతి అక్రమాలపై సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇతరులను కూడా తిననివ్వను అనేది ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. "మోడీ పాలనలోనే అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల విరాళాలు దోపిడీకి గురయ్యాయి.**

అవినీతి నిర్మూలన పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అడ్డగోలుగా దేశాన్ని దోచుకుంటుందని విమర్శించారు.

## తూర్పు ఫ్రాన్స్‌లో తీవ్ర విషాదం

- విమాన ప్రమాదంలో 11 మంది దుర్మరణం సాంకేతిక లోపం వల్లే...

**నాన్సీ, జూన్ 28:**

తూర్పు ఫ్రాన్స్‌లో ఆదివారం ఉదయం ఒక ఘోర విమాన ప్రమాదం సంభవించింది. సాహస క్రీడ అయిన స్కైడైవింగ్‌లో శిక్షణ ఇస్తున్న ఒక చిన్న ప్రైవేట్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే గాల్లోంచి ఒక్కసారిగా కిందికి దూసుకువచ్చి కుప్పకూలిపోయింది. ఈ భీకర ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న పైలట్‌తో పాటు ఐదుగురు స్కైడైవింగ్ విద్యార్థులు, వారికి శిక్షణ ఇస్తున్న ఐదుగురు శిక్షకులు సహా మొత్తం 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన అంతర్జాతీయంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

స్థానిక అధికారులు, అంతర్జాతీయ వార్తా సంస్థల సమాచారం ప్రకారం.. ఫ్రాన్స్‌లోని నాన్సీ నగర సమీపంలో గల టోమ్‌బ్లైన్ అనే ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సుమారు 11గంటల సమయంలో స్కైడైవర్ల బృందాన్ని తీసుకుని ఆకాశంలోకి ఎగిరిన ఒక చిన్న ప్రైవేట్ విమానం.. కొద్ది నిమిషాలకే సాంకేతిక లోపానికి గురైంది. పైలట్ విమానాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రద్దీగా ఉండే ఒక ప్రధాన రహదారి పక్కనే ఉన్న మైదాన ప్రాంతంలో ఆ విమానం అత్యంత వేగంగా వచ్చి భూమిని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే ఫ్రాన్స్



రెస్క్యూ విభాగానికి చెందిన అత్యవసర వైద్య సేవల బృందాలు, భారీగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. విమానం పడిపోయిన తీవ్రతకు లోపల ఉన్నవారెవరూ బతికే అవకాశం లేకుండా పోయింది. శిథిలాల నుంచి అధికారులు మొత్తం 11 మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో ఐదుగురు యువ విద్యార్థులు, ఐదుగురు అనుభవజ్ఞులైన శిక్షకులు, అలాగే విమానాన్ని నడుపుతున్న పైలట్ ఉన్నట్లు ఉన్నతాధికారులు అధికారికంగా ధ్రువీకరించారు.

ప్రమాద స్థలంలో సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు పోలీసులు ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. ప్రమాదం జరిగిన రహదారి పరిసరాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా అత్యవసర వాహనాలు వేగంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా సాధారణ ప్రజలు, వాహనదారులు ఎవరూ ఆ ప్రాంతానికి రావద్దని పోలీసులు ఎక్స్ ద్వారా గట్టిగా సూచించారు. కాగా ఈ విమాన ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై ఉన్నత స్థాయి సాంకేతిక దర్యాప్తును ప్రారంభించామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది.

**విమాన ప్రమాదం సంభవించింది. సాహస క్రీడ అయిన స్కైడైవింగ్‌లో శిక్షణ ఇస్తున్న ఒక చిన్న ప్రైవేట్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే గాల్లోంచి ఒక్కసారిగా కిందికి దూసుకువచ్చి కుప్పకూలిపోయింది. ఈ భీకర ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న పైలట్‌తో పాటు ఐదుగురు స్కైడైవింగ్ విద్యార్థులు, వారికి శిక్షణ ఇస్తున్న ఐదుగురు శిక్షకులు సహా మొత్తం 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన అంతర్జాతీయంగా తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానిక అధికారులు, అంతర్జాతీయ వార్తా సంస్థల సమాచారం ప్రకారం.. ఫ్రాన్స్‌లోని నాన్సీ నగర సమీపంలో గల టోమ్‌బ్లైన్ అనే ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో స్కైడైవర్ల బృందాన్ని తీసుకుని ఆకాశంలోకి ఎగిరిన ఒక చిన్న ప్రైవేట్ విమానం.. కొద్ది నిమిషాలకే సాంకేతిక లోపానికి గురైంది. పైలట్ విమానాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది ప్రమాద స్థలంలో సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు పోలీసులు ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. ప్రమాదం జరిగిన రహదారి పరిసరాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా అత్యవసర వాహనాలు వేగంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా సాధారణ ప్రజలు, వాహనదారులు ఎవరూ ఆ ప్రాంతానికి రావద్దని పోలీసులు ఎక్స్ ద్వారా గట్టిగా సూచించారు.**



## ఈ యేడాది నా దేశానికి తిరిగి వెళ్తా..

- ఎవరెన్ని కుట్రలు చేసినా వెళ్లి తీరతా
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 28:**

తీవ్ర రాజకీయ సంక్షోభం మధ్య బంగ్లాదేశ్‌ను వీడి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లా మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా మొదటిసారి ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే ఆమె మాట్లాడుతూ.. సంచలన కామెంట్లు చేశారు. ప్రస్తుతానికి దేశ బహిష్కరణలో ఉంటూ.. స్వదేశంలో మరణశిక్ష ఎదుర్కొంటున్న ఆమె.. ఈ ఏడాదే తన స్వదేశానికి వెళ్లిపోతానని వివరించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎవరెన్ని కుట్రలు చేసినా వాటిని అధిగమించి మరీ తాను తన సొంత దేశానికి చేరుకుంటానని ధీమాగా ప్రకటించారు.

తనపై నమోదైన కేసులు, కోర్టులు విధించిన మరణశిక్షలపై హసీనా తీవ్రంగా స్పందించారు. "నాపై వచ్చిన తీర్పులు చట్టబద్ధమైనవి కావు. అవి ముందస్తు వ్యూహంతో, రాజకీయ ప్రేరేపితంగా జరిగిన రాజ్యాంగ విరుద్ధ ప్రక్రియ. అవామీ లీగ్‌ను నాయకత్వ రహితంగా మార్చేందుకు ప్రస్తుత పాలకులు న్యాయ వ్యవస్థను ఓ ప్రతీకార సాధనంగా వాడుకుంటున్నారు. 1975లో నా తల్లిదండ్రులు, సోదరులతో సహా నా కుటుంబం మొత్తాన్ని కోల్పోయాను. నాపై గ్రెనేడ్ దాడులు కూడా జరిగాయి. నేను చావుకు భయపడను" అని ఆమె స్పష్టం చేశారు.

జూన్ 23వ తేదీన దేశవ్యాప్త నిషేధాన్ని ధిక్కరిస్తూ అవామీ లీగ్ తన 77వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై హసీనా స్పందిస్తూ.. అవామీ లీగ్ అనేది కేవలం కాగితాలకే పరిమితమైన సంస్థ కాదని, అది బంగ్లాదేశ్ మట్టిలో, ప్రజల గుండెల్లో పాతుకుపోయిన ఒక బలమైన రాజకీయ శక్తి అని అభివర్ణించారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం, ప్రస్తుతం నకిలీ ఎన్నికల ద్వారా ఏర్పడిన బీఎన్‌పీ ప్రభుత్వ హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, మైనారిటీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు.

బంగ్లాదేశ్‌లో హిందూ తదితర మైనారిటీల రక్షణపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆగస్టు 5వ తేదీ నాటి తిరుగుబాటు తర్వాత హిందూ దేవాలయాల ధ్వంసం, ఆస్తుల లూటీలు నిరంతరాయంగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీల హక్కుల కోసం పోరాడిన చిన్మయ్ కృష్ణ దాస్ వంటి నాయకులను తప్పుడు కేసులతో జైల్లో పెట్టడాన్ని తప్పుబట్టారు. "మైనారిటీలు కేవలం ఓటు బ్యాంక్ కాదు. వారు దేశ సమాన పౌరులు. వారిపై జరిగే ప్రతి దాడి..బాంగ్లాదేశ్ స్వాతంత్ర్యంపై జరిగే దాడితో సమానం" అని హెచ్చరించారు. ప్రస్తుతం భారత్‌లో ఉంటున్నప్పటికీ తన హృదయం ఎప్పుడూ బాంగ్లాదేశ్ ప్రజల కోసమే తపిస్తుందని, అవామీ లీగ్ త్వరలోనే ప్రజా బలంతో మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.


## చేతగాని ప్రభుత్వం..

- చేతగాని ప్రభుత్వం.. ఒక్క పరీక్షా సరిగ్గా నిర్వహించలేదు...
- సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్

**న్యూఢిల్లీ, జూన్ 28:**



టెట్ పేపర్ లీక్ తో కేంద్రం ఒక్క పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేదని నిరూపితమవుతోందని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆదివారం జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టనున్నారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో జరుగుతున్న నిరవధిక ఆందోళనలో సోనమ్ కూడా పాలుపంచుకుంటున్నారు. ప్రధాన్ రాజీనామా కోరుతూ సీజేపీ చేపట్టిన దీక్ష ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తాము జంతర్ మంతర్‌ను విడిచిపెట్టబోమని ప్రకటించారు. నీట్ వివాదం తరువాత, మహారాష్ట్రలో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) పేపర్ లీక్ ఘటన పోటీ పరీక్షల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి ఎత్తిచూపిందన్నారు. ww మహారాష్ట్రలో టెట్ పరీక్ష జరగడానికి ఒక్క రోజు ముందు పరీక్షను వాయిదా వేయడంపై ఆయన ఈ విధంగా ప్రస్తావించారు. "ముందు నీట్, ఇప్పుడు మహారాష్ట్ర టెట్ పరీక్ష పేపర్ లీక్ అయ్యి చివరి నిమిషంలో రద్దయింది. 2017 నుంచే టెట్ కుంభకోణాల గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు గళమెత్తుతున్నా, వ్యవస్థను సరిదిద్దడానికి బదులుగా అధికారులు మన యువతను అంధకారంలోకి నెట్టేస్తున్నారు" అని అన్నారు. "ఇప్పుడు స్పష్టమైంది. మహారాష్ట్రలో టెట్ పేపర్ లీక్ ఘటన, రాష్ట్ర స్థాయి అయినా లేదా జాతీయ స్థాయి అయినా, బీజేపీ ప్రభుత్వం ఒక్క పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేదని నిరూపిస్తోంది. రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ఎమ్మెల్యేలు, ఎంపీలను తమ వైపు తిప్పుకోవడం తప్ప వారికి చేతనైన పని మరొకటి లేదు" అని విమర్శించారు.'' రాజకీయ కార్యకలాపాలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?. ఎంపీలను కొనడానికి డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది?" అని ఆయన నిలదీశారు. యువత భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఈ సమస్యపై గళం విప్పాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జూన్ 28న జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనలో పాల్గొనాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రైతు సంఘాలు, పౌర సమాజ సంస్థలకు పిలుపునిచ్చారు.



## భూకంపం.. వణికిన ఢిల్లీ...

- రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.5 గా గుర్తింపు

**న్యూఢిల్లీ, జూన్ 28:**

ఆఫ్గనిస్తాన్‌లోని హిందూ కుష్ ప్రాంతంలో 6.2 తీవ్రతతో బలమైన భూకంపం సంభవించింది, దీని ప్రకంపనలు పాకిస్తాన్ , వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. ప్రాథమిక భూకంప నివేదికల ప్రకారం,ఈ భూకంపం భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 7:04 గంటలకు భూమికి 215 కిలోమీటర్ల లోతులో సంభవించింది. రిక్టర్ స్కేల్ పై తీవ్రత 5.5 గా గుర్తించారు. ఇది భూమి లోపల చాలా లోతులో భూకంపం సంభవించడం వల్ల, ఉపరితల ప్రభావం చాలా వరకు తగ్గింది; అదృష్టవశాత్తూ, ప్రాణనష్టం లేదా నిర్మాణ నష్టం జరిగినట్లు తక్షణ నివేదికలు లేవు. మరోవైపు జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం (ఎన్‌సీఎస్) ప్రకారం, శనివారం పాకిస్తాన్‌లో 5.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అయితే, ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం అందలేదు. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్‌లో రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం నమోదైంది.

## సాధారణ స్థితికి భారత్-బంగ్లా దౌత్య సంబంధాలు

- పర్యాటక వీసాలకు ఇండియా ఓకే సా
- ఇరు దేశాల మధ్య కీలక ముందడుగు

**న్యూఢిల్లీ, జూన్ 28:**



భారత్, బంగ్లాదేశ్ మధ్య దౌత్యపరమైన ప్రయాణ సంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. బంగ్లాదేశ్‌లో 2024లో చోటుచేసుకున్న తీవ్ర రాజకీయ తిరుగుబాటు, ఆందోళనల నేపథ్యంలో నిలిపివేసిన పర్యాటక వీసాల జారీని పునరుద్ధరిస్తున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దాదాపు రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్ పౌరులకు సాధారణ పర్యాటక వీసాలను జారీ చేయాలనే ఈ కీలక నిర్ణయం ఇరు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది.


ఢాకాలో నూతనంగా నియమితులైన భారత హైకమిషనర్ దినేష్ త్రివేది ఈ రోజు బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్‌ను బంగభవన్‌లో కలిసి తన అధికారిక పత్రాలను సమర్పించారు. అనంతరం జమున ఫ్యూచర్ పార్క్‌లోని ఇండియన్ వీసా అప్లికేషన్ సెంటర్ (ఐవీఏసీ)ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు.

"బంగ్లాదేశ్ పౌరుల కోసం జనరల్ ట్రావెల్ వీసాలను మళ్లీ పునఃప్రారంభిస్తున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. జూన్ 28వ తేదీ నుంచే దరఖాస్తులను స్వీకరిస్తాం. మానవతా దృక్పథంతో అత్యవసర వైద్య వీసాల జారీ ఇదివరకు ఎలాగైతే కొనసాగిందో.. అలాగే ముందూ ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రారంభంలో ఢాకా, రాజ్‌షాహి, చిట్టగాంగ్, సిల్హెట్, ఖుల్నా అనే ఐదు ప్రధాన కేంద్రాల ద్వారా ఈ వీసా సేవలను అందించనున్నారు.

2024 ఆగస్టు 5వ తేదీన తలెత్తిన రాజకీయ సంక్షోభం తర్వాత బంగ్లాదేశ్‌లో తీవ్ర భద్రతా సమస్యలు తలెత్తాయి. ధన్మండిలోని ఇందిరా గాంధీ సాంస్కృతిక కేంద్రంపై దాడులు జరగడం, దానికి నిప్పు పెట్టడం, అలాగే ఐదు ఇండియన్ వీసా అప్లికేషన్ సెంటర్లపై అల్లరి మూకలు దాడులు చేయడంతో భారత సిబ్బందికి భద్రతా ముప్పు ఏర్పడింది. దీంతో భారత్ తన వీసా సేవలను తాత్కాలికంగా పరిమితం చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ.. రోగుల అత్యవసర వైద్య చికిత్స అవసరాల కోసం మానవతా దృక్పథంతో రోజుకు 1500 కి పైగా నాన్ టూరిస్ట్ వీసాలను నిరంతరాయంగా అందజేస్తూనే వచ్చింది.

అవామీ లీగ్ ప్రభుత్వం పతనం తర్వాత ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ప్రయాణాలపై తీవ్రమైన ఆంక్షలు విధించడంతో సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే గత కొన్ని నెలలుగా పరిస్థితులు వేగంగా మెరుగుపడుతున్నాయి. గతేడాది డిసెంబర్ 31వ తేదీన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఢాకాలో పర్యటించారు. ఆ తర్వాత బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ప్రధాన మంత్రి తారిఖ్ రెహ్మాన్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ప్రతిస్పందనగా భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలు కూడా భారతీయులకు అన్ని రకాల వీసాలను ఇప్పటికే పునరుద్ధరించాయి. తాజాగా భారత్ తీసుకున్న ఈ నిర్ణయం ఇరు సార్వభౌమ దేశాల మధ్య ఉన్న పాత స్నేహాన్ని మళ్లీ చిగురింపజేస్తోంది.

## అతి పెద్ద విషప్రయోగ కుట్ర



- పెయిన్ కిల్లర్ పేరిట ఎలుకల మందు
- ఛేధించిన ముంబయి పోలీసులు

**ముంబయి, జూన్ 28:**

ముంబై నగరం చరిత్రలోనే అతిపెద్ద విషప్రయోగం కుట్రను పోలీసులు తిప్పికొట్టారు. మొహర్రం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు పెయిన్ కిల్లర్ మాత్రల పేరిట ఎలుకల మందు కలిపిన క్యాప్సుల్స్ ఇచ్చి పెద్ద సంఖ్యలో ప్రాణ హాని తలపెట్టేందుకు కుట్ర పన్నిన వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ముంబైలోని బైకులా ప్రాంతంలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే.. పుణేలోని విమాన్ నగర్‌కు చెందిన 39 ఏళ్ల ఫయాజ్ ప్రేమ్‌జీ మొహర్రం వేడుకల్లో పాల్గొంటున్న వారికి 'పెయిన్ కిల్లర్' క్యాప్సుల్స్ పంపిణీ చేశాడు. అతడి దగ్గర క్యాప్సుల్ తీసుకొని వేసుకున్న సల్మాన్ సయీద్ అనే 26 ఏళ్ల యువకుడు కాసేపటికే వాంతులు, కడుపు నొప్పితో బాధపడ్డాడు. దీంతో అతణ్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. ఈ సమయంలో హాస్పిటల్ నుంచి పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన బైకుల్లా పోలీసులు మొహర్రం వేడుకల్లో క్యాప్సుల్స్ పంచి పెడుతున్న ఫయాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్యాప్సుల్స్‌లో ఎలుకలను చంపడానికి ఉపయోగించే విషపదార్థమైన జింక్ ఫాస్ఫైడ్‌ను ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. ఎందుకు ఇలా చేశావని నిందుతుణ్ని ప్రశ్నించగా.. నొప్పి నివారణ కోసం చేశానని చెప్పడం గమనార్హం. అతడి దగ్గర్నుంచి పెద్ద సంఖ్యలో క్యాప్సుల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు గనుక సకాలంలో స్పందించకపోతే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉండేది. బీబీఏ చదివిన ఫయాజ్ ప్రేమ్ జీ.. ఆన్‌లైన్‌లో ఈ క్యాప్సుల్స్‌ను కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. డోంగ్రీలోని ఓ హోటల్‌లో అతడు ఉంటున్నట్లు గుర్తించారు. సయ్యద్ ఫిర్యాదుతో బైకుల్లా పోలీసులు భారత న్యాయ సంహితలోని సెక్షన్ 123 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. క్యాప్సుల్స్ పంచి పెట్టడానికి కారణాలేంటని పోలీసులు ప్రశ్నించగా.. ప్రేమ్ జీ సరైన వివరణ ఇవ్వలేకపోయాడు. దీంతో అతడి మానసిక స్థితి ఎలా ఉందనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. సీజ్ చేసిన క్యాప్సుల్స్‌ను కెమికల్ అనాలిసిస్ కోసం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించారు. ఈ క్యాప్సుల్స్‌లో అత్యంత విషపూరితమైన రసాయనం అయిన జింక్ ఫాస్ఫైడ్ ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు నిందితుడి గతాన్ని పరిశీలించగా.. అతడు ఇంతకు ముందు ఇరాక్, ఇరాన్ దేశాలకు వెళ్లినట్లు తెలిసింది.



## బంగారంపై సౌదీ కీలక నిర్ణయం

- చట్టాలు మరింత కఠినతరం
- లిఖితపూర్వక డిక్లరేషన్‌కు ఆదేశాలు

**రియాద్, జూన్ 28:**

సౌదీ అరేబియా లో ప్రవేశించే.. విడిచి వెళ్లే ప్రయాణికులు తమ వెంట తీసుకెళ్లే బంగారం, నగదు పరిమితులపై సౌదీ అరేబియా కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది. మనీల్యాండరింగ్ నిరోధక చట్టాలను మరింత కఠినతరం చేసిన సౌదీ.. గతంలో ఉన్న 60,000 రియాల్స్ డిక్లరేషన్ పరిమితిని తగ్గించింది. ప్రస్తుతం దానిని 40,000 రియాల్స్‌కు తగ్గించింది. ఈ కొత్త నిబంధనల ద్వారా జకాత్, ట్యాక్స్ అండ్ కస్టమ్స్ అథారిటీకి అధికారాలు దఖలుపడ్డాయి. ఈ నిబంధనల ప్రకారం.. ఎవరైనా 40,000 సౌదీ రియాల్స్ (దాదాపు రూ. 10 లక్షలు) లేదా అంతకంటే ఎక్కువ విలువైన నగదు, బంగారం, రత్నాలు లేదా ఆభరణాలు తీసుకెళ్తే తప్పనిసరిగా కస్టమ్స్ అధికారులకు లిఖితపూర్వక డిక్లరేషన్ సమర్పించాలి. వాటి కొనుగోలుకు సంబంధించిన ఇన్వాయిస్‌లను కూడా వారికి చూపించాల్సి ఉంటుంది.

ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎదుర్కొనక తప్పదని అధికారులు హెచ్చరించారు. సరైన వివరాలు వెల్లడించకపోతే సదరు వస్తువులను 72 గంటల పాటు తాత్కాలికంగా జప్తు చేస్తారు. తొలిసారి నిబంధనలు ఉల్లంఘించిన వారికి, స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువలో 10 25 శాతం వరకు జరిమానా విధిస్తారు. మనీల్యాండరింగ్ ఉద్దేశం లేదని నిర్ధారణ కావాలి. ఇది పునరావృతమైతే ఈ జరిమానాను 50 శాతానికి పెంచే అవకాశం ఉంటుంది. ఒకవేళ నేరపూరిత ఉద్దేశాలు ఉన్నట్లు అనుమానిస్తే, సదరు కేసును పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు బదిలీ చేస్తారు. ఒకవేళ ఆ వస్తువులు వాణిజ్య అవసరాల కోసం తీసుకెళ్తున్నట్లు అధికారులు గుర్తిస్తే.. వాటికి 'యూనిఫైడ్ కస్టమ్స్ లా' నిబంధనలు వర్తిస్తాయని ఒకాజ్ పత్రిక నివేదించింది. ఆర్థిక నేరాలను అరికట్టడానికి ఈ కొత్త నిబంధనలలో రిస్క్ఆధారిత విధానాన్ని మరింత విస్తృతం చేశారు. దీని ప్రకారం... ఆర్థిక సంస్థలు, నిర్దేశిత ఆర్థికేతర వ్యాపారాలు, వృత్తిపరమైన సంస్థలు తమ కస్టమర్లు, ఉత్పత్తులు, సేవలు, వారు వ్యాపారం చేసే దేశాలు, లావాదేవీల సరళిపై క్రమం తప్పకుండా మనీలాండరింగ్ రిస్క్ అసెస్‌మెంట్ (ప్రమాద విశ్లేషణ) నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సంస్థలు ఆయా నివేదికలను డాక్యుమెంట్ చేయడంతో పాటు క్రమంగా అప్‌డేట్ చేయాలి. అలాగే, బ్యాంకు ఖాతాలు లేదా నిర్దిష్ట ఆర్థిక లావాదేవీలు జరపడానికి ముందే... కస్టమర్ల గుర్తింపు, లబ్ధిదారుల యాజమాన్యం, నిధుల మూలాలు, వ్యాపార సంబంధాల ఉద్దేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కస్టమర్ డ్యూ డిలిజెన్స్‌ను మరింత బలోపేతం చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు భారత్ సహా ఇతర గల్ఫ్ దేశాలకు ప్రయాణించే వారిపై ప్రధానంగా ప్రభావం చూపనున్నాయి. తమ వెంట తీసుకెళ్లే విలువైన వస్తువులు, ఆభరణాలకు సంబంధించిన అసలు పత్రాలను భద్రపరుచుకోవాలని, ప్రయాణానికి ముందు ఒకసారి నిబంధనలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## అర్జెంటీనా చీఫ్ ఆఫ్ స్టాఫ్ రాజీనామా



- అవినీతి కేసులో ఇరుకున్నందుకే..
- బ్యాంకు ఖాతాలపై ప్రాసిక్యూటర్ల పరిశీలన

**బ్యూనస్ ఏర్స్, జూన్ 28:**

అవినీతి కుంభకోణం కేసులో అర్జెంటీనా చీఫ్ ఆఫ్ స్టాఫ్ మాన్యువల్ అడోర్నీ శనివారం రాజీనామా చేశారు. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వ విభాగంలో చేరినప్పటి నుండి అక్రమంగా సంపదను కూడబెట్టార్న ఆరోపణలపై ఆయనపై న్యాయ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

అయితే మితవాద అధ్యక్షుడు జేవియర్ మిలే తన సన్నిహితుడైన అడోర్నీని ప్రభుత్వ యంత్రాంగంలోనే కొనసాగించేందుకు యత్నిస్తున్నప్పటికీ.. అవినీతి ఆరోపణలు తీవ్ర రాజకీయ సంక్షోభానికి దారితీసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పెరుగుతున్న న్యాయవ్యవస్థ ఒత్తిడి, మీడియా పర్యవేక్షణ, ప్రతిపక్షాల డిమాండ్లతో అడోర్నీ రాజీనామా చేసినట్లు వెల్లడించాయి. అడోర్నీ ఆస్తుల ప్రకటనలో వ్యత్యాసాలు, అనుమానాస్పద రియల్ ఎస్టేట్ లావాదేవీలు, ప్రకటించని బ్యాంక్ ఖాతాలపై ప్రాసిక్యూటర్లు పరిశీలిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం విధించిన కఠినమైన ఆర్థిక పొదుపు చర్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ దర్యాప్తు దేశవ్యాప్తంగా మరింత ప్రజాగ్రహాన్ని రేకెత్తించింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## విద్యా రంగానికి ప్రభుత్వం అండ: మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, వుదయం బ్యూరో, జూన్ - 27:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి, విద్యాసంస్థల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని దానవాయిగూడెంలోని టి.జి.ఎస్. డబ్యూ,ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాలలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పేద కుటుంబాల విద్యార్థినీ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం చూపుతున్న కార్యదీక్ష, పట్టుదల అభినందనీయమని తెలిపారు. సాధారణంగా పనులకు పరిపాలనా అనుమతులు వచ్చిన తర్వాత సంవత్సరాల తరబడి పూర్తికాని సందర్భాలు ఎన్నో ఉంటాయని, అయితే ఈ పాఠశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయడం, తమ సొంత ఇంటి పనిగా భావించి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్‌తో పాటు మొత్తం బృందాన్ని మంత్రి అభినందించారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం ద్వారా పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించామని చెప్పారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అన్ని మౌలిక వసతులు, పోషకాహారం, అవసరమైన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.విద్యార్థినులు ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఆశలను నెరవేర్చేలా కృషి చేసి ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా నిలబెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వచ్చే 15 రోజుల్లో పాఠశాల ప్రాంగణం, క్రీడా మైదానం, పరిసర ప్రాంతాలు, మిగిలిన మౌలిక సదుపాయాలను మరింత అందంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపాన ఊటవాగు తండా వద్ద రూ. 6 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డామ్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఇఇ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి: జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 28 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని వెల్లడించారు. ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న కుటుంబాల చిన్నారులకు కూడా ప్రత్యేకంగా పోలియో చుక్కలు అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు."పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి" అని కలెక్టర్ అంకిత్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**



ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ కింద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందన్నారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబం తమ చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య రక్షణకు సురక్షితమైనవి, అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తీసుకునే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర కులస్తుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**భూపాలపల్లి జూన్ 28(వుదయం విలేకరి)**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఆర్ నగర్ వార్డులో ఆదివారం వీరభద్ర కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీరభద్ర కులస్తుల సంక్షేమం మరియు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కులస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామంలో మొలుగూరి నర్సయ్య కుమారుడి వివాహ విందుకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అలాగే చిట్యాల మండలంలోని దూతుపల్లి గ్రామంలో వనం భాస్కర్ కుమార్తె నూతన వస్త్ర, ఫలపుష్ప అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆ శీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీరభద్ర కులస్తులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు తరలిరండి మంత్రి తుమ్మల పిలుపు!



**దమ్మపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

రైతులే దేశానికి వెన్నెముక అని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మంత్రి స్వగ్రామమైన గండుగలపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం వద్ద జరుగుతున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను , రైతులందరినీ ప్రత్యేక పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ రైతు ఆశీర్వాద సభ, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడటానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి మరియు ఆధునిక వ్యవసాయ విధానాలను వారికి పరిచయం చేయడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది అన్నారు.ఈ చారిత్రాత్మక సభకు అన్ని మండలాలలోని రైతులు, ప్రజలు, మరియు పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి, రైతుల పట్ల మనకు ఉన్న గౌరవాన్ని చాటాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలోనూ క్రీడా స్ఫూర్తి అభినందనీయం: సీఐ శివశంకర్ నాయక్



**కోదాడ, జూన్ 28 (వుదయం)**

విశ్రాంత ఉద్యోగులు వృద్ధాప్యంలోనూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం కోదాడలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా, సాంస్కృతిక పోటీలను ఆయన ప్రారంభించి, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విశ్రాంత ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలు, చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండు పల్స్ పోలియో చుక్కలు.. జీవితాంతం రక్షణ

### పర్వతగిరి తహసిల్దార్ టి. వెంకటస్వామి

**పర్వతగిరి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం పర్వతగిరి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో తహసీల్దార్ టి. వెంకటస్వామి పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.తహసీల్దార్ టి. వెంకటస్వామి మాట్లాడుతూ.. పర్వతగిరి మండలంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, చిన్నారుల



ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం, పోలియోరహిత భారతదేశం కోసం.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఏం, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం దరఖాస్తులకు ఆహ్వానం

### అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి బి. శ్రీజ



**మహాదేవపూర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

రైతు భరోసా పథకం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని మహాదేవపూర్ మండల వ్యవసాయ అధికారి బి. శ్రీజ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి అర్హులైన రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు జూన్ 15 వరకు కొత్తగా పొందిన పట్టా పాస్ బుక్కు దారులు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు అర్హత కలిగిన రైతులు నిర్ణీత గడువు లోగా పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్ బుక్ జిరాక్స్, మొబైల్ నంబర్ తదితర అవసరమైన ధ్రువపత్రాలతో సమీప రైతు సేవా కేంద్రం లేదా సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పథకం ప్రయోజనాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## పోలియో చుక్కలు కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి జూన్ 28 (వుదయం ప్రతినిధి)**



సత్తుపల్లి పట్టణం – ప్రభుత్వ ఆసుపత్రిలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఆదివారంపోలియో చుక్కలు కార్యక్రమంను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వేశారు. ఈ సందర్భంగా పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేపించాలి అని తల్లితండ్రులకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నా రావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగళి సామెలు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరడెంట్ సురేష్ నాయక్, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, ఆషా వర్కర్స్, ప్రజలు, చిన్నారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి – ఈఆర్ఓ, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

**భద్రాచలం, 28/6/ వుదయం ప్రతినిధి**



భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision – SIR) కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈఆర్ఓ), సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత బీఎల్వోలు (BLOలు), సూపర్వైజర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదవడంతో పాటు, అనర్హులు, మరణించిన వారు లేదా ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను గుర్తించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆదివారం భద్రాచలం మండలంలోని 145 మెడికల్ కాలనీ, 168 వెంకటేశ్వర కాలనీ, 143 గొల్లబజార్, 173 ఏఎస్ఆర్ కాలనీ పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేకంగా పర్యటించిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందిస్తున్న బీఎల్వోలు, సూపర్వైజర్ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తీరు, ఫారాల పంపిణీ విధానం, వివరాల నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన వంటి అంశాలను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ఎంత ఖచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంత పారదర్శకంగా సాగుతుందని అన్నారు. అందువల్ల ప్రతి బీఎల్వో తన పరిధిలోని ఒక్క ఇంటినీ వదలకుండా సందర్శించి, ఓటర్లకు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలను అందించే సమయంలో వాటిని ఎలా పూరించాలి, ఏయే వివరాలు నమోదు చేయాలి, ఏ పత్రాలను జతచేయాలి, ఎప్పుడు సమర్పించాలి అనే విషయాలను ఓటర్లకు స్పష్టంగా వివరించాలని సూచించారు. వివరాలను తొందరపాటుతో నమోదు చేయకుండా ఓటరు ఆధార్, వయస్సు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు, ఇతర సంబంధిత ఆధారాలను పరిశీలించి మాత్రమే నమోదు చేయాలని అన్నారు.వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాలు తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన ఫారాలను సురక్షితంగా భద్రపరచడంతో పాటు, ఎలాంటి నష్టం జరగకుండా చూసుకోవాలని బీఎల్వోలకు సూచించారు. చిన్నచిన్న నిర్లక్ష్యాలు కూడా భవిష్యత్తులో ఓటర్లకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు.ఓటర్లు కూడా తమ వివరాలను నమోదు చేసే సమయంలో పూర్తి సహకారం అందించాలని, కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, చిరునామా, గుర్తింపు వివరాలు వంటి సమాచారాన్ని సరిచూసుకుని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ పేర్లలో, చిరునామాలో లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉంటే వెంటనే బీఎల్వోల దృష్టికి తీసుకువచ్చి సవరించుకోవాలని సూచించారు.అర్హత కలిగిన కొత్త ఓటర్లు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలు సరిగా ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ పరిశీలన సందర్భంగా బీఎల్వోలు, సూపర్వైజర్లు, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## చిరుత పులి సంచారం మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.ఎస్ఐ రామ్మోహన్

**ఖానాపురం, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**



చిరుత పులి మండలంలోని పలు గ్రామాలలో సంచరిస్తాండంతో మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ జి రామ్మోహన్ మండల ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోని రైస్ మిల్లుల వద్ద నుండి రోడ్డు క్రాస్ చేస్తుండగా సీసీ పుటేజులతోపాటు పలువురు గ్రామస్తులు చిరుత పులిని చూసినట్లు తెలుపుతూ, స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక భాగం నుండి శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్ వద్దనుండి మనుబోతులగడ్డ రోడ్డుకు అటు నుండి మరల బుధరావుపేట శివారు నుండి ధర్మరావుపేట బాల్ తండ వైపు వెళ్లినట్లు చిరుత పులి పాద ముద్రల ఆనవాళ్లను ఫారెస్ట్ బీటు అధికారి వెంకన్న గుర్తించినట్లు ఎస్ఐ తెలుపుతూ, మండలంలోని 21 గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ, పగటిపూటగాని రాత్రిపూటగాని ఒంటరిగా వెళ్లకుండా ఉండాలని చిన్నపిల్లలను వృద్ధులను సాధ్యమైనంత వరకు బయటకు పంపించకుండా ఉండాలని ఎస్ఐ మండల ప్రజలకు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**హనుమకొండ, జూన్ 28 (వుదయం జిల్లా ప్రతినిధి):**



జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (మిషన్ ఆసుపత్రి)లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గా రామ్ కుమార్, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్, మాస్ మీడియా అధికారి సుభాష్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యాధికారి విజయలక్ష్మి , స్టేట్ రెడ్ క్రాస్ మెంబర్ ఈ.వి. శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా 28 జూన్ (వుదయం ప్రతినిధి)**

పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లాలో ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోలియో రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**




**మంథని, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

పోలియో రహిత సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించి, పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ శివానితో కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలకు సాధారణ టీకాలు వేయించినప్పటికీ ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఆదివారం బూత్‌లకు రాలేని చిన్నారులకు ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. ప్రజలంతా ఆరోగ్య శాఖ అధికారులకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ శివాని, ఆశా కార్యకర్తలు స్వప్న, అనురాధ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ఘనంగా 10వ ఇన్‌స్టాలేషన్ మహోత్సవం**

**అధ్యక్షుడిగా పైడి మారుతి**




**ధర్మపురి, జూన్28 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మండల కేంద్రంలోని పాలేపు గణేష్ ఫంక్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మపురి డిస్ట్రిక్ట్ 320 G,రీజియన్ -IV, జోన్-II 10వ ఇన్‌స్టాలేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఇన్‌స్టాలేషన్ అధికారిగా లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ నాడిపల్లి వెంకటేశ్వర రావు హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మపురి లయనిస్టిక్ సంవత్సరం 2026-27 కు గాను నూతన బాధ్యతలు స్వీకరించినఅధ్యక్షుడు పైడి మారుతి,కార్యదర్శి జనార్దన్ సింధే,కోశాధికారి అప్పాల రాజలింగం. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ధర్మపురి లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. వరదలు వచ్చిన క్లిష్ట సమయాల్లో ఎన్నో కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించి ఆదుకున్నాం. కరోనా కష్టకాలంలో లయన్స్ క్లబ్ చేసిన సేవలు అనన్యసామాన్యం. సమాజంలో వెనుకబడిన పేదవారికి, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో ధర్మపురి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అని వారు పేర్కొన్నారు.నూతనంగా ఏర్పడిన కార్యవర్గం కూడా అదే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తుందని,సమాజంలో ఒక బాధ్యతగల పౌరులుగా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వామ్యం కావడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.వెల్లువెత్తిన శుభాకాంక్షలు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ధర్మపురి మండల లయన్స్ క్లబ్ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు భూమేష్, తాటిపాముల వినోద్ కుమార్,ఇనిగంటి వినోద్ రావు, గుణిశెట్టి రవీందర్,డా.ఇందారపు రామకృష్ణ, మామిడాల సర్జారావు,రంగ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు... ఆరోగ్యవంతమైన భావితరాలకు బాట

**పోలియో రహిత జిల్లానే లక్ష్యం: కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, జూన్ 28 (ఉదయం ప్రతినిధి):**



ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, పోలియో రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హమాలీవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలోనూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గతంలో చుక్కలు వేయించినా ఈ విడతను నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి విడతలో పోలియో వ్యాక్సిన్ అందించడం శాస్త్రీయంగా అవసరమని వివరించారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు అందేలా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మవర్ రాకేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాధన, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, సుమలత, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జూన్ 28 {వుదయం ప్రతినిధి} :**



ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యశాఖ చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజల ఆల్ఫ్రెడ్, ప్రాంతీయ ఆసుపత్రి వేములవాడ సూపరిండెంట్ డాక్టర్ రవీందర్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పవిత్ర, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సంపత్, వైద్యులు నయీమా, దివ్యశ్రీ, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూము మధు, కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, కో-ఆప్షన్ మెంబర్ దుర్గం విజయ-పరుశురాం, వైద్య సిబ్బంది ఆశ వర్కర్ లు మెరుగు కవిత, సుభద్ర(PHN} , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు వేయించండి

**రెండు రోజుల పాటు ఇంటింటికీ వ్యాక్సిన్ పంపిణీ**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**




రాజన్న సిరిసిల్ల, జూన్ 28 {వుదయం ప్రతినిధి}: ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్‌సీలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశం పోలియో రహిత హోదాను కొనసాగించాలంటే ప్రతి విడతలో 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు 41,147 మంది చిన్నారులకు వ్యాక్సిన్ అందించేందుకు 393 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం బూత్‌లలో వ్యాక్సిన్ అందించగా, సోమవారం, మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయని చిన్నారులను గుర్తించి వ్యాక్సిన్ అందజేస్తారని చెప్పారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రి వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే భవిష్యత్‌లో విద్య, క్రీడలు తదితర రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం...

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల జూన్ 28 (వుదయం ప్రతినిధి)**



ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల పట్టణంలోని మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం పోలియో నిర్మూలనలో చారిత్రాత్మక విజయాన్ని సాధించినప్పటికీ ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పోలియో రహిత జగిత్యాల జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు ఆరోగ్య శాఖ అధికారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు పోలియో బూత్‌లలో కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమన్నారు పోలియో నివారణలో ప్రతి డోస్ ఎంతో విలువైనదని తెలిపారు ప్రజలు అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పోలియో చుక్కలు అత్యంత ప్రభావవంతమైన రక్షణ అని వివరించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అభినందించారు జిల్లాలోని అన్ని మండలాల్లో పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి పోలియో బూత్ వద్ద అవసరమైన మందులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత వైద్యులు ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశానికి పి.వి. నరసింహారావు చేసిన సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ జూన్28 (వుదయం ప్రతినిధి):**




తెలంగాణలోని కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో పుట్టి పెరిగిన పివి నరసింహారావు దేశ ప్రధానమంత్రిగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేసినారని అనేక భాషలు తెలిసిన బహుభాషా కోవిదుడు మన పివి. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడ తనదైన శైలిలో పాత్ర పోషించారు రాజకీయాలలో మంథని నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా, ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో అనేక భూ సంస్కరణలు తెచ్చారు అదేవిధంగాకేంద్ర మంత్రిగా తన హయాంలో విదేశాంగ, హోంశాఖ, రక్షణ, మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ ప్రధానమంత్రిగా ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ పెట్టుబడులు విదేశీ కంపెనీలకు భారత మార్కెట్ లోకి పెద్దఎత్తున ఆహ్వానించడంతో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టింది. ఈరోజు మనం ఆర్థికంగా బలోపేతం కావడానికి అరోజు పివి తీసుకున్న నిర్ణయాలే ఒక కరణం అని వారు అన్నారు. కరీంనగర్ జిల్లాతో తెలంగాణ రాష్ట్రానికి భారత దేశానికి ఎంతో సేవ చేసిన పివి నరసింహారావు జయంతి సందర్భంగా కరీంనగర్లో ఉజ్వల పార్క్ లో ఉన్న వారి విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు పూర్తిగా విస్మరించారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు తెలంగాణ రక్షణ సేన నాయకులే పార్క్ లో ఉన్న విగ్రహాన్ని శుద్ధి చేయించి పూల మూలాల వేసి నివాళులు అర్పించాడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు నూతి చరణ్, ఉమార్, సుత్రాల రాజన్న, సంతోష్ తదితరులు ఉన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి..

**రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జాడి శ్రీధర్**



**మంచిర్యాల/ రామకృష్ణాపూర్/ జూన్ 28 (వుదయం ప్రతినిధి)**

గంజాయి మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టాలని, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్ పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి ఏసీపీ ఆదేశాల మేరకు ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సీహెచ్‌పీ, భగత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈగల్ బృందం, నార్కోటిక్ డాగ్ సహాయంతో పలు అనుమానస్పద గృహాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ జాడి శ్రీధర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఈ బృందం 24 గంటలూ తనిఖీలు చేస్తుందని తెలిపారు. పట్టణంలో ఎవరైనా గంజాయి సేవిస్తున్నా, విక్రయిస్తున్నా, అనుమానిత వ్యక్తులు కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను, యువతను కోరారు.ఈ కార్యక్రమంలో ఈగల్ బృందం సభ్యులు, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడాలని తెలిపారు.జిల్లాలోఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాలు, మొబైల్ బృందాల సేవలను సద్వినియోగం చేసుకొని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ, మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

**ఆరోగ్యవంతమైన భారతానికి అందరూ బాటలు వేయాలి**

**ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి**



**ధర్మపురి,జూన్ 28(వుదయం ప్రతినిధి):**

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల కనీస బాధ్యత అని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి పట్టణ పుర పాలక సంఘం ఆవరణలో ఏర్పటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పట్టణంలో ఐదేళ్లలోపు ఉన్న ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ప్రజలు, తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరించాలనికోరారు.ఆరోగ్యవంతమైన భారత దేశాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్మన్ సంఘనబట్ల దినేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు,డిప్యూ టీ సిఎంఅండ్ హెచ్ఓ డా శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డా. శివకుమారి, డా.వినయ్,మెడికల్ సిబ్బంది ఆశ వర్కర్లు ఏఎన్నేమ్స్, ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీసిబ్బంది పాల్గొన్నారు.

## హైరిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియోపై ప్రత్యేక దృష్టి

**ఇటుక బట్టీలు, వలస కుటుంబాల వద్ద సందర్శించిన డీఎంహెచ్‌వో ఏంజెలా ఆల్ఫ్రెడ్**

**రాజన్న సిరిసిల్ల, జూన్ 28 {వుదయం ప్రతినిధి}:**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని హైరిస్క్ ప్రాంతాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆదివారం పరిశీలించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్‌తో కలిసి గుడిసెలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, తాత్కాలిక నివాసాల్లో పర్యటించి పోలియో కార్యక్రమం అమలును తనిఖీ చేశారు.పోలియో బూత్‌లలో వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్‌చైన్ నిర్వహణ, వ్యాక్సిన్ క్యారియర్లు, ట్యాలీ షీట్లు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం చంద్రంపేట, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లోని గుడిసెలను సందర్శించి సుమారు 15 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికుల పిల్లలను గుర్తించి తప్పనిసరిగా వ్యాక్సిన్ అందించాలని సూచించారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## ఐదు సంవత్సరాలలో పిల్లలకి పోలియో చుక్కలు

వుదయం న్యూస్, శివ్వంపేట జూన్ 28.....

మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో నేడు సర్పంచ్ గుణంగారి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో చుక్కలను ఐదు సంవత్సరాలలో పిల్లలకు గ్రామపంచాయతీ ఆవరణలో వేయించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి భారతదేశ పోలియో రహిత నిర్మాణంలో మనమందరం భాగస్వామ్యం అవుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్. వార్డు సభ్యులు లక్ష్మీ నరసయ్య. అంగన్వాడి టీచర్ రణమ్మ. ఆశ వర్కర్ మన్నే లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మారిపై 'రెండు చుక్కల' సమరం!

- ఐదేళ్లలోపు చిన్నారులందరికీ రక్షణ కవచం
- గద్వాలలో పల్స్ పోలియో ఉధృతం.. ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- లక్ష్య సాధనలో అలసత్వం వద్దు: అధికారులకు అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశం

గద్వాల జూన్ 28 (వుదయం బ్యూరో):

పోలియో మహమ్మారిని దేశం నుంచి శాశ్వతంగా తరిమికొట్టేందుకు ఉద్దేశించిన జాతీయ పల్స్ పోలియో యజ్ఞం జిల్లావ్యాప్తంగా ఆదివారం ఉధృతంగా ప్రారంభమైంది. 'నిండు జీవితానికి రెండు చుక్కలు' అన్న సంకల్పంతో ఐదేళ్లలోపు చిన్నారుల భవిష్యత్తుకు ఆరోగ్య రక్షణ కల్పించేందుకు యంత్రాంగం కదలివచ్చింది.జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లో ఏర్పాటు చేసిన బూత్‌లో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ నరసింహారావుతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

**అశ్రద్ధ వద్దు.. అది చిన్నారుల హక్కు!**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సౌభాగ్యం చిన్నారుల ఆరోగ్యంతోనే ముడిపడి ఉందన్నారు. దేశ భవిష్యత్తును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతని స్పష్టం చేశారు. "ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. తల్లిదండ్రులు ఎలాంటి మూఢనమ్మకాలకు, అశ్రద్ధకు తావివ్వకుండా తమ ఐదేళ్లలోపు పిల్లలందరినీ పోలియో కేంద్రాలకు తరలించి చుక్కల మందు వేయించాలి" అని పిలుపునిచ్చారు.



**వంద శాతం లక్ష్యమే ధ్యేయం:**

పల్స్ పోలియో మహోద్యమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ నరసింహారావు పేర్కొన్నారు. కేంద్రాలకు రాలేని చిన్నారుల కోసం సోమవారం నుంచి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 100 శాతం లక్ష్య సాధన కోసం వైద్యారోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోవడానికి వీల్లేదని అధికారులను ఎమ్మెల్యే గంభీరంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రెండు చుక్కలే శ్రీరామరక్ష

మహబూబ్ నగర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ బస్టాండ్ ప్రాంగణంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నగర పాలక సంస్థ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పిల్లల ఉజ్వలమైన ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. రెండు చుక్కల జీవం - పిల్లల జీవితానికి శ్రీరామరక్ష అని పేర్కొంటూ, 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి ఈ ఉచిత పోలియో చుక్కలను వేయించి, మన దేశాన్ని పోలియో రహిత భారతంగా మార్చడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతంగా చుక్కల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి, జూన్ 28(వుదయం):



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు.జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియోకార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లలిత కుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనితా సంతోష్, కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కతో చిన్నారి భవితకు రక్ష

- నాగర్‌కర్నూల్‌లో పల్స్ పోలియో ప్రారంభం
- వంద శాతం లక్ష్యం దిశగా వైద్య శాఖ : 631 కేంద్రాల ఏర్పాటు, ఇంటింటికీ బృందాలు

నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి):

"పోలియో శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదకర వ్యాధి. కానీ రెండు చుక్కలతో దాన్ని శాశ్వతంగా తరిమికొట్టవచ్చు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగలకూడదు" అని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. పోలియో బూత్‌లు, వ్యాక్సిన్ నిల్వలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు, రవాణా సౌకర్యాలు, ప్రచార కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలియో కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు.మొదటి రోజు పోలియో కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించి తదుపరి రోజుల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలోని గిరిజన తండాలు, మారుమూల గ్రామాలు, వలస కూలీల పిల్లలు, నిర్మాణ కార్మికుల పిల్లలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ, జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు లక్షా 624 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు లక్షా 17 వేల 500 డోసుల పోలియో వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 631 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిలో గ్రామీణ, పట్టణ పోలియో బూత్‌లతో పాటు బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 20 మండలాలు, 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ, మొదటి రోజు మిగిలిన చిన్నారులను తదుపరి రెండు రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించి వంద శాతం లక్ష్యాన్ని సాధిస్తామని ఆయన వివరించారు.



పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు భద్రత తొలగించడం రాజ్యాంగ విరుద్ధం

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్

వికారాబాద్ జిల్లా (వుదయం) జూన్ 29,



పరిగి పట్టణం. ఈ భారత దేశంలో టాప్ 5 థ్రెట్ ఐ పి ఎస్ ఆఫీసర్స్ లలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒకరు అలాంటి ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనం, సెక్యూరిటీ తొలగించడం రాజ్యాంగ విరుద్ధం అని పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్ కుమార్ అన్నారు.ప్రజల కోసం మాట్లాడే గొంతులను అణచివేయాలని చూసే ప్రతి ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడతారు. భద్రతా అంశాలతో రాజకీయ కక్షసాధింపు మానుకోవాలి.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత తొలగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు ,26 సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోలీసు శాఖలో సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారి, డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి కల్పిస్తున్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం, భద్రతా సిబ్బందిని కొనసాగించాలని ,అడవుల్లోకి వెళ్లి మావోయిస్టులతో చర్చలు జరిపి, వందలాది మంది నక్సలైట్లను జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిన అధికారిగా డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఇప్పటికీ ప్రాణ ముప్పు ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభాలు వచ్చినప్పుడు, ప్రాణాలకు తెగించి ముందు వరుసలో నిలబడిన వ్యక్తి. ఆయన ప్రాణాలకు ఉన్న ముప్పును గుర్తించే కదా గత ప్రభుత్వాలు భద్రత కల్పించాయి? ఇప్పుడు ఆ ముప్పు సడెన్ గా ఎలా పోయింది? 2021లో ఆయన తన పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరినప్పుడు కూడా.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సెక్యూరిటీని తగ్గించలేదు. కానీ నేడు వ్యవస్థల వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే కక్షకట్టి భద్రతను ఉపసంహరించుకున్నారా? అని అన్నారు.ఒక దళిత బిడ్డ, నిజాయితీ గల ఆఫీసర్ పై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి చేటు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఎవరి ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకుంది ,ప్రజా గొంతుకను అణచివేయలేరు, ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని భద్రతను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజల గొంతుకగా మారిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే దానికి రాష్ట్ర, ప్రభుత్వ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన ఒక మాజీ ఐపీఎస్ అధికారికి కూడా భద్రత లేకుండా చేసే పరిస్థితి వస్తే, భవిష్యత్తులో ప్రజల కోసం పనిచేయాలనుకునే యువ అధికారులకు ప్రభుత్వం ఎలాంటి సందేశం ఇస్తోందో ఆలోచించాలన్నారు. వెంటనే డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, భద్రతా సిబ్బందిని యథాతథంగా కొనసాగించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బహుజన సంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులతో కలిసి భారీ ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ తీరును ఎండబెడతామని పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతి గారి సురేందర్ కుమార్ తెలియజేశారు.



## పోలియో రహిత సమాజమే లక్ష్యం

- చిలుకూరి మహేందర్ రెడ్డి
- దౌలాపూర్‌లో ఘనంగా పోలియో చుక్కల పంపిణీ
- సర్పంచ్ కుక్కనూరు కృష్ణ, ఉపసర్పంచ్ రామచంద్రంతో కలిసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట/జగదేవాపూర్, జూన్ 28 (వుదయం ప్రతినిధి)

భవిష్యత్ తరాలను పోలియో మహమ్మారి బారి నుండి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా జగదేవాపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కుక్కనూరు కృష్ణ, ఉపసర్పంచ్ రామచంద్రంలతో కలిసి ఆయన అధికారికంగా ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..పోలియో వ్యాధిని సమాజం నుండి శాశ్వతంగా తరిమికొట్టడానికి వ్యాక్సినేషన్ ఒక్కటే సరైన మార్గమన్నారు. గ్రామంలో ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులందరికీ తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క కూడా ఈ వ్యాక్సిన్‌కు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో కష్టపడుతున్నారని కొనియాడారు. గ్రామ సర్పంచ్ కుక్కనూరు కృష్ణ మరియు ఉపసర్పంచ్ రామచంద్రం మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం సహకరించాలి

వనపర్తి జూన్ 28 (వుదయం ప్రతినిధి)



చిన్నారుల నిండు భవిష్యత్తుకు రెండు చుక్కలు.. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిజిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్. (మాతా శిశు ఆరోగ్య కేంద్రం) లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 46 వేల మంది చిన్నారులకు 343 పోలియో బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు.ఏదైనా కారణంతో బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 5 సంవత్సరాల లోపు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన వారు తమ ప్రాంతంలోని ఆశా వర్కర్‌ను సంప్రదించి చిన్నారులకు వెంటనే పోలియో చుక్కలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ



- రూ.289 కోట్లతో అభివృద్ధి బాటలో తాండూరు నియోజకవర్గం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారి కృషికి ఫలితం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్

యాలాల జూన్ 28 (వు దయం ప్రతినిధి ):- తాండూరు

ఎమ్మెల్యే బయ్యని మనోహరెడ్డి కృషితో నియోజక వర్గంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ కలగనుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. ఆదివారం యూత్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరేశం, అగ్గనూరు ఉపసర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాలాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ మండల పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ నుంచి దేవనూరు, కమాల్ పూర్ నుండి రాసనం వరకు మెరుగైన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్లతో పాటు ఏళ్లుగా ప్రతి వర్షాకాలంలో ఆందోళన కలిగిస్తున్న కోకట్ కాగ్నా బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. హ్యామ్( హెచ్ ఏ ఎం హైబ్రిడ్ యాన్యూనిటీ మోడల్ నిధులతో ఈ పనులు నాణ్యతతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాకు రూ.520 కోట్ల నిధులు కేటాయించగా, అందులో భాగంగా రూ.289 కోట్ల భారీ నిధులు ఒక్క తాండూరు నియోజకవర్గానికే లభించడం గర్వకారణమన్నారు.ఈ అభివృద్ధి పనులతో తాండూరు నియోజకవర్గ రవాణా వ్యవస్థ పూర్తిగా మారిపోనుందని, ప్రజల కష్టాలు శాశ్వతంగా తగ్గుతాయని తెలిపారు.నిధుల మంజూరుకు ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి యాలాల మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తాండూరు అభివృద్ధికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పదవి లేకున్నా అభివృద్ధి కి కృషి చేస్తాం

- ఎన్నికల్లో ఓడిపోయిన గ్రామ ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తాం'
- పైడీగుమ్మాల్ మాజీ ఎంపీటీసీ బి. జ్ఞానారత్నం '

కోహీర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)

కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి Mp స్పెషల్ గ్రాంట్స్ 7 లక్షలా రూపాయిలు మంజూరు చేశారు గ్రామం లో సీసీ రోడ్డు గాను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కృషితో మంజూరు చేశారు నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధి కి రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాలుగా కృషి చేస్తుంది అన్నారు పైడిగుమ్మల్ గ్రామ నికి ఎంపీ నిధులు మంజూరు చేసినందుకు ఆ గ్రామ వారు కృతజ్ఞతలు తెలియజేసారు అంతకు ముందు మాజీ ఎంపీటీసీ జ్ఞనరత్నం ,ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్ కి,మాజీ మంత్రివర్యులు డా||చంద్రశేఖర్ కి, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి కి, మండల పార్టీ అధ్యక్షులు సువర్ణమల్లన్న పాటిల్ కి పలు మార్లు వారు మన గ్రామా అభివృది కోసం నిధులు మంజూరు చేయాలని వారిని అడుగగా తక్షణమే వారు mp గారి ప్రత్యేక నిధులు నుండి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 7 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది ..పైడిగుమ్మల్ గ్రామ ప్రజలందరి తరుపున వారికి జ్ఞానారత్నం ధన్యవాదాలు తెలిపారు





## లక్ష్యం మేరకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట, జూన్ 28(వుదయం ప్రతినిధి):

ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? ఎన్ని కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,కౌన్సిలర్లు ప్రభాకర్, రాజేష్ ఘట్, ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, ఏఎన్ ఎం సువిశేషమ్మ, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో తొలిరోజు 95 శాతం పల్స్ పోలియో విజయవంతం

- మొదటి రోజే 4,442 మంది చిన్నారులకు చుక్కల పంపిణీ
- మిగిలిపోయిన పిల్లలకు రేపటి నుండి 'ఇంటింటికీ వెళ్లి' పోలియో చుక్కలు
- శ్రీగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ ప్రకటన

గజ్వేల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి)



గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో ముమ్మర కార్యక్రమం తొలిరోజు 95 శాతం వ్యాక్సినేషన్‌తో అత్యంత విజయవంతంగా ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 4,720 మంది ఐదేళ్ల లోపు చిన్నారులను గుర్తించగా.. మొదటి రోజే రికార్డు స్థాయిలో 4,442 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు శ్రీగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు.మొదటి రోజు వివిధ కారణాల వల్ల పోలియో బూత్‌లకు రాలేకపోయిన మిగిలిన 5 శాతం చిన్నారుల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని వైద్యాధికారి తెలిపారు. సోమ, మంగళ వారాల్లో (రేపు, ఎల్లుండి) రెండు రోజుల పాటు వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సంయుక్తంగా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ (హౌస్ టు హౌస్) పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క చిన్నారి కూడా విస్మరణకు గురికాకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నరూ. చిన్నారులను అంగవైకల్యం అనే మహమ్మారి బారి నుండి రక్షించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని డాక్టర్ బల్బీర్ సింగ్ పేర్కొన్నారు. పోలియో రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. అలాగే, తొలిరోజు ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు మరియు ప్రజాప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## విజయవంతంగా పల్స్ పోలియో

మెదక్ జిల్లా వుదయం నిజాంపేట మండలం

నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని నిజాంపేట గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్, అన్నారు. ఈ మేరకు ఆదివారం పలు గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారిని కూడా పోలియో చుక్కలకు దూరం చేయకుండా సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి మందు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఏఎన్ఎం బాలమణి



,ఆశా వర్కర్లు అనిత,లక్ష్మి,బాలమణి, వార్డు సభ్యులు దుర్గయ్య, నాయిని లక్ష్మణ్, మల్లేశం,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కలు తప్పనిసరి

- **ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సదాశివపేట వుదయం :**

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి, గొల్లగూడెం గ్రామ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా చూడటం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు.ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఇంటింటికీ వెళ్లి పిల్లలను గుర్తించి చుక్కలు వేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పీల మల్లేశం, నజీర్, అక్బర్ హుస్సేన్, లతీఫ్, మల్లేశం, గొల్లగూడెం సర్పంచ్ మునిగే సుజాత-నవీన్ కుమార్, ఉపసర్పంచ్ కొల్కూరి అశోక్ కుమార్, వార్డు సభ్యులు ఎం. శోభ గోపాల్, సంగీత కళ్యాణ్, అనిత అశోక్, సరేశం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సిములు, మల్లేష్, నరేష్, అశోక్, సురేష్, భాను, శంకరయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి ఆర్థిక సహాయం



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు జాల బిక్షపతి సుశీల కుమార్తె అక్షయ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి స్థానిక నాయకులు ద్వారా వధువు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంఠారెడ్డి కి వధువు కుటుంబ సభ్యులు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, యూత్ మండల అధ్యక్షులు మావురం రాజు, లచ్చపేట రాములు గౌడ్, తాడేంమల్లేశం,వార్డు సభ్యుడు పంపరి నగేష్,భరణి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియో



- **పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**
- **ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**
- **చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం బ్యూరో)**

పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు.చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, పోలియో టీకా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న వైద్య సిబ్బంది, అధికారుల సేవలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు, కౌన్సిలర్లు అవాంచ మాధవి రాజు, మొహ్మద్ నిజాముద్దీన్, పడిగె శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జములమ్మ సన్నిధిలో 'మహాజన శక్తి' గర్జన

- **సనాతన ధర్మ రక్షణకు సాధు పరిషత్ సమర శంఖారావం**
- **శతాబ్దాల ఆచారాలను కాలరాస్తే ఊరుకోం: శంకర్ స్వామీజీ**
- **మద్దెలబండ పోలీసు నిర్బంధంపై నిష్పక్షపాత విచారణ జరపాలి**

**గద్వాల జూన్ 28 (వుదయం బ్యూరో)**

నడిగడ్డ ఇలవేల్పు, అశేష భక్తజన హృదయేశ్వరి జమ్మిచేడు శ్రీ జములమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం ఆదివారం నాడు ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక శంఖా రావానికి వేదికైంది. తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహాజన శక్తి గర్జన' సభకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి సాధుసంతులు, వివిధ హిందూ సామాజిక సంస్థల ప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హిందూ సమాజ ఐక్యతే ధ్యేయంగా సాగిన ఈ మహాసభ భక్తజన వాహినితో కిక్కిరిసిపోయింది.

**రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనా?**

ఈ సభలో తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడు శంకర్ స్వామీజీ అగ్నిస్ఫులింగాల లాంటి ప్రసంగంతో దిశానిర్దేశం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛాపూరిత మత హక్కును కల్పించిందని ఆయన గుర్తుచేశారు. హిందూ దేవాలయాలలో దైవదర్శనం చేసుకునే హక్కు ప్రతి ఒక్క భక్తుడికీ సమానంగా ఉంటుందని, దీనిని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఇటీవల మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలను ఆయన తీవ్రస్థాయిలో ప్రస్తావించారు. పోలీసులు ఒక పథకం ప్రకారం తనను అక్రమంగా నిర్బంధించిన ఘటనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఉదంతంపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆచారాల పరిరక్షణే ధ్యేయం.. ఐక్యతకు పిలుపు**

"శతాబ్దాలుగా వస్తున్న ఆలయ సాంప్రదాయాలను, భక్తుల అచంచల విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందే. సనాతన ధర్మ రక్షణలో హిందూ సమాజం అంతా అంతర్గత విభేదాలను వీడి



ఏకతాటిపైకి రావాలి."

**శంకర్ స్వామీజీ, అధ్యక్షుడు, తెలంగాణ సాధు పరిషత్**

పరస్పర సహకారం, సామరస్య ధోరణితోనే సామాజిక అభ్యున్నతి సాధ్యమవుతుందని, ధార్మిక విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

ధార్మిక క్షేత్రానికి పోటెత్తిన జనసందోహం ఈ వైభవ సభలో వేదయోగి మహారాజ్, ఆత్మరామస్వామి, సి.వి.ఆర్. ప్రసాద్‌జీ, డాక్టర్ పురుషోత్తం, కీర లింగేశ్వర స్వామి, ప్రియా చౌదరి తదితర ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ప్రతినిధులు, స్థానిక హిందూ బంధువులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ, సామాజిక సమరసతపై సభలో జరిగిన మేధోమథనం, వక్తల గంభీర ఉపన్యాసాలు హాజరైన భక్తులలో సరికొత్త ఉత్తేజాన్ని, ధార్మిక చైతన్యాన్ని నింపాయి.

# స్పీకర్ స్థానంలో ఉండి అబద్ధాలు చెప్తారా?

- **అప్పుల లెక్కలపై వికారాబాద్ వేదికగా కేటీఆర్ ఘాటు విమర్శలు!**
- **సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములు భూములు లాక్కుంటున్నారు.**
- **వికారాబాద్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏం చేశారో చెప్పాలి**

**వికారాబాద్ జూన్ 29 (వుదయం బ్యూరో)**



వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అప్పుల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అబద్ధాలు ఆడుతున్నారంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... "స్థానిక ఎమ్మెల్యే అయిన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం గౌరవప్రదమైన స్పీకర్ స్థానంలో ఉన్నారు. కానీ ఆయన కేసీఆర్ మొత్తం అప్పులు చేసి పోయాడని, అందుకే మాకు ప్రభుత్వం నడపడం చేతకావడం లేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. స్పీకర్ .. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి మీ నోటి నుంచి ఇలాంటి సత్యదూరమైన మాటలు, అర్ధసత్యాలు రావడం మీ గౌరవాన్ని తగ్గిస్తాయే తప్ప పెంచవు" అని హితవు పలికారు.అప్పులపై కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్న అంశాలను తప్పుబడుతూ కేటీఆర్ ఆర్బీఐ , క్యాగ్ లెక్కలను ఉటంకించారు. "తెలంగాణలో కేసీఆర్ చేసిన అప్పు ఎంత అని పార్లమెంట్‌లో ఓ బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వమే స్పష్టమైన సమాధానం ఇచ్చింది. 2014 జూన్ 2 నాటికి తెలంగాణ రాష్ట్రంపై ఉన్న అప్పు రూ.72 వేల కోట్లు. కేసీఆర్ దిగిపోయేనాటికి (డిసెంబర్ 3, 2023) రాష్ట్ర అప్పు రూ.3 లక్షల 52 వేల కోట్లు. అంటే కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో చేసిన నికర అప్పు రూ.2.80 లక్షల కోట్లు మాత్రమే. అంటే సంవత్సరానికి సగటున రూ.28 వేల కోట్లు అప్పు చేశారు" అని వివరించారు.కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా ఈ లెక్కలు చెబితే.. స్పీకర్ ఏమో కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారంటున్నారని, డిప్యూటీ సీఎం రూ.9 లక్షల కోట్లు, ఇంకొకరేమో రూ.10 లక్షల కోట్లు అంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములు భూములు లాక్కుంటున్నారు.

**వికారాబాద్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏం చేశారో చెప్పాలి.**

**12 లక్షల చెట్లు నరికి దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడం దుర్మార్గం.**

**2028 లో మళ్లీ తెలంగాణ లో బిఆర్ఎస్ అధికారంలో రావడం పక్కా అని కేటీఆర్ అన్నారు.**

డ్యూటీ చెయ్యండి కానీ అతి చెయ్యకండి

**పోలీస్ అధికారులకు KTR హెచ్చరిక**

వికారాబాద్‌లో ఉన్న పోలీస్ అధికారులకి చెప్తున్నా.. డ్యూటీ చెయ్యండి కానీ అతి చెయ్యకండి. అతి చేస్తే మాత్రం నేను RS ప్రవీణ్ అన్న అన్ని గుర్తుపెట్టుకొని మిత్తితో సహా మీకు ఇచ్చే బాధ్యత నాది.ఎవల మీద అయితే ఎక్కువ కేసులు అయితయో వాళ్లే పెద్ద లీడర్లు అయితారు. నేను BRS వర్కింగ్ ప్రెసిడెంటుగా చెప్తున్నా.. మళ్ళీ BRS గవర్నమెంట్ వచ్చుడు పక్కా. 2028లో KCR ముఖ్యమంత్రి కావడం పక్కా.ఈ విషయం రేవంత్ రెడ్డి & గడ్డం ప్రసాద్ స్పీకర్ గారికి కూడా తెలుసు. అందుకే అందరు అందినకాడికి అని స్కీం పెట్టుకొని, దోచుకుంటున్నారు...

**వికారాబాద్‌లో కేటీఆర్‌కు పార్టీ శ్రేణుల ఘన స్వాగతం..**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ నియోజకవర్గ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వికారాబాద్‌కు చేరుకున్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ నియోజకవర్గ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొనేందుకు వికారాబాద్‌కు చేరుకున్నారు. కేటీఆర్ కార్యకర్తలు, నేతలతో కలిసి పట్టణ కేంద్రంలో గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై రామన్న, సీఎం సీఎం అంటూ.. కేటీఆర్‌కు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కేటీఆర్ పార్టీ శ్రేణులకు సర్, సభ్యత్వ నమోదుపై బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు

# సిద్దిపేట జిల్లాను పోలియో రహితంగా తీర్చిదిద్దుదాం

- **పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ కే. హైమావతి**
- **జిల్లా వ్యాప్తంగా 568 కేంద్రాల్లో చుక్కల మందు పంపిణీ**
- **94,321 మంది చిన్నారులే లక్ష్యం: కలెక్టర్ వెల్లడి**
- **రాలేకపోయిన పిల్లల కోసం నేడు, రేపు ఇంటింటికీ తిరగనున్న సిబ్బంది**

**సిద్దిపేట, జూన్ 28 (వుదయం బ్యూరో)**

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో రక్షణ ఇస్తాయని, ఐదేళ్ల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పుర పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నాసర్‌పుర కేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కే. హైమావతి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో 1995 సంవత్సరం నుండి పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఈ రోజు పుట్టిన పసిబిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 94,321 మంది అర్హులైన చిన్నారులను గుర్తించామని, వారి కోసం జిల్లా వ్యాప్తంగా 568 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**వలస కార్మికుల పిల్లలపై ప్రత్యేక నిఘా:**

ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 32 ప్రయాణ ప్రాంతీయ కేంద్రాలను (ట్రాన్సిట్ పాయింట్లు) ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఇటుక బట్టీలు, క్వారీలు, వలస వచ్చిన కూలీలు నివసించే ప్రాంతాల్లోని



పిల్లల కోసం 37 సంచార బృందాలను (మొబైల్ టీమ్‌లను) రంగంలోకి దించి చుక్కల మందు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం కేంద్రాలకు రాలేకపోయిన మిగిలిన చిన్నారుల కోసం సోమ, మంగళవారాల్లో (జూన్ 29, 30 తేదీల్లో) ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. సిద్దిపేటను పోలియో రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామ పంచాయతీ తదితర ప్రభుత్వ విభాగాలు వైద్య ఆరోగ్య శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ ధనరాజ్, జిల్లా రోగనిరోధక విభాగాధికారి డాక్టర్ దీప్తి ప్రియాంక, అంటువ్యాధుల నివారణాధికారి డాక్టర్ వినోద్, ఉప జిల్లా వైద్యారోగ్య అధికారులు డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, జిల్లా విస్తరణాధికారి నవీన్ కుమార్, ఆరోగ్య విద్యాబోధకులు సత్యనారాయణ మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## నిండు ప్రాణానికి రెండు చుక్కలు

**మరికల్ జూన్ 28 (వుదయం ప్రతినిధి)**

మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు ప్రతి ఒక్కరు వేయించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు రెండు చుక్కలు నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మాజీ దీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని ఒకవేళ పోలియో చుక్కలు ఆయా హాస్పిటల్ స్టాండ్ గ్రంథాలయం దగ్గర పోలియో చుక్కల కేంద్రాలు ఉన్నాయని ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వేయించుకోవాలని ఆయన అన్నారు ఇంటింటికి తిరిగి ఆయాలు కుక్కలు వేస్తారని ఆయన అన్నారు

## ఆర్థిక సంస్కరణల పితామహుడికి ఘన నివాళి



- **పీవీ జయంతిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**
- **నాగర్ కర్నూల్‌లో కాంస్య విగ్రహానికి పూలమాల : దేశాభివృద్ధిలో పీవీ పాత్ర చిరస్మరణీయమన్న ఎమ్మెల్యే**

**నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని పీవీ నరసింహారావు గారి కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి పీవీ నరసింహారావు గారు అందించిన సేవలు, ఆర్థిక సంస్కరణలు చిరస్మరణీయమని కొనియాడారు. సంక్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహనీయుడు పీవీ అని అన్నారు. నూతన ఆర్థిక విధానాలు, విదేశాంగ విధానం, పరిపాలనా దక్షతతో భారతదేశ అభివృద్ధి పథంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. నేటి తరం యువత పీవీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు జక్క రాజు, కౌన్సిలర్లు అవంచ మాధవి రాజు, మొహ్మద్ నిజాముద్దీన్, పడిగే శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నియామక పత్రాలు అందుకున్న కాంగ్రెస్ యూత్ లీడర్లు

**నారాయణపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా ఆర్ అఖిలేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గా రవి గౌడ్ లకు స్థానిక సివిఆర్ భవన్ లో నియామక పత్రాలు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి అందచేశారు.యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి, నారాయణపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా శ్రీకాంత్ ముదిరాజ్ లకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యే పెద్ద ఆయుధం



- **వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట జూన్ 28.....**

మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో దళిత సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదివారం సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి ఆదర్శప్రాయమైన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు, ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతల మధ్య మంచి విద్యను అభ్యసించి అంబేద్కర్ అందరికీ ఆదర్శంగా నిలిచారని మంత్రి చెప్పారు. ముఖ్యంగా ఆడపిల్లల విద్యకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక మహోన్నత శక్తి అని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ సేవలను గుర్తించి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, నియోజకవర్గానికి 100 బోర్లు, అవసరమైన పైపులైన్లు, మోటార్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని బీటీ రహదారుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

- **చెవ్వ ప్రమోద్**
- **మార్కెట్ యార్డ్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం : పోలియో రహిత సమాజానికి సహకరించాలని పిలుపు**

**నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి):**



ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి వారధి శ్రీను పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చెవ్వ ప్రమోద్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పుల్ల మౌని పర్వతాలు, డాక్టర్ సాయిశ్రీ, ఆరోగ్య శాఖ సిబ్బంది వనజ, సుజాత, మహేశ్వరి, యాదమ్మ తదితరులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**
- **11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని వెల్లడి**

**నాగర్ కర్నూల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి)**



ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాణ్యమైన గృహాలను అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జక్క రాజు, కౌన్సిలర్లు మహ్మద్ నిజాముద్దీన్, ఆసిఫా బేగం ఖాదర్, ఎం. శ్రీనివాసులు, పి. రాజేశ్వరి, పి. చంద్రకళ, అవంచ మాధవి రాజు, పడిగె శంకర్, కూచుకుళ్ల సింధు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## రాత్రి పూట ఆలస్యంగా తింటున్నారా?



వివిధ కారణాల వల్ల కొందరు రాత్రిపూట భోజనం బాగా లేటుగా చేస్తుంటారు. కొందరు ఇంట్లో ఉండి కూడా అర్ధరాత్రి వరకు భోజనం చేయకుండా.. టీవీ చూస్తూ, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సమయం గడిపేస్తారు. మరికొందరైతే అర్ధరాత్రి వరకు ఫ్రెండ్స్‌తో చాట్ చేస్తూ.. మధ్యమధ్యలో స్నాక్స్, బిస్కట్స్.. వంటివి



లాగిం చేస్తుంటారు. ఇలా రాత్రుళ్లు ఆలస్యంగా తినడం వల్ల తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమవదు సరికదా.. శరీరంలో అనవసరమైన కొవ్వులు, క్యాలరీలు చేరి క్రమంగా బరువు పెరగడం, నిద్రలేమి.. వంటి పలు ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో రాత్రుళ్లు ఆలస్యంగా తినకూడని కొన్ని ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం..

తీపి పదార్థాలు తినడం వల్ల నిద్రొస్తుందనే భావన చాలామందిలో ఉంటుంది. అందుకే పడుకోవడానికి ముందు ఏదైనా స్వీటో లేదంటే చాక్లెటో, ఐస్‌క్రీమో.. ఇలా ఏదో ఒకటి తినేసి పడుకుంటారు. కానీ చక్కెరలు ఎక్కువగా ఉండే ఇలాంటి పదార్థాలు నిద్రాభంగం కలిగించే అవకాశం కూడా లేకపోలేదు. కాబట్టి వీటిని రాత్రుళ్లు తినకపోవడమే మంచిది అంటున్నారు నిపుణులు. పిజ్జా, బర్గర్, ఐస్‌క్రీమ్స్, కేక్స్.. వంటి కొవ్వులు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తినడం వల్ల అవి కడుపు నిండుగా అనిపించేలా చేస్తాయి. దీనివల్ల ఒక్కోసారి జీర్ణవ్యవస్థ మందగించి ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో మరుసటి రోజు ఉదయం బద్ధకంగా అనిపిస్తుంటుంది. కాబట్టి రాత్రుళ్లు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది అంటున్నారు.

నైట్‌షిఫ్ట్‌ల్లో పనిచేసే చాలామంది నిద్ర రాకుండా ఉండడానికి; పని ఒత్తిడి, తలనొప్పి.. వంటి వాటి నుంచి ఉపశమనం పొందడానికి కాఫీ, టీలు ఎక్కువగా తాగుతుంటారు. ఇది కూడా ఆరోగ్యకరం కాదు. కాబట్టి వీటిని పదే పదే తాగకుండా జాగ్రత్తపడటం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. కొంతమంది రాత్రి పడుకునే ముందు చికెన్, మటన్.. వంటి పదార్థాల్ని తీసుకుంటారు. ఇలా ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఎక్కువ మొత్తంలో తిని పడుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండి అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. అలాగే జీర్ణక్రియ కూడా సాఫీగా సాగక అజీర్తి సమస్య ఎదురవ్వచ్చు. కాబట్టి రాత్రిపూట ఇలాంటి ఆహార పదార్థాలు ఎంత తక్కువగా తింటే అంత మంచిది. అలాగే ఎక్కువ మసాలాలతో తయారు చేసిన స్పైసీ ఫుడ్స్ జోలికి కూడా వెళ్లకపోవడం ఉత్తమం అంటున్నారు నిపుణులు.

## రోజూ 5 నిమిషాలు ఈ వ్యాయామం చేస్తే..



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఉద్యోగం, పనుల ఒత్తిడి, తీరికలేని జీవనశైలి కారణంగా చాలామందికి వ్యాయామం చేయడానికి సమయం దొరకదు. మరికొందరికి జిమ్‌లో గంటల తరబడి కష్టపడటం ఇష్టం ఉండదు. అలాంటి వారికి కేవలం 5 నిమిషాల్లో పూర్తయ్యే హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (HIIT) మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. ఈ వ్యాయామానికి ఎలాంటి పరికరాలు అవసరం లేదు. ప్రతి వ్యాయా మాన్ని 45 సెకన్లు చేయాలి. తర్వాత 15 సెకన్లు విశ్రాంతి తీసుకుని తదుపరి వ్యాయామానికి వెళ్లాలి. తర్వాత 45 సెకన్ల పాటు స్క్వాట్స్ చేయాలి. ఇవి తొడలు, తుంటి కండరాలను బలపరుస్తాయి. అలాగే పొట్ట, నడుము భాగంలోని కండరాల శక్తిని పెంచుతాయి. శరీర సమతుల్యత, సహనాన్ని మెరుగుపరుస్తాయి. 45 సెకన్ల పాటు పుష్-అప్స్ చేయాలి. ఇవి ఛాతీ, భుజాలు, చేతులు, కోర్ కండరాలను బలపరుస్తాయి. శరీర బరువునే ఉపయోగించి చేసే ఈ వ్యాయామం కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. పొట్ట కొవ్వు తగ్గించడంలో, శరీరాన్ని చురుకుగా ఉంచడంలో మౌంటెన్ క్లైంబర్స్ ఉపయోగపడతాయి. 45 సెకన్ల పాటు ఈ వ్యాయామం చేస్తే గుండె వేగం పెరిగి క్యాలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి. ఇది పొట్ట, నడుము, భుజాల కండరాలను బలపరుస్తుంది. శరీర స్థిరత్వాన్ని పెంచి, సరైన భంగిమను కాపాడటానికి సహాయపడుతుంది. కేవలం 5 నిమిషాల పాటు ఈ వ్యాయామాలు చేసినా శరీరంలోని ప్రధాన కండర సమూహాలు చురుకుగా పనిచేస్తాయి. రోజువారీ శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక దృఢత్వం మెరుగుపడి, ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. కాబట్టి సమయం తక్కువగా ఉన్నవారు కూడా రోజూ ఈ 5 నిమిషాల వ్యాయామాన్ని అలవాటు చేసుకోవచ్చు.

## సాయంత్రమైతే ఆకలి!



సాయంకాలం అయిదు అవుతోందంటే చాలు... చాలా మందికి ఆకలి పలకరిస్తూ ఉంటుంది. గృహిణులైనా, ఉద్యోగినులైనా పనులతో బిజీగా ఉండే సమయం. దీంతో దీన్ని పనికి అడ్డుగానో, స్వీయ నియంత్రణ తగ్గడానికి చిహ్నంగానో భావిస్తారు. కానీ నిపుణులేమంటారో తెలుసా? దీన్నో సహజ ప్రక్రియగా చెబుతారు. భోజనం తరవాత కాస్త విరామం తీసుకుంటారేమో! తిరిగి పనులు మొదలే కదా! అటూ ఇటూ కదలడం, ఆలోచించడం... ఒకటా రెండా ఎన్నెన్ని చేస్తాం? దీంతో శరీరానికి శక్తి అవసరమవుతుంది... కాబట్టే, ఆకలి. నిజానికి ఇది జీవగడియారంలో భాగమే. పూర్వం అంటే కరెంటు లేని కాలంలోకి వెళ్లండి. అప్పుడు రాత్రి భోజనాన్ని చాలా త్వరగా ముగించేవారు. అదీ కొనసాగుతూ సాయంత్రం 4-7గం. మధ్య ఆకలి అవుతూ ఉండొచ్చు. నిజానికి కొన్ని దేశాల్లో ఇప్పటికీ ఈ సమయంలోనే రాత్రి భోజనం ముగించేవారు ఉన్నారు. సో, ఈ ఆకలి సహజమే. కానీ మనమేం చేస్తాం? దాన్ని పోగొట్టుకోవడానికి టీ, కాఫీ, బిస్కెట్లు వంటి వాటిమీద ఆధారపడతాం. అవునా? ఏవీ లేనప్పుడైతే సరే! అదీ ఒకటో రెండో అంతే! అలాగని వదిలేయడమూ మంచిది కాదు. నిజానికి ఆ సమయంలో గుడ్డు, పాలు, శనగలు, మొలకలు వంటి ఆరోగ్యకరమైనవి తినండి. ఆకలి తగ్గడమే కాదు, శక్తీ అందుతుంది. మధ్యాహ్నం ఆలస్యంగా తిన్నా ఇలా జరుగుతోంది అంటే... జీవనశైలి సరిగా లేదని అర్థం. ఆహార వేళలు పాటించడం, పోషకాహారం తీసుకోవడం, తగినన్ని నీళ్లు తాగడం, వేళకి నిద్ర... ఇలా వేటిని నిర్లక్ష్యం చేస్తున్నారో చూసుకోవాల్సిందే! గమనించుకోండి మరి.

## అమ్మాయిలు.. తినడానికి పది సరైన సమయం?

చర్మ ఆరోగ్యానికి టొమాటో మంచిది. అవిసెలు తింటే హార్మోన్ల సమతుల్యతకు సాయపడుతుంది. బీట్‌రూట్‌తో హీమోగ్లోబిన్ శాతం మెరుగుపడుతుంది... ఇలా ఇంట్లోవాళ్ల దగ్గర్నుంచి వైద్యుల వరకూ ఎన్నెన్నో చెబుతుంటారు కదా! వాళ్ల మాట విని తినేద్దాం అనుకోవట్లేదు ఈతరం అమ్మాయిలు. వాటిని ఏ సమయంలో తింటే మంచిదో వెతుకుతున్నారు. ఉదాహరణకు... ప్రొటీన్ ఉదయం

నిపుణులు. పోషకాహారం తరచూ తీసుకోవడం, దాని గురించి తెలుసుకోవడం మంచిదే. దాన్నీ స్ట్రిక్ట్ రూల్‌లా పాటిస్తున్నారట. పొర



తింటే రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. పండ్లను అల్పాహారం లేదా స్నాక్స్‌గా తింటే పోషకాలు మెరుగ్గా అందుతాయి. ఇలా కచ్చితమైన ప్రయోజనాలు తెలుసుకుని ఆ వేళల్లోనే తింటున్నారట. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలమని నమ్ముతున్నారట. అలా ఆలోచించి తీసుకోవడం బాగానే ఉంది కానీ... అదో పిచ్చిలా మారితేనే కష్టమంటున్నారు

పాటున వేళలు తప్పితే అనవసర కంగారు. అంటే మళ్లీ ఇదో ఒత్తిడిలా మారుతోందన్న మాట. తిరిగి మంచి పేరుతో కొత్త అనారోగ్యాలు. కాబట్టి, తెలుసుకోండి, ఆహార వేళలు పాటించండి. అంతేకానీ ఫలానాది అదే సమయానికి తినాలని మాత్రం పట్టుబట్టకండి... సరేనా?

## పాదాలూ మెరిసేలా..!

సాధారణంగా ముఖం, మెడ, చేతులు, జుట్టు.. వీటి గురించి పట్టించుకున్నంతగా పాదాల గురించి పట్టించుకోం. అందుకే ట్యాన్ పేరుకుపోయి అవి నల్లగా కనిపిస్తుంటాయి. అలా కాకుండా పాదాలు కూడా చక్కటి ఛాయతో మెరవాలంటే.. కొన్ని సహజసిద్ధమైన ప్యాక్‌లను ఉపయోగించాలంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా.. పెరుగు ఆరోగ్యాన్ని కాపాడటానికే కాదు.. అందాన్ని సంరక్షించడానికీ ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎక్కువగా శిరోజ సంరక్షణలోనూ, ఫేస్‌ప్యాక్స్‌లోనూ ఉపయోగిస్తారు. కానీ దీనిలో ట్యాన్‌ను తొలగించే గుణాలు కూడా ఉన్నాయట. కొద్దిగా పెరుగు తీసుకొని దాన్ని పాదాలకు రాసుకోవాలి. 20 నిమిషాల నుంచి అరగంట పాటు ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొంటే చక్కటి ఫలితం కనిపిస్తుందంటు



న్నారు నిపుణులు. పాదాలపై ఏర్పడిన ట్యాన్‌ను నిమ్మరసం తొలగించే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. దీనికోసం కొద్దిగా నిమ్మరసం తీసుకొని దానిలో సరిపడా పంచదారను కలిపి మిశ్రమంగా తయారుచేయాలి. ఇది స్క్రబ్‌లా పనిచేస్తుంది. దీంతో పాదాలను కాసేపు మర్దన చేస్తే సరిపోతుందట. టొమాటో ముక్కతో పాదాలపై కాసేపు రుద్దుకొని.. ఆ తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమంగా చేయడం వల్ల ట్యాన్ తొలిగే అవకాశం ఉందంటున్నారు. అలాగే టొమాటో రసంలో కొద్దిగా చక్కెరను కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీంతో కాసేపు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత అరగంట సమయం ఆరనిచ్చి చల్లటి నీటితో శుభ్రం చేసుకొంటే.. పాదాలు అందంగా తయారవుతాయంటున్నారు నిపుణులు.

## నిద్ర ఎక్కువైనా సమస్యేనట..!

'అతి అనర్థదాయకం!' అంటుంటారు. నిద్రకూ ఇది వర్తిస్తుంది. గంటల తరబడి నిద్ర పోతే.. లేనిపోని అనా



రోగ్యాల బారిన పడక తప్పదంటున్నారు నిపుణులు. అందుకే వయసును బట్టి తగిన నిద్ర సమయాల్ని పాటిస్తే ఎన్నో అనర్థాలకు అడ్డుకట్ట వేయచ్చంటున్నారు. మరి, అతిగా నిద్ర పోవడం వల్ల తలెత్తే కొన్ని సమస్యలేంటో తెలుసుకుందాం రండి.. సాధారణంగా పెద్ద వారికి రాత్రుళ్లు ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరమవుతుంది. అయితే కొంతమంది సమయం దొరికిందనో, ఎక్కువసేపు నిద్ర పోవడం మంచిదన్న ఉద్దేశంతోనో తొమ్మిది గంటలకు మించి మరీ నిద్రపోతుంటారు.


అలాగే అతి నిద్ర కొన్ని రకాల అనారోగ్యాలకూ దారి తీసే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మన శరీరం చక్కెరను విచ్ఛిన్నం చేసి శక్తిగా మార్చుతుంది. అయితే అతిగా నిద్ర పోవడం వల్ల ఈ వ్యవస్థ గాడి తప్పుతుందట. ఫలితంగా టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. అతిగా నిద్రపోయే కొంతమందిలో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అతి నిద్ర వల్ల జీవ గడియారం పనితీరు దెబ్బతిని తలనొప్పి, ఒత్తిడి వంటి సమస్యలకు లోనయ్యే అవకాశం ఉందట. అలాగే గంటల తరబడి కదలకుండా పడుకోవడం వల్ల శరీర అవయవాల్లో, కీళ్లలో కదలిక లోపించి నడుం నొప్పి, కీళ్ల నొప్పులు తలెత్తే అవకాశం కూడా ఉంటుందంటున్నారు నిపుణులు.

దీనివల్ల నిద్ర సమయాలకు అంతరాయం ఏర్పడడంతో పాటు కొంతమందికి తలనొప్పి కూడా వేధిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇలా ఎక్కువ సమయం నిద్ర పోవడం వల్ల పగలు నిద్ర రాదనుకుంటారు చాలామంది. కానీ దీనివల్ల కునికిపాట్లు తప్పవంటున్నారు.

## నేలపై పడక మంచిదే!




ఆఫీసుల్లో కంప్యూటర్ల ముందు కుషన్ కుర్చీలు, ఇంట్లో టీవీ చూడ్డానికి స్పాంజిలాంటి సోఫాలు, నిద్రపోవడానికి మెత్తటి పరుపులు... ఇలా అందరూ సౌకర్యవంతమైన జీవనానికి అలవాటు పడుతున్నవారే. దీంతో ఊబకాయం పెరిగిపోవడం, బాడీ ఫ్లెక్సిబిలిటీతో పాటు శరీరాకృతినీ కోల్పోతున్నారు. ముఖ్యంగా మెత్తటి పరుపుల వల్ల వెన్నెముక వంగిపోయి నొప్పులూ ఎక్కువవుతున్నాయని చెబుతున్నారు వైద్యులు.



'మరి దీనికి పరిష్కారం ఏంటంటా'రా? నేలపై పడుకోవడమేనట. ఇలా చేస్తే వెన్నెముక నిటారుగా ఉండి, శరీరానికి సరైన ఆసరా దొరుకుతుంది. ఫలితంగా రక్త ప్రసరణ సాఫీగా సాగి, రోజంతా పడ్డ అలసట, ఒత్తిడి క్షణాల్లో మాయమవుతాయి. మనసుకూ ప్రశాంతత లభించి హాయిగా గాఢ నిద్ర పడుతుంది. ఇది మహిళల్లో హార్మోన్ల సమస్యలను అదుపులో ఉంచడానికి కూడా ఎంతగానో దోహదపడుతుందట. వంగి కూర్చోవడం వల్ల వచ్చే మెడ, నడుము నొప్పుల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మొదట్లో కొంచెం అసౌకర్యంగా అనిపించినా, క్రమంగా ఇది అలవాటైన తర్వాత నిద్ర నాణ్యత పెరుగుతుంది. ఒత్తిడి తగ్గి, మనసు తేలికపడుతుంది.

అయితే, ఈ సూత్రం అందరికీ వర్తించదని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా గర్భిణులు నేలపై అస్సలు పడుకోకూడదు. అలాగే తీవ్రమైన కీళ్లు, మోకాళ్ల నొప్పులు, డిస్క్ సమస్యలతో బాధపడే స్త్రీలకూ ఇది మంచిది కాదు. ఎందుకంటే, కీళ్లపై భారం పడి నొప్పులు మరింత ఎక్కువవుతాయి. అలానే, చల్లగా ఉండే సిమెంట్ లేదా మార్బుల్ నేలపై నేరుగా పడుకోకూడదు. దీనివల్ల ఒళ్లు నొప్పులు, జలుబు చేసే ప్రమాదం ఉంది. కాబట్టి నేలపై చాపనో, పల్చటి రగ్గో పరుచుకోవాలి. తల కింద పెద్ద పెద్ద దిండ్లను కాకుండా, పల్చటి దిండును వాడుకుంటే మెడ నొప్పి రాకుండా ఉంటుంది. గదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. కొత్తగా అలవాటు చేసుకునే వారు మొదటి రోజే రాత్రంతా కాకుండా, కాసేపు పడుకుంటూ క్రమంగా అలవాటు చేసుకోవడం మంచిది.

## గౌతమ్ అదానీపై కేసును తక్షణం కొట్టేయలేం



భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై క్రిమినల్ అభియోగాలు ఉపసంహరించుకోవాలన్న నిర్ణయాన్ని యూఎస్ న్యాయ శాఖ సమర్థించుకోవాల్సి ఉంటుందని అమెరికా న్యాయమూర్తి ఒకరు ఆదేశాలు జారీ చేశారు. ఆ కేసును తక్షణం అధికారికంగా కొట్టివేయాలన్న అదానీ న్యాయవాదుల విజ్ఞప్తిని సైతం తోసిపుచ్చారు. అదానీ గ్రూప్ అనుబంధ కంపెనీ సౌర ప్లాంటు అభివృద్ధి ప్రాజెక్టును దక్కించుకోవడం కోసం భారతదేశంలో అధికారంలో ఉన్న కొందరు ఉన్నత వ్యక్తులకు లంచం ఇచ్చారన్నది 2024లో అదానీపై వచ్చిన ఆరోపణ. ఇందుకోసం తప్పుడు సమాచారం ఇచ్చి, అమెరికా ఇన్వెస్టర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి, మోసం చేశారని కేసు నమోదైంది. అయితే తామే తప్పు చేయలేదని అదానీ గ్రూప్ పేర్కొంటూ వచ్చింది.




# ఏఐ పెట్టుబడులపై లాభాల వర్షం



దేశంలో కృత్రిమ మేధ, డీప్‌టెక్ రంగాలు ఊపందుకోకముందే సంబంధిత సంస్థల్లో చేసిన ముందస్తు పెట్టుబడులు, ఇప్పుడు ఇన్ఫోఎడ్జ్ సంస్థకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. 2020 నుంచి ఈ రంగాల్లోని 54 కంపెనీల్లో పెట్టిన రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఇన్ఫోఎడ్జ్‌కు మంచి లాభాలు తెచ్చిపెడుతున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, వైస్ ఛైర్మన్ సంజీవ్ బిక్‌చందానీ వాటాదార్లకు తెలిపారు. 28 ఏఐ స్టార్టప్‌ల్లో కంపెనీ రూ.614 కోట్ల పెట్టుబడులు పెట్టగా.. ఇప్పుడు ఆ విలువ రూ.1,268 కోట్లకు చేరింది. అంటే పెట్టిన పెట్టుబడికి 2.1 రెట్ల లాభం, 31% అంతర్గత రాబడి రేటు (ఐఆర్ఆర్) నమోదైంది. ఆఫ్టర్‌షూట్, అటెంటివ్ ఏఐ, జ్ఞాని.ఏఐ, లుమిక్, పాస్కల్ ఏఐ, షిప్సీ వంటి 15 కంపెనీలు పీక్ ఎక్స్‌వీ, వర్టెక్స్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి తదుపరి నిధులు సమీకరించాయి. వాయిస్ ఏఐ స్టార్టప్ సంస్థ జ్ఞాని.ఏఐ, ఇండియా ఏఐ మిషన్ కింద ఎంపికైంది. సార్వభౌమ ఏఐ మోడళ్లు నిర్మించడానికి ఈ సంస్థ రూ.177 కోట్ల విలువైన ప్రభుత్వ ఏఐ కంప్యూట్ క్రెడిట్‌లను దక్కించుకుంది.

రోబోటిక్స్, సెమీకండక్టర్స్, బయోటెక్నాలజీ, స్పేస్‌టెక్, డిఫెన్స్, ఇ–మొబిలిటీ వంటి 30 డీప్‌టెక్ కంపెనీల్లో ఇన్ఫోఎడ్జ రూ.455 కోట్ల పెట్టుబడులు పెట్టగా, ప్రస్తుతం వాటి విలువ రూ.559 కోట్లకు చేరింది. ఇందులో అన్‌బాక్స్ రోబోటిక్స్, ఇప్లేన్, మనస్తు స్పేస్, భారత్ సెమీ, క్లీన్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలు ఉన్నాయి. ఇన్ఫోఎడ్జ్‌కు అత్యధిక లాభాలను తెచ్చిపెట్టింది కన్జూమర్ టెక్నాలజీ విభాగమే. ఇందులో 45 కంపెనీల్లో పెట్టిన రూ.2,755 కోట్ల పెట్టుబడి, ఇప్పుడు ఏకంగా రూ.37,214 కోట్లకు చేరింది. అంటే పెట్టిన పెట్టుబడిపై కంపెనీ 13.5 రెట్ల ప్రతిఫలం లభించింది. ఇందులో ఎటర్నల్, పీబీ ఫిన్‌టెక్, బ్లూస్టోన్, ఇక్సిగో, ట్రూమెడ్స్, వేక్‌ఫిక్ వంటి సంస్థలు ఉన్నాయి. మొత్తంగా ఇన్ఫోఎడ్జ 135 అంకురాల్లో పెట్టిన రూ.4,900 కోట్ల పెట్టుబడుల విలువ ఇప్పుడు రూ.41,300 కోట్లకు (8.3 రెట్ల లాభం) చేరింది.

## టెలికాం రంగంలో కొత్త నిబంధనల నోటిఫై

టెలికాం రంగంలో పాత లైసెన్సింగ్ విధానం నుంచి కొత్త ఆథరైజేషన్ (అనుమతి) ఆధారిత విధానానికి మారేలా నిబంధనలను ప్రభుత్వం ప్రకటించింది. టెలికాం చట్టంలోని నిబంధనలను డిజిటల్‌గా అమలు చేసేందుకు



'టెలికాం ఇ–సర్వీసెస్ పోర్టల్'ను కూడా కేంద్రం నోటిఫై చేసింది. టెలికాం చట్టం కింద నిబంధనలను నోటిఫై చేశారు. వీటిలో టెలికమ్యూనికేషన్స్ (ప్రధాన టెలికమ్యూనికేషన్ సేవలను అందించడానికి అధికారం) నియమాలు–2025 ఉన్నాయి. ఇవి సంస్థలను పాత లైసెన్స్ విధానం నుంచి కొత్త అనుమతి ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌కు సమర్థంగా మారుస్తాయి. ప్రస్తుతం యూనిఫైడ్ లైసెన్స్, యూఏఎస్ఎల్, ఐఎస్‌పీ, ఎన్ఎల్‌డీ, ఐఎల్‌డీ లైసెన్స్‌లు కలిగిన వారు కొత్త విధానానికి మారొచ్చు. 2025 సెప్టెంబరు 5న అనుమతి ఆధారిత విధానానికి సంబంధించిన నిబంధనల ముసాయిదా విడుదలైంది. దీనిపై అభ్యంతరాలు, సూచనలు తెలియజేయడానికి వాటాదార్లకు 30 రోజుల గడువు ఇచ్చారు. ఆ తర్వాత గడువును 2025 అక్టోబరు 21 వరకు పొడిగించారు. ఆ కాలంలో స్వీకరించిన వ్యాఖ్యలు, సూచనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, తుది నిబంధనలు జారీ చేసినట్లు టెలికాం విభాగ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ నిబంధనల ప్రకారం, అర్హత గల ఏ సంస్థ అయినా టెలికాం సేవలను నెట్‌వర్క్ సర్వీస్ ఆపరేటర్‌గా, వర్చువల్ నెట్‌వర్క్ ఆపరేటర్ (వీఎన్ఓ)గా లేదా రెండింటినీ అందించడానికి అనుమతి కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

## విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ మరో ఏడాది ఊరట




విండోస్ 10కు గతేడాది మైక్రోసాఫ్ట్ తన సపోర్ట్ నిలిపివేసింది. విండోస్ 11కు హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని వారు ఎక్స్‌టెండ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌లో చేరాలని అప్పట్లో సూచించింది. లేదంటే కొత్త డివైజ్‌కు మారాలని పేర్కొంది. వాస్తవానికి ఆ గడువు కూడా ఈ ఏడాది అక్టోబర్‌తో ముగియనుంది. ఈ క్రమంలో విండోస్ 10 యూజర్లకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌ను మరో ఏడాది పాటు పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. దీంతో కొత్త ఆపరేటింగ్ సిస్టమ్‌కు మారలేక, కొత్త పీసీకి అప్‌గ్రేడ్ అవ్వలేని వారికి ఉపశమనం కల్పించినట్లు అయ్యింది. ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద విండోస్ 10 కస్టమర్లు మరో ఏడాది పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందుకుంటారంటూ మైక్రోసాఫ్ట్ తన సపోర్టు పేజీలో రాసుకొచ్చింది. అంటే 2027 అక్టోబర్ వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్ వస్తాయన్నమాట. ఇప్పటికే ఈఎస్‌యూలో చేరిన యూజర్లు.. కొత్తగా చేయాల్సింది ఏమీ ఉండదు. వాస్తవానికి మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ లక్ష్యం. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ (ESU) ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఆందోళనకర పరిస్థితులు లేవు




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పూర్వ ఛైర్మన్ అతాను చక్రవర్తి తన రాజీనామా లేఖలో, తదనంతర బహిరంగ ప్రకటనల్లో లేవనెత్తిన 'నైతిక అంశాల'పై ఆందోళనలను బలపరిచే ఆధారాలు లభించలేదని, రెండు బాహ్య న్యాయ సంస్థలు నిర్వహించిన స్వతంత్ర న్యాయ సమీక్షలో తేలిందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. మార్చి 24న ప్రకటించిన సమీక్షలో చక్రవర్తి లేవనెత్తిన అంశాలు రికార్డుల్లో కనిపిస్తున్నాయా? తన పదవీ కాలంలో ఆయన ఏవైనా భిన్నాభిప్రాయాలను నమోదు చేశారా? అటువంటి భిన్నాభిప్రాయాలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించారా? అనే విషయాలను పరిశీలించినట్లు బ్యాంక్ తెలిపింది.

నైతికపరమైన ఆందోళనలను కారణంగా చూపుతూ, దేశంలోనే రెండో అతి పెద్ద రుణదాత అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఛైర్మన్ పదవికి చక్రవర్తి రాజీనామా చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చరిత్రలో ఒక తాత్కాలిక ఛైర్మన్ పదవీకాలం మధ్యలో వైదొలగడం ఇదే తొలిసారి కావడంతో బ్యాంక్ పనితీరుపై ఆందోళనలకు దారి తీసింది. 'గత రెండేళ్లుగా బ్యాంకులో నేను గమనించిన కొన్ని పరిణామాలు, కార్యకలాపాలు నా వ్యక్తిగత విలువలు, నైతిక సూత్రాలకు అనుగుణంగా లేవు. నేను వైదొలగాలనే నిర్ణయానికి ఇందువల్లే వచ్చాను' అని మార్చి 17న తన రాజీనామా లేఖలో అతాను పేర్కొనడం చర్చనీయాంశమైంది. విల్సన్ సోన్సిని గుడ్‌రిచ్ అండ్ రోసాటి, పీసీ అండ్ వాడియా గాంధీ అండ్ కో సంస్థలు మూడు నెలలపాటు స్వతంత్ర న్యాయ సమీక్ష నిర్వహించి.. 'అతాను లేవనెత్తిన ఆందోళనలను బలపరిచేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదని' తేల్చాయని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నియంత్రణ సంస్థలకు సమాచారమిచ్చింది.




## తన్మయ్ అగర్వాల్ సూపర్ సెంచరీ..




టీజీ20 లీగ్ 2026లో భాగంగా వరంగల్ వారియర్స్, కరీంనగర్ డైమండ్స్ తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కరీంనగర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ (133; 61 బంతుల్లో 15 ఫోర్లు, 7 సిక్స్‌లు) 'శత'క్కొట్టాడు. ఓపెనర్ సాత్విక్ రెడ్డి (4) తొలి ఓవర్‌లోనే వెనుదిరిగినా.. తన్మయ్ మిగతా బ్యాటర్ల సాయంతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 27 బంతుల్లో హాఫ్ సెంచరీ, 52 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హృషికేశ్ సింహ (24), చందన్ సహాని (16), రాహుల్ రాదేశ్ (15★) పరుగులు చేశారు. వరంగల్ బౌలర్లలో ముదస్సర్ హుస్సేన్ 2, ఆది మణి కిరణ్, శౌనక్ కులకర్ణి, మురుగన్ అభిషేక్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన ఆఫ్రికా దేశాలు.. ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్ జట్లు ఇవే!



ఫిఫా ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు ఓ లెక్క.. ఇక నుంచి మరో లెక్క.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వరల్డ్ కప్‌లో లీగ్ స్టేజ్ ముగిసింది. 48 జట్లు బరిలోకి దిగగా.. నాకౌట్ స్టేజ్‌కు 32 అర్హత సాధించాయి. ఇక్కడ్నుంచి ఎవరు గెలిస్తే వారే ముందడుగు వేస్తారు. మిగతా జట్లు ఇంటిముఖం పడతాయి. ఈ క్రమంలో ఆఫ్రికా దేశాలు ఫిఫా ప్రపంచ కప్‌లో సరికొత్త చరిత్రను లిఖించాయి. మరి ఆ ఘనత ఏంటి? అలాగే 'రౌండ్ 32'లో తలపడే జట్లేవో కూడా ఓ లుక్కేద్దాం..

నాకౌట్‌లో అడుగు పెట్టిన 32 జట్లలో తొమ్మిది ఆఫ్రికా దేశాలు కావడం గమనార్హం. ఒకే వరల్డ్ కప్‌లో ఆఫ్రికాకు చెందిన టీమ్‌లు రెండు మాత్రమే గతంలో నాకౌట్‌కు చేరేవి. అదీనూ 2014, 2022 ప్రపంచ కప్‌ల్లో జరిగింది. ఈసారి మాత్రం ఏకంగా 10 టీముల్లో 9 దూసుకొచ్చాయి. అందులో అతిచిన్న దేశం కేప్ వెర్డె కూడా ఉంది. మిగతా జట్లలో మొరాకో, దక్షిణాఫ్రికా, సెనెగల్, ఐవరీ కోస్ట్, ఘనా, ఈజిప్ట్, కాంగో, అల్జీరియా కూడా అర్హత సాధించాయి. ఇక ప్రపంచ కప్‌లో సెమీస్‌కు చేరిన ఏకైక జట్టు దక్షిణాఫ్రికా. నాలుగేళ్ల కిందట ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో సఫారీ జట్టు సెమీఫైనల్‌లో అడుగు పెట్టింది. మరి ఇప్పుడు ఎన్ని జట్లు వెళ్తాయో చూడాలి. రౌండ్32లో గెలిచిన జట్టు రౌండ్ 16కు వెళ్తుంది. అక్కడ నుంచి క్వార్టర్స్ ఫైనల్స్‌కు ఎనిమిది టీమ్‌లు వెళ్తాయి. క్వార్టర్స్‌లో గెలిచిన నాలుగు టీమ్‌లు సెమీస్‌లో తలపడాయి. అక్కడ్నుంచి ఫైనల్‌లో కప్పు కోసం ఢీకొట్టుకుంటాయి.

'రౌండ్ 32'కు అర్హత సాధించిన జట్ల మధ్య సోమవారం నుంచి మ్యాచులు ప్రారంభమవుతాయి. మొత్తం 16 మ్యాచుల్లో విజేతలుగా నిలిచిన టీమ్‌లు రౌండ్16 లేదా ప్రిక్వార్టర్స్‌లో తలపడతాయి. ఓడిన టీమ్ ఇంటిముఖం పట్టాల్సిందే. ఇక్కడ డ్రా అనే మాటే ఉండదు.

## ముందు అతడి 'పాత్ర'పై స్పష్టతివ్వండి: అశ్విన్



పొట్టి కప్పును గెలిచిన అనంతరం టీమ్‌ఇండియా ఆడిన తొలి టీ20లోనే ఓటమి ఎదురైంది. ఇవాళ అదే ఐర్లాండ్‌తో రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ తలపడనుంది. జట్టులో ముగ్గురు ఆల్‌రౌండర్లు ఉన్నా.. విజయం మాత్రం దరిచేరలేదు. మరీ ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్ తన స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించలేదు. అతడికి కేవలం ఒక్క ఓవర్‌ను మాత్రమే ఇవ్వడం గమనార్హం. దీనిపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ''టీమ్‌ఇండియా స్వల్ప వ్యవధిలోనే మూడు కీలక వికెట్లను చేజార్చుకుంది. దీంతో స్కోరుబోర్డు వేగం తగ్గింది. ఇలాంటి సమయంలో వాషింగ్టన్ సుందర్‌కు మంచి ఇన్నింగ్స్ ఆడే అవకాశం వచ్చింది. మేనేజ్‌మెంట్ కూడా అతడికి ప్లేయింగ్ XIలో చోటు కల్పిస్తూ వస్తోంది. కానీ, అతడికి తన పాత్ర ఏంటో స్పష్టత ఇస్తున్నట్లు లేదు. మైదానంలో 20 ఓవర్లపాటూ ఉన్నాడు. కానీ, బౌలింగ్‌లో ఒక్క ఓవర్ మాత్రమే ఇచ్చారు. ఒక్కోసారి అది కూడా దొరకడం లేదు. టీ20 ప్రపంచ కప్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్. కానీ, దక్షిణాఫ్రికాతో పోరుకు అతడిని పక్కన పెట్టారు. సుందర్‌కు అవకాశం ఇచ్చారు. అతడిని ఫినిషర్ పాత్ర పోషించాలని కోరుకున్నారు. కానీ, అతడు అలాంటి ప్లేయర్ కాదు. అందుకే, అతడి పాత్ర సరైంది కాదని నా అభిప్రాయం. సుందర్‌ను సరిగ్గా వాడుకోవాలని అనుకుంటే.. పవర్ ప్లే అయిపోగానే అతడి చేతికి బంతిని ఇవ్వాలి. నాలుగు ఓవర్ల కోటా వేయించండి. అక్షర్ ఎలానో సుందర్ కూడా అంతే. అతడికి బౌలింగ్ ఇవ్వకపోతే నమ్మదగ్గ ఆల్‌రౌండర్ కాదా? అని ఎలా తెలుసుకోగలరు'' అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

## అసలు సత్తా చూపిస్తారా?..

టీ20ల్లో వరుసగా రెండుసార్లు ప్రపంచకప్ గెలిచిన టీమ్‌ఇండియా.. ఐర్లాండ్ లాంటి చిన్న జట్టు చేతిలో ఓడిపోతుందని ఎవ్వరైనా ఊహించి ఉంటారా? శుక్రవారం ఈ అనూహ్య ఫలితమే వచ్చింది. ఆడుతోంది ద్వితీయ శ్రేణి జట్టు కూడా కాదు, అయినా పరాభవం తప్పలేదు. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరిదైన రెండో టీ20 ఆదివారమే జరగబోతోంది. ఈ మ్యాచ్‌లో ఘనంగా గెలిచి తమ అసలు సత్తా చూపించాలని టీమ్‌ఇండియా పట్టుదలతో ఉంది. తొలి టీ20లో తక్కువ స్కోరుకే పరిమితం అయ్యేలా కనిపించిన ఐర్లాండ్ 182 స్కోరు చేయడం.. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ ఛేదనలో 148 పరుగులకే కుప్పకూలడం భారత్‌కు పెద్ద షాకే. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆడిన తొలి టీ20లో టీమ్‌ఇండియాకు ఇలాంటి ఫలితం రావడం అనూహ్యం.



తొలి మ్యాచ్‌లో అవకాశం దక్కించుకోలేకపోయిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆదివారమైనా ఆడిస్తారేమో చూడాలి. అతణ్ని బరిలోకి దించాలంటే సంజు శాంసన్, ఇషాన్ కిషన్‌ల్లో ఒకరిని పక్కన పెట్టాల్సి ఉంటుంది. తొలి మ్యాచ్‌లో వీళ్లిద్దరితో పాటు కెప్టెన్ శ్రేయస్ ఘోరంగా విఫలమయ్యారు. తిలక్ వర్మ, దూబె కాస్త నిలబడ్డా పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (20 బంతుల్లో 49) ఒక్కడే ఆకట్టుకున్నాడు. బ్యాటర్లలో ఇద్దరు ముగ్గురు పెద్ద స్కోర్లు చేయాల్సిన అవసరముంది. బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభ పోరులో తేలిపోయాడు. 4 ఓవర్లలో వికెట్ లేకుండా 57 పరుగులు ఇచ్చుకున్నాడు.

## వరల్డ్ రోయింగ్ కప్‌లో భారత్ సరికొత్త చరిత్ర..




భారత ఆర్మీకి చెందిన ఉజ్వల్ కుమార్, లక్షయ్ చరిత్ర సృష్టించారు. 2026 వరల్డ్ రోయింగ్ కప్–IIIలో భారత్ స్వర్ణం గెలుచుకుంది. వరల్డ్ రోయింగ్ కప్ ఈవెంట్‌లో ఫస్ట్ టైమ్ బంగారు పతకం సాధించింది. లైట్ వెయిట్ మెన్స్ డబుల్ స్కల్స్ ఫైనల్‌లో భారత్ జోడీ 6:26.09 నిమిషాల్లో రేసును పూర్తి చేసింది. హాంకాంగ్ (6:27.14), నెదర్లాండ్స్ (6:27.36) తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఉజ్వల్ కుమార్, లక్షయ్ భారత ఆర్మీలో విధులు నిర్వర్తిస్తున్నారు. లాసెర్న్‌కు వెళ్లిన 18 మందితో కూడిన స్క్వాడ్‌లో 17 మంది ఆర్మీకి చెందినవారే కావడం గమనార్హం. మరొకరు నేవీకి చెందిన అథ్లెట్. గత కొన్నేళ్లుగా రోయింగ్‌పై మిలటరీ భారీగానే వెచ్చించింది. అథ్లెట్లకు సదుపాయాలను కల్పించి ప్రోత్సహించింది. రోయింగ్ కప్‌లో ఫైనల్‌కు చేరిన భారత్‌కు గట్టిపోటీనే ఎదురైంది. కానీ, వీరిద్దరూ ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా టీమ్‌ఇండియాను విజయతీరాలకు చేర్చారు.

వుదయం సినిమా
MOVIE TIME!



## చిరంజీవి బ్లడ్ సెంటర్ లో కాగితం పడవలు సినిమా టీం నుంచి రక్తదాన శిబిరం

**వుదయం సినిమా** కర్ణాటక.. చిక్కబళ్ళాపుర జిల్లా చింతామణి లో నివసించిన గాయత్రమ్మ ఆంజినప్పవాళ్ళ నిర్మాణంలో నవనారాయణ క్రియేషన్స్ బ్యానర్లో కాగితం పడవలు సినిమాను నిర్మించారు దర్శకుడు ఎం,జి, ఆర్ తుకారాం, డి,ఓ,పి, రుద్ర సాయి, మ్యూజిక్ ఆ,ఐ,స్, నోఫీల్ రాజా, నటి నటులుగా Rx 100 హీరో కార్తికేయ తమ్ముడు వర్ధన్, హీరో హీరోయిన్ కేరళ అమ్మాయి క్రిష్ణ ప్రియ, ప్రముఖ తారాగణం సంపత్ గాంధీ,రవి ఆనంద కాకినాడ, ప్రేమ సాగర్ మరియు ఇతరులు, సినిమా గురించి మాట్లాడిన నిర్మాత ఆంజినప్ప నేను కర్ణాటక లో ఒక KSRTC డ్రైవర్ సినిమా గురించి మాకి ఎటువంటి అవగాహన లేకున్నా సినిమా తీయాలన్న పట్టుదలతో సినిమాని తీశాం సినిమా గురించి చెప్పాలంటే మంచి ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ లవ్ డ్రామా ప్రస్తుతం వున్న సమాజంలో జాతి వ్యవస్థ గురించి ప్రేమికుల ఎలాంటి ఇబ్బందులూ పడతారు అన్నది సినిమాలో చూపించాం,సినిమా వచ్చే జులై నెలలో రిలీజ్ అవుతుంది.

# నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న "బాహుబలి ది టార్చ్ బేరర్"



**వుదయం:** ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర సృష్టించింది బాహుబలి. బాహుబలి ది బిగినింగ్, బాహుబలి ది కన్ క్లూజన్ చిత్రాలు రికార్డ్ స్థాయి వసూళ్లు సాధించి మరే సినిమా అందుకోలేని బెంచ్ మార్క్ క్రియేట్ చేశాయి. బాహుబలిగా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రపంచస్థాయిలో కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారు. ఈ పేరు, గుర్తింపు ఊరికే రాలేదని బాహుబలి మేకింగ్ డాక్యుమెంటరీ బాహుబలి ది టార్చ్ బేరర్ చూస్తే తెలుస్తోంది. బాహుబలి కోసం ప్రభాస్ పడిన శ్రమ, ఈ సినిమా కోసం తన కెరీర్ నే పణంగా పెట్టిన అంకితభావం, కష్టం చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా ద్వారా ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.తన కెరీర్ పీక్ లో ఉన్నప్పుడు ఐదేళ్లు బాహుబలి కోసం కేటాయించడం, ఈసినిమా తప్ప మరే ప్రాజెక్ట్ చేయకపోవడం, హార్స్ రైడింగ్, స్వార్డ్ఫైటింగ్, హిల్ క్లైంబింగ్, భారీ వార్ యాక్షన్ సీక్వెన్స్ లు చేయడం..ఇలా ఎంతో శ్రమించారు ప్రభాస్. ఈ సినిమా కోసం స్ట్రిక్ట్ డైట్ ఫాలో అయ్యారు. ఇలా ప్రభాస్ చేసిన ఎన్నో త్యాగాలతో బాహుబలి రూపుదిద్దుకుంది. ఇలా తాను కష్టపడుతూనే దర్శకుడు రాజమౌళికి ప్రోత్సాహం అందిస్తూ, మోరల్ సపోర్ట్ గా నిలిచారు ప్రభాస్. ఈ విషయాన్ని రాజమౌళి ఎన్నో ఇంటర్వ్యూస్ లో చెప్పుకున్నారు. అందరి కంటే ఎక్కువగా బాహుబలి కాన్సెప్ట్ ను, రాజమౌళి విజన్ ను నమ్మారు ప్రభాస్. అందుకే ఆయన ఈ సినిమా కోసం ఎంత శ్రమైనా తీసుకున్నారు. తన నమ్మకం తో ప్రభాస్ మిగతా టీమ్ లోనూ ఆ స్ఫూర్తిని నింపారు. ఎవరెంత కష్టపడినా ప్రభాస్ బాహుబలికి ఫేస్ ఆఫ్ ది మూవీ. ఆయన తన వంద శాతం ఇవ్వడం వల్లే మిగతా మొత్తం సినిమాకు పేరొచ్చింది.

# ప్రేక్షకుల కోరిక మేరకు 'రక్త చరిత్ర' రీ రిలీజ్: రామ్ గోపాల్ వర్మ



**వుదయం:** రాయలసీమ ఫ్యాక్షనిజంలో బద్ధ శత్రువులైన రెండు వేర్వేరు గ్రూపులు అయిన పరిటాల రవి, మద్దెల చెరువు సూరిలకు సంబంధించిన యథార్థ ఘటనల ఆధారంగా చేసుకుని 'రక్త చరిత్ర' చిత్రాన్ని తెరకెక్కించడం జరిగిందని క్రియేటివ్ అండ్ సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ తెలిపారు. వివేక్ ఒబెరాయ్, సూర్య, రాధికా ఆప్టే, ప్రియమణి ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రం 2010లో విడుదలై, అప్పట్లో సూపర్ హిట్ అయింది. తన సృజనాత్మకతకు, ఆ టైమ్ లో వచ్చిన కొత్త టెక్నాలజీని మేళవించి సినిమాలను తీయడంలో పేరుగాంచిన వర్మ ఈ చిత్రాన్ని వాస్తవ ఘటనల ప్రతిబింబంగా రూపొందించారు. రాయలసీమ లోని అనంతపూర్ లో రెండు గ్రూపుల మధ్య జరిగిన ఫ్యాక్షనిజంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి అన్న అంశాన్ని కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. 16 ఏళ్ల తర్వాత ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ..."ఈ సినిమాను రీ రిలీజ్ చేయమని ప్రేక్షకులు వివిధ ఫ్లాట్ ఫార్మ్స్ లో కోరుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అప్పట్లో చూడని నేటి తరం ప్రేక్షకులకు కూడా ఈ చిత్రం చేరువ కావాలన్న సంకల్పంతో జూలై 17న ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆదివారం ఈ చిత్రం టీజర్ ను రిలీజ్ చేశాం. త్వరలో ట్రైలర్ ను కూడా రిలీజ్ చేస్తాం. ఆగష్టు నెలలో దీని కొనసాగింపు చిత్రమైన 'రక్త చరిత్ర' పార్ట్ –2ను సైతం రీ రిలీజ్ చేయాలని నిర్ణయించాం" అని చెప్పారు.

# రావు బహదూర్ – ఒక సర్రియల్ సినిమా

**వుదయం సినిమా:** సత్యదేవ్, వెంకటేష్ మహా కాంబినేషన్‌లో రూపొందిన మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ డ్రామా 'రావు బహదూర్'పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన ప్రైజెంటర్ సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రశంసల వర్షం కురిపించగా, తాజాగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కూడా స్పెషల్ ప్రివ్యూ చూసి సినిమాపై ప్రశంసలు కురిపించారు. జూలై 3న విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రంపై ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. సుకుమార్ మాట్లాడుతూ.."రావు బహదూర్ ఒక సర్రియల్ సినిమా. భారతీయ సినీ పరిశ్రమలో ఇలాంటి సినిమా ఇప్పటివరకు వచ్చిందని నేను అనుకోవడం లేదు. ఇది ఒక మ్యాజికల్, ఇమర్సివ్ సినీ అనుభూతిని అందించే చిత్రం. ప్రేక్షకులను ప్రతి క్షణం ఆశ్చర్యపరుస్తుంది" సత్యదేవ్ నటన గురించి మాట్లాడుతూ " ఒక నటుడికి జీవితంలో చాలా అరుదుగా ఇలాంటి అవకాశం వస్తుంది. సత్యదేవ్‌కు మొత్తం టీమ్ ఇచ్చిన గొప్ప బహుమతి ఈ పాత్ర" అని ప్రశంసించారు. దర్శకుడు వెంకటేష్ మహాను అభినందిస్తూ.. "కథ రాయడం ఒక విషయం. కానీ ఆ కథ ఆత్మను కోల్పోకుండా, ఇంత సర్రియల్‌గా తెరపై ఆవిష్కరించడం గొప్ప విజయం. ఎనిమిదేళ్ల తర్వాత వెంకటేష్ మహా నిజంగా అద్భుతమైన చిత్రాన్ని రూపొందించారు" "ఈ సినిమాలో సృష్టించిన ప్రపంచం అద్భుతంగా ఉంది. కాస్ట్యూమ్స్ నుంచి ప్రతి టెక్నికల్ విభాగం వరకు అద్భుతమైన పనితీరు కనబరిచారు. ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయిలో పనిచేశారు" నిర్మాత అనురాగ్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. "ఈ సినిమా రూపుదిద్దుకోవడంలో అనురాగ్ చాలా కీలక పాత్ర పోషించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకు ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో అర్థమవుతుంది. ప్రతి ఫ్రేమ్‌లో ఆయన ప్యాషన్ కనిపిస్తుంది" ఇప్పటికే మహేష్ బాబు ప్రశంసలు అందుకున్న 'రావు బహదూర్', ఇప్పుడు సుకుమార్ నుంచి కూడా విశేషమైన ప్రశంసలు అందుకోవడంతో, విడుదలకు ముందే సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# "స్టూడెంట్" మూవీ టీజర్ రిలీజ్



**వుదయం:** స్వర్గీయ రియల్ స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "స్టూడెంట్". ఈ సినిమాలో విజేత పరీక్ హీరోయిన్ గా నటిస్తోంది. జోవికా సినిమాస్, చెరిష్ మీడియా వర్క్స్ బ్యానర్స్ పై బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. బెల్లం సంగీత, బెల్లం బయ్యారెడ్డి కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. "స్టూడెంట్" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. "స్టూడెంట్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – సరదాగా కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేసే స్టూడెంట్ భాను (మేఘాంశ్ శ్రీహరి) ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ తరుపున పాలిటిక్స్ లోకి రావడం కాలేజ్ లో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. పాలిటిక్స్ కు కొత్తైనా రాజకీయాల్లో ఉండే ప్రమాదాలను, ఎత్తులు పై ఎత్తులను త్వరగా అర్థం చేసుకుంటాడు భాను. 'పక్కనోడు కత్తితో యుద్ధం చేస్తున్నప్పుడు మనం చెయ్యి పెడితే తెగిపోద్ది, మనం పాలిటిక్స్ లో ఉన్నాం, ఇక్కడ ఎథిక్స్ ఉండవు, ఓన్లీ ట్రిక్సే ఉంటాయి.' అంటూ మేఘాంశ్ చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ టీజర్ కు హైలైట్ గా నిలుస్తోంది. స్టూడెంట్ రాజకీయాల్లోకి వస్తే ఈ పొలిటికల్ ఆటను ఎలా మార్చేయగలడు అనేది ఇంపాక్ట్ ఫుల్ గా చూపించారు. భాను లైఫ్ లో తన్మయితో ఉన్న ప్రేమకథ ఏంటి?, రాజకీయాల్లోకి వచ్చి భాను తను అనుకున్నది సాధించగలిగాడా లేదా?, భుజంగం, కేతిరెడ్డి మధ్య గొడవలేంటి? అనే అంశాలతో టీజర్ ఆసక్తిని కలిగించింది.

# 'హే చికీతా' చిత్రం టీజర్ లాంచ్




**వుదయం సినిమా:** అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ల మీద ఎన్. అశోక ఆర్ఎన్ఎస్, 'గరుడవేగ' అంజి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'హే చికీతా'. ఈ మూవీకి ధన్ రాజ్ లెక్కల దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అభినవ్ మణికంఠ, దివిజ, తన్మయి కుషి ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని జూలై 24న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు టీజర్‌ను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్, జి. నాగేశ్వర్ రెడ్డి రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ప్రముఖ నిర్మాతలు సి.కళ్యాణ్, దామోదర్ ప్రసాద్, రామసత్య నారాయణ, ప్రముఖ దర్శకులు నాగేశ్వర్ రెడ్డి, దశరథ్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. సి. కళ్యాణ్ మాట్లాడుతూ .. 'అంజి నా శిష్యుడు. అతనికి మంచి టాలెంట్ ఉంది. మా ప్రభాకర్ కూతురు దివిజకు మంచి విజయాలు దక్కాలి. నిర్మాతగా అశోక్‌ని తెలుగులోకి తీసుకు వస్తుండటం ఆనందంగా ఉంది. టీజర్ నాకు చాలా నచ్చింది. ఇందులో హార్ట్ టచింగ్ సాంగ్స్ ఉన్నాయి. అంజి పక్కన ఉన్నాడు కాబట్టి దర్శకుడు సినిమాని బాగానే తీసి ఉంటారు. దివిజను చూస్తుంటే మా ఇంటి నుంచే హీరోయిన్‌గా వస్తున్నట్టుంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

**ప్రభాకర్ మాట్లాడుతూ ..**

''హే చికీతా' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇంత మంచి గెస్టులు రావడం చూస్తుంటే ఇక్కడే సక్సెస్ అయినట్టుగా అనిపిస్తోంది. ధన్ రాజ్ ఈ కథను చెప్పినప్పుడు ఫస్ట్ హాఫ్‌లో సీన్స్ విని పడి పడి నవ్వుకుని చాలా ఎంజాయ్ చేశాం. త్రివిక్రమ్, పూరి జగన్నాథ్, దశరథ్ లాంటి దర్శకులంతా మా ధన్ రాజ్‌లో ఉన్నారు. ఈ కథే ఈ చిత్రానికి హీరో. రైతే రాజు అనే కాన్సెప్ట్, పవనిజంకి చాలా లింక్ ఉంటుంది. ఇలాంటి ఓ కథను అన్ని వర్గాల ఆడియెన్స్‌ని మెప్పించేలా ధన్ రాజ్ రాసుకున్నాడు. మన మధ్య, మన చుట్టూ జరిగే కథలు ఈ మధ్య రావడం లేదు. ఇలాంటి రియలిస్టిక్ చిత్రాల్ని ఆదరించాలి. ధన్ రాజ్ తన ఊర్లో జరిగిన ఘటనల్ని అల్లుకుని ఈ కథను రాసుకున్నారు. చరణ్ అర్జున్ పాటలు గొప్పగా ఉంటాయి. ఇందులో నటించిన ప్రతీ ఒక్క ఆర్టిస్ట్ గొప్పోడే. అంజి గారి వర్క్ చూసి ఆశ్చర్యపోయాను. ఎక్కడా ఒక్క రూపాయి వృథా కాకుండా షూట్ చేశారు. సింగిల్ షెడ్యూల్‌లో ఈ మూవీ పూర్తి చేశారు. ఇందులో నేను ఒక మంచి పాత్రను పోషించాను. దివిజ తన పాత్రకు తగ్గట్టుగా మేకోవర్ అయింది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు ధన్ రాజ్ లెక్కల మాట్లాడుతూ .. 'అంజి గారి వల్లే నాకు డైరెక్షన్ ఛాన్స్ వచ్చింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అశోక్ గారికి థాంక్స్. నేను పవన్ కళ్యాణ్ గారికి వీరాభిమాని. ఊర్లో ఉండే ఓ ఐదుగురు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏం చేశారు అన్నది ఈ సినిమా కథ. అందుకే 'హే చికీతా' అనే టైటిల్ వచ్చింది. పవన్ కళ్యాణ్ గారి ప్రతీ సినిమాలో ఇంట్రో సాంగ్‌లో మూడు నిమిషాల పాటు సందేశాన్ని ఇస్తారు. నేను అదే లైన్‌తో రైతుల గురించి మూడు గంటల పాటు సినిమా తీశాను. అన్ని రకాల కమర్షియల్ అంశాలను జోడించి కథను రాసుకున్నాను. దివిజ, అభినవ్ చక్కగా నటించారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ఆర్టిస్టులందరికీ థాంక్స్. మా అన్న చరణ్ అర్జున్ నాకెప్పుడూ సపోర్ట్‌గా ఉంటారు. ఆయన సంగీతం గురించి సినిమా చూసిన తరువాత ప్రేక్షకులే మాట్లాడతారు. రైతుల గురించి మాట్లాడే, ఆలోచించే ప్రతీ ఒక్కరికీ ఈ చిత్రం నచ్చుతుంది' అని అన్నారు. హీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ .. ''హే చికీతా'ను అంజి గారి వల్లే చేశాం. చరణ్ అర్జున్ గారి వల్లే నాకు ఈ అవకాశం వచ్చింది.

# 'హ్యాపీ జర్నీ' సినిమా అద్భుతంగా వచ్చింది..



**వుదయం:** గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్మిస్తున్న హార్ట్‌వార్మింగ్ ఎమోషనల్ డ్రామా 'హ్యాపీ జర్నీ' . అభిరామ్ నాయుడు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మహిళా భావోద్వేగాలకు ప్రధాన ప్రాధాన్యతనిస్తూ రూపొందుతోంది. బాలాజీ గుట్ట, కౌశిక్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, తరుణ్ రెడ్డి సహ నిర్మాత . ఏడుగురు మహిళల భావోద్వేగ ప్రయాణాలను ప్రధానంగా చూపించే ఈ చిత్రంలో అన్నపూర్ణమ్మ, ఆమని, యాంకర్ ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినిషా అలీశెట్టి, రూపా శ్రీనివాస్, సునయన ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, పృథ్వీ దండమూడి, వంశీధర్ గౌడ్, రవి శివతేజ పైలా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతి పాత్రను ఎంతో సహజంగా, భావోద్వేగాలకు దగ్గరగా తీర్చిదిద్దారు. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు.టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సీనియర్ నటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇప్పటివరకు నేను చేసిన పాత్రలకు భిన్నంగా ఇందులో నా పాత్ర వుంటుంది. దర్శకుడు నన్ను ఈ పాత్రకు ఎంపిక చేయడం నిజంగా నాకే ఆశ్చర్యంగా అనిపించింది. ఇది చాలా మంచి కథ. మనందరి కథ. మనందరికీ ఎన్నో కథలు, భావోద్వేగాలు ఉంటాయి. అవన్నీ ఈ సినిమా చూసిన తర్వాత మరింతగా అర్థమవుతాయి. ఇది కుటుంబం అంతా కలిసి హాయిగా చూసే సినిమా. ఇంట్లో మన వాళ్లను ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నామో చెప్పే నిర్వచనం కూడా ఈ సినిమాలో ఉంది. చాలా మంచి సినిమా. మీరందరూ చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఈ పాత్రలో నేను ఎలా చేశానో థియేటర్‌లో చూసి ఆశీర్వదించండి. పారిస్‌లో షూటింగ్ చేశాం. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నిజంగా ఈ సినిమా నాకు ఒక 'హ్యాపీ జర్నీ'.నటి ఆమని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'హ్యాపీ జర్నీ' నిజంగానే ఒక హ్యాపీ జర్నీ. మేమందరం ఫ్రెండ్స్‌లా కలిసి ఈ సినిమా చేశాం. పారిస్‌లో షూటింగ్‌ను చాలా ఎంజాయ్ చేశాం. ఇది నాకు చాలా కొత్త అనుభవం. ఇంత పెద్ద లాంగ్ ట్రిప్‌లో ఇంతమంది ఆర్టిస్టులతో కలిసి సినిమా చేయడం ఇదే మొదటిసారి. ఇలాంటి పాత్రలో నన్ను మీరు ఇప్పటివరకు చూసి ఉండరు.నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. దర్శకుడు అభి గారు ప్రతి పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సినిమాలో నిజమైన హీరో, హీరోయిన్ అన్నపూర్ణమ్మ గారే. పారిస్ షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను.

# శరవేగంగా "సర్కారు బాయి" షూటింగ్

**వుదయం:** శ్రీరామ్ నిమ్మల, వర్షిక హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "సర్కారు బాయి". ఈ చిత్రాన్ని డెక్కన్ ఫిలింస్ సమర్పణలో ప్రొడ్యూసర్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి నిర్మిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు లారా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అప్పటి తెలంగాణ సమాజాన్ని ప్రతిబింబిస్తూ నీటి సమస్యలు, కుల వివక్ష, అణగారిన వర్గాల జీవిత పోరాటం వంటి అంశాలను దర్శకుడు లారా కళ్లకు కట్టినట్లు తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.ఈ రోజు హీరో శ్రీరామ్ నిమ్మల పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ మూవీ టీమ్ బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తెలంగాణ పల్లె యువకుడిగా ఎంతో సహజంగా శ్రీరామ్ నిమ్మల కనిపిస్తున్నారు. "సర్కారు బాయి" సినిమా హీరోగా, నటుడిగా ఆయనకు మంచి పేరు తెస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.ప్రస్తుతం "సర్కారు బాయి" సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ నెల 17వ తేదీ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. చేగుంట సమీపంలోని రెడ్డిపల్లి అనే ఊరిలో "సర్కారు బాయి" చిత్రీకరణ జరుపుతున్నారు.



# క్రేజీ కాంబో కొత్త సినిమాకు "విజయం"



**వుదయం సినిమా:** హీరో నివీన్ పాలీ, డైరెక్టర్ ఆల్ఫోన్స్ పుత్రన్ కాంబోకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ ఉంది. వీరు కలిసి చేసిన నేరం, ప్రేమమ్ చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. ఇలాంటి క్రేజీ కాంబో 12 ఏళ్ల తర్వాత కలిసి సినిమా చేస్తున్నారంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఈ అంచనాల మధ్య నివీన్ పాలీ, ఆల్ఫోన్సో పుత్రన్ కొత్త సినిమాకు "విజయం" అనే టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను సినీ హోలిక్స్, పాలీ జూనియర్ పిక్చర్స్ బ్యానర్స్ పై టాన్సన్ టోనీ, సునీల్ రమది నిర్మిస్తున్నారు. కేరళ ఎర్నాకుళంలోని పద్మ థియేటర్ లో అభిమానుల సందడి మధ్య "విజయం" సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియోను రిలీజ్ చేశారు. ఎంటర్ టైనింగ్ గా రూపొందించిన ఈ వీడియో ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఇది హీరో నివీన్ పాలీకి 50వ సినిమా కావడం విశేషం.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.